సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 4 మార్చి 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 132
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం శుద్ధ. పంచమి రా.8.07, అశ్వని ఉ.9.02, వర్జ్యం ఉ.6.48 వరకు తిరిగి సా.5.58 నుంచి 7.27 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.41 నుంచి 9.28 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.47 వరకు

## నష్టాలలో స్టాక్ మార్కెట్‌లు



● 112 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 5 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ ● 2.38 శాతం పతనమైన రిలయన్స్ షేరు విలువ

5లో

## పోలీసులూ! వాక్ స్వాతంత్ర్యాన్ని అర్థం చేసుకోండి



● భావప్రకటనా స్వేచ్ఛపై స్పష్టంగా ఉండాలి ● ప్రజా ప్రయోజన వాజ్యంలో సుప్రీం కోర్టు వ్యాఖ్యానాలు ● అసభ్య పదాజాలం వాడటం సహేతుకం కాదు ● మీడియా కూడా తనకు తాను పరిమితులు విధించుకోవాలి

6లో

## పుతిన్ కంటే వలసదారులే డేంజర్



● తాజాగా సామాజిక మాధ్యమాల్లో డొనాల్డ్ ట్రంప్ పోస్టు ● ఐరోపా లాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు చర్యలు

వివరాలు-6లో



## లైన్ సఫారీలో మోడీ
# క్లిక్ క్లిక్

● గిర్ జాతీయ ఉద్యానవనంలో నరేంద్ర మోడీ లయన్ సఫారీ ● మంత్రులు అధికారులతో జీప్‌లో అడవంతా కలియదిరిగిన ప్రధాని ● సింహాలు, జింకలు, వన్యప్రాణులను ఫోటోలు తీసిన మోడీ ● ప్రపంచ మనుగడలో ప్రతి జాతిదీ కీలక పాత్ర ● ప్రభుత్వ చర్యల కారణంగా పెరుగుతున్న సింహాల సంఖ్య ● ఏళ్లపాటు చేసిన ఉమ్మడి ప్రయత్నాలకు నేడు ఫలితం అందుతోంది



6లో

## కృష్ణా జలాల్లో
# వాటా మాదే

● గోదావరిలో తెలంగాణ నికర జలాల వాటా తేల్చాలి ● పాలమూరు -రంగారెడ్డి, సీతారామ, సమ్మక్క సాగర్ ప్రాజెక్టులకు క్లియరెన్సు ఇవ్వండి ● తెలంగాణ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేయండి ● జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

*కృష్ణా నది జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా నది పరివాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.*



3లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పాఠశాలల్లో కనీస సదుపాయాలపై
# ప్రభుత్వం దృష్టి

● దశలవారీగా స్కూళ్లల్లో ప్రహారీగోడల నిర్మాణం చేపడతాం ● నాడు-నేడు అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం ● శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

*రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి ప్రహరీగోడల నిర్మాణానికి 3వేలకోట్లు అవసరం, ఉపాధి హామీ, మన బడి మన భవిష్యత్తు నిధుల కన్వర్జెన్స్ తో దశలవారీగా ప్రహరీగోడల నిర్మాణం చేపడతామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు.*



2లో

## ఉద్యమ కళాకారులకు
# అండగా ప్రభుత్వం

పాటల సీడీ ఆవిష్కరించిన మంత్రి పొన్నం




3లో

తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ఉద్యమ నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకుంటుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ధూంధాం వ్యవస్థాపకులు నెర్నాల కిషోర్ ఆధ్వర్యంలో రూపొందించిన నిరుద్యోగ కళాకారుల కన్నీటి వలబోతా పాటల ఆడియో, సీడీని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు.

## డిజిటల్ అక్షరాస్యత
# రాష్ట్రంగా ఏపీ

● ప్రజల్లో డిజిటల్ అక్షరాతస్య పెంపొందించాలి ● వాట్సాప్ గవర్నెన్స్ సమర్థంగా ఉపయోగించుకునేలా చేయాలి ● ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్‌లోనే పొందేలా చూడాలి ● దీని ఉపయోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి ● జిల్లా కలెక్టర్లు ఈ బాధ్యత తీసుకోవాలి ● అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం



2లో

## అంతా ఇంతే!



మనక్కాదు..., తమిళ ప్రజలకు

## బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ విముక్తి కోసం
# బీసీ ఆజాది ఫెడరేషన్

● నల్ల నరసింహులు, దొడ్డి కొమురయ్య, సర్దార్ సర్వాయి పాపన్న ● ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు ● బలమైన సంస్థ నిర్మాణంతో పోరాటం ● బీసీ రిజర్వేషన్ల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ తో ఆమరణ దీక్షకు దిగిన జక్కని సంజయ్ ● బీసీ గణన చేపట్టడంలో బీసీ ఆజాద్ ఫెడరేషన్ పోరాటంతో దిగివచ్చిన ప్రభుత్వం

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న నేటికీ బీసీల ఆర్థిక, విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, సామాజిక రంగాలలో వెనుకబాటు నుంచి విముక్తి కలుగలేదని పోరాటాల ద్వారానే బీసీలను రాజులను చేసే అవకాశం ఉందని బీసీల వెనుకబాటు తనం నుంచి విముక్తి కోసం బీసీ ఆజాది ఫెడరేషన్‌ను స్థాపించారు జక్కని సంజయ్.



6లో

## పేదలందరికీ
# ఇళ్ల పట్టాలు



● ఇప్పటికి 70 వేల దరఖాస్తులు ● జగనన్న ఇళ్ల పథకంలో అవకతవకలను నిగ్గు తేలుస్తాం ● శాసనమండలిలో రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్

వివరాలు-2లో

## వైసీపీ పాలనలో ఏపీ
# గంజాయిమయం

● 11వేల ఎకరాల గంజాయి సాగును 100 ఎకరాలకు నియంత్రించాం ● గంజాయి నిర్మూలనకోసమే ప్రత్యేక 'ఈగల్' విభాగం ● ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు ● అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రశ్నలకు హెూంమంత్రి వంగలపూడి అనిత సమాధానం

*గత వైసీపీ పాలనలో ఏపీ గంజాయిమయమైందని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ఏపీలో పంటల సాగు కన్నా గంజాయి సాగు, రవాణా ఎక్కువ జరిగిందన్నారు. 11 వేల ఎకరాల్లో జరుగుతున్న గంజాయి సాగును కూకటివేళ్లతో పెకిలించి 100 ఎకరాలకు నియంత్రించినట్లు ఆమె స్పష్టం చేశారు.*



2లో

# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ బొత్స సవాల్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శాసనమండలిలో ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి, శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ బొత్సా సత్యనారాయణ మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను నాశనం చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు తీసుకువచ్చామని అచ్చెన్నాయుడు తెలిపారు. గాలి వచ్చినా గాలి లేకపోయినా తాను ప్రజా జీవితంలోనే ఉన్నానని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చ పెట్టాలని బొత్సా సత్యనారాయణ సవాల్ విసిరారు. ఎమ్మెల్యే అయ్యావు%ొ% మంత్రి అయ్యావు%ొ% ఇంకా ఏమి లేదు అవ్వడానికి అని అచ్చెన్నాయుడుని ఉద్దేశించి బొత్సా సత్యనారాయణ వ్యాఖ్యానించారు. 2014 %-% 19 ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద పేదలకు ప్రభుత్వం ఇళ్లు కట్టించి ఇచ్చిందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా కట్టలేదని మండిపడ్డారు. కట్టిన ఇళ్లకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని చెప్పారు. జగనన్న కాలనీలు అన్నారు.. దాని గురించి తాను ఏమీ మాట్లాడాల్సిన పనిలేదు.. ఏం జరిగిందో అందరికీ తెలుసునని అన్నారు. కేంద్రం డబ్బులతోనే కథ నడిపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. తాము పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఒక మంచి ఆలోచనతో ముందుకు వెళ్తున్నామన్నారు. వైసీపీ హయాంలో ఎంత ఖర్చు చేశారో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. మిర్చి రైతులపై వైసీపీ సభ్యులు మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఏపీ అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై ఇవాళ(సోమవారం) చర్చ ప్రారంభమైంది. వివిధ కేటాయింపులు, సంక్షేమానికి నిధుల అంశాలపై చర్చిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి అచ్చెన్నాయుడు చర్చించారు. వైసీపీ హయాంలో గుంటూరు మిర్చి యార్డు అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుంటూరు మిర్చి యార్డులో జరిగిన అవినీతిపై విచారణ చేశామని అన్నారు.మిర్చి ధరలపై సీఎం చంద్రబాబు, తాను సమీక్ష చేశానని అన్నారు.

## పాఠశాలల్లో కనీస సదుపాయాలపై
# ప్రభుత్వం దృష్టి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి ప్రహరీగోడల నిర్మాణానికి 3వేలకోట్లు అవసరం, ఉపాధి హామీ, మన బడి మన భవిష్యత్తు నిధుల కన్వర్జెన్స్ తో దశలవారీగా ప్రహరీగోడల నిర్మాణం చేపడతామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీగోడల నిర్మాణం, నాడు-నేడు అక్రమాలు, అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలు, కనీస మౌలిక సదుపాయాలు, డ్రగ్స్ నివారణపై శాసనసభ్యులు అదితి గజపతిరాజు (విజయనగరం), మిరియాల శిరీషకుమారి (రంపచోడవరం), బండారు శ్రావణి శ్రీ (శింగనమల), పల్లె సింధూర రెడ్డి (పుట్టపర్తి) అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ ఇటీవల మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో పాఠశాలల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, అవుట్ కమ్స్ పై స్టార్ రేటింగ్ ఇచ్చాం. కనీస మౌలిక సదుపాయాలు లేని 1,2 స్టార్ రేటింగ్ పాఠశాలలల్లో లీక్ ప్రూఫ్ భవనాలు, బెంచిలు, టాయ్ లెట్లు, తాగునీరు వంటి కనీస మౌలిక సదుపాయాలపై దృఎష్టిపెట్టాం. ఈరోజు గౌరవ శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటుచేస్తున్నాం. గత ప్రభుత్వం 117 జిఓతో నిరుపేద పిల్లలకు విద్యను దూరం చేసింది. గత ప్రభుత్వ నిర్వాకంతో ప్రభుత్వ స్కూళ్లలో 12లక్షలమంది విద్యార్థులు తగ్గిపోయారు. 117 జిఓకు ప్రత్యామ్నాయంపై ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చిస్తున్నాం. నాడు-నేడులో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులకు సంబంధించి వివరాలు సేకరించి, వాటిని పూర్తిచేస్తాం. 117 ప్రత్యామ్నయంపై చర్చించిన తర్వాత టీచర్ ట్రాన్స్ ఫర్స్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ బిల్డ్ చేస్తాం. గత ప్రభుత్వం చేపట్టిన నాడు నేడు పనులపై అనేక ఆరోపణలు వచ్చాయి, 117 జిఓ కారణంగా పనులు ప్రారంభించిన కొన్ని పాఠశాలలు మూతపడ్డాయి. నాడు-నేడు అవతకవకలపై నివేదిక తెప్పించుకుని, సభ్యులతో చర్చించిన తర్వాత చర్యలు తీసుకుంటాం. రంపచోడవరం నియోజకవర్గంలో 80పాఠశాలల్లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అవసరం ఉంది. ఇక్కడ ప్రత్యేక పథకం ద్వారా మౌలిక సదుపాయాలు పూర్తిచేస్తాం. కెజిబివిలకి సంబంధించి నూరుశాతం ప్రహరీగోడలను ఈ సంవత్సరం డిసెంబర్ లోగా పూర్తిచేస్తాం. రాబోయే 3నెలల్లో సిసి టివి, లైటింగ్ ఏర్పాటుచేస్తాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వంతోపాటు సభ్యులంతా బాగస్వాములు కావాలి. పాఠశాలలకు స్టార్ రేటింగ్ తోపాటు లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ లో సంస్కరణలు తెస్తున్నాం. సభ్యులు వారి నియోజకవర్గాల్లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కింద నిధులు సమీకరించుకొని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృఎద్ధికి కృఎషిచేసి, స్టార్ రేటింగ్ మెరుగు పర్చాలి. అందరూ కలసికట్టుగా ప్రహరీగోడలు, బేసిక్ ఇన్ ఫ్రా కు చొరవచూపాలి.

# డిజిటల్ అక్షరాస్యతా రాష్ట్రంగా ఏపీ

- ప్రజల్లో డిజిటల్ అక్షరాస్యత పెంపొందించాలి ● వాట్సాప్ గవర్నెన్స్ సమర్థంగా ఉపయోగించుకునేలా చేయాలి ● ప్రభుత్వ సేవలన్నీ వాట్సాప్‌లోనే పొందేలా చూడాలి ● దీని ఉపయోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి ● జిల్లా కలెక్టర్లు ఈ బాధ్యత తీసుకోవాలి ● నెలాఖరుకు వాట్సాప్‌లో 300 రకాల సేవలందిస్తామన్న అధికారులులి ● అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని ప్రతి పౌరుడూ డిజిటల్ అక్షరాస్యుడిగా మారాలి, తద్వారా రాష్ట్రాన్ని సంపూర్ణ డిజిటల్ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా తీర్చి దిద్దాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. పీపుల్స్ పర్సెప్షన్, ఆర్టీజీఎస్ పైన సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ ప్రగతి గురించి సమీక్షించారు. రాష్ట్రంలో ప్రజలందరూ వాట్సాప్ గవర్నెన్స్ సులభంగా ఉపయోగించుకునేలా, ప్రభుత్వం నుంచి ఏ సేవ కావాలన్నా అధికారులు, కార్యలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా కేవలం తమ ఫోనులో వాట్సాప్ ద్వారా తమకు కావాల్సిన సేవలు పొందే అవకాశాన్ని ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కల్పిస్తోందన్నారు. దీనిపై ప్రజల్లో ఇంకా కొంత అవగాహన తక్కువగా ఉందని, ప్రజలందరూ సమర్థవంతంగా వాట్సాప్ గవర్నెన్స్‌ను విరివిగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లందరూ ఈ బాధ్యత తీసుకుని తమ జిల్లాలో ప్రజల్లో వాట్సాప్ గవర్నెన్స్‌ను పెద్ద ఎత్తున ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాలు, సచివాలయ సిబ్బంది ద్వారా ఆయా ప్రాంతాల్లో దీని గురించి ప్రజల్లో అవగాహన పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు కేవలం ప్రభుత్వం నుంచి సేవలు పొందడమే కాదని, ఫిర్యాదులు, అర్జీలు కూడా పెట్టుకోవచ్చని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. ఈ సదుపాయం గురించి ప్రజలకు వివరించాలన్నారు. నిరక్షరాస్యులు కేవలం తమ ఫిర్యాదును వాయిస్ ద్వారా కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వానికి తెలిపే సదుపాయాన్ని త్వరలో కల్పించబోతున్నామని తెలిపారు. పౌరుల్లో డిజిటల్ అక్షరాస్యత పెరిగితే వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగిత కూడా పెరుగుతుందన్నారు. వాట్సాప్‌లో క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగించుకునే సదుపాయం కల్పించే చర్యలు కూడా వేగంగా చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. డేటా లేక్ ఏర్పాటు డేటా అనుసంధాన ప్రక్రియ కూడా వేగవంతంగా జరగాలన్నారు. డేటా లేక్ ఏర్పాటు చేయడంలో ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న అత్యుత్తమ ప్రమాణాలను పాటించాలన్నారు.

**నెలాఖరుకు 350 సేవలు**

వాట్సాప్ ద్వారా ప్రస్తుతం 200 రకాలైన సేవలు ప్రజలకు అందిస్తున్నామని ఐటీ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ కార్యదర్శి భాస్కర్ కాటంనేని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెలాఖరులోపు మరో 150 అదనపు సేవలు కల్పిస్తామని తద్వారా వాట్సాప్ ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు 350కి చేరుతాయన్నారు. తదుపరి దశలో మొత్తం 500 సేవలు కల్పిస్తామన్నారు. మే నెలలో మొదటి దశ డేటా లేక్ ఏర్పాటు పూర్తి చేస్తామని వివరించారు. అలాగే రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును పెద్ద ఎత్తున ఉపయోగించుకుని ఒన్ స్టేట్ ఒన్ యాప్ విధానంలో ప్రజలకు అన్ని సేవలు కేవలం ఒక ప్లాట్‌ఫాంలో లభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అన్నా క్యాంటీన్లలో భోజనం రుచికరంగా ఉందని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమీక్ష సమావేశంలో పీపుల్స్ పర్సెప్షన్‌పై సీఎంకు అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. అన్న క్యాంటీన్ల నిర్వహణపై 90 శాతం ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అధికారులు తెలియజేశారు. అన్న క్యాంటీన్లలో వడ్డిస్తున్న భోజనం రుచికరంగా, నాణ్యత ఎలా ఉంది అని అడిగిన ప్రశ్నకు భోజనం చాలా బాగుందని 94 శాతం మంది ప్రజలు అభిప్రాయపడ్డారు. అన్న క్యాంటీన్లలో పరిశుభ్రత ఎలా ఉంది అని అడిగిన ప్రశ్నకు 96 శాతం మంది అన్న క్యాంటీన్లు నీట్‌గా ఉన్నాయని అభిప్రాయపడగా, 4 శాతం మంది మాత్రం పరవాలేదు అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే పింఛను పంపిణీపైన కూడా ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. పింఛను పంపిణీ చేసే సిబ్బంది ప్రవర్తనపై 82.5 శాతం మంది సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఎక్కడైతే ప్రజలు అసంతృప్తి ఎక్కువగా వ్యక్తం చేశారో అక్కడ సమస్యలు ఏంటీ అనేది తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చన్నాయుడు, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, అటవీశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్. సీఎం కార్యదర్శులు ముద్దాడ రవిచంద్ర, పీఎస్ ప్రద్యుమ్న, రాజమౌళి, హోంశాఖ ఐటీ సెల్ ఐజీ శ్రీకాంత్, ఐజీ ఈగల్ ఆర్ కె రవికృష్ణ, సీఈఓ వి. కరుణ, ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ ఎం. మాధురి తదితరులు పాల్గొన్నారు..

# పేదలందరికీ ఇళ్ల పట్టాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పేదలందరికీ ఇళ్ల పథకం కింద రాష్ట్రంలో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలను ఇవ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి పేద వాడికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండడానికి ఇల్లు ఉండాలనేది టీడీపీ విధానమని, అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. గత నెలలో ఇందుకు సంబంధించి జీవో ఇవ్వగా ఇప్పటి వరకు 70,238 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తుదారులెందరో లెక్క తేలిన తర్వాత ప్రభుత్వ భూములు ఉన్న చోట కేటాయింవులు చేస్తామని, ప్రభుత్వ భూములు లేకుంటే ప్రయివేట్ భూములనయినా సేకరించి ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పారు. సోమవారం రాష్ట్ర శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు రాజశేఖర్, హనుమంతురావు తదితరులు అడిగిన ప్రశ్నకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానమిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం 30 లక్షల పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చిందని చెప్పగా దాన్ని మంత్రి అనగాని ఖండించారు. 22 లక్షల పట్టాలు మాత్రమే ఇవ్వగా అందులో ఏడు లక్షల మంది ఆ పట్టాలను రిజిస్ట్రషన్ చేయించుకోవడానికి ముందుకు రాలేదని, వీరంతా ఎవరని ప్రశ్నించారు. వీరు నిజంగా అర్హులైతే రిజిస్ట్రషన్ చేయించుకోవడానికి ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సెంటు స్థలం మాత్రమే ఇవ్వగా మా ప్రభుత్వం రెండు, మూడు సెంట్ల స్థలం ఇస్తోందన్నారు. అంతేకాక ఇంటి నిర్మాణానికి 4 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తోందని, గత ప్రభుత్వం కేవలం రెండున్నర లక్షల రూపాయలను మాత్రమే, అది కూడా కేంద్ర ప్రభుత్వం నిధులనే ఇచ్చారని చెప్పారు. జగనన్న ఇళ్ల పథకం పెద్ద కుంభకోణంలా మారిందన్నారు. లబ్దిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారన్నారు. ధనవంతులు, ఉద్యోగులు, పార్టీ కార్యకర్తలు, అనుయాయులకు ఇళ్ల పట్టాలు పంచి పెట్టారన్నారు. ఇళ్ల పట్టాల కోసం భూముల కొనుగోలు లోనూ పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారన్నారు. నివాసయోగ్యం కాని భూములను, శశ్మానాలు, డంపింగ్ యార్డులు పక్కనున్న భూములను, వర్షం వస్తే మునిగిపోయే భూములను రెండింతలు, మూడింతలు అధిక ధరలకు ప్రభుత్వంతో కొనిపించారన్నారు. మొత్తం 10,500 కోట్ల రూపాయలతో 26 వేల ఎకరాల ప్రయివేట్ భూములను కొనుగోలు చేశారన్నారు. ఇందులో నుండి వేల కోట్ల రూపాయలు వైసీపీ నేతలు, కార్యకర్తల జేబుల్లోకి వెళ్లాయని ఆరోపించారు. అయితే జగనన్న ఇళ్ల పథకంలో జరిగిన అవకతవకలన్నింటీని నిగ్గు తేలుస్తామని అన్నారు. కానీ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రం పేదలకు మేలు చేయాలనే లక్ష్యంతోనే అందరికీ ఇళ్ల పథకాన్ని చేపట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద వాడికి ఇంటి పట్టా ఇచ్చి ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

## 40,336 వ్యవసాయ కనెక్షన్‌లు
# మంజూరు చేశాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 వేల 336 వ్యవసాయ కనెక్షన్‌లు మంజూరు చేశామన్నారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2 లక్షల 60 వేలు, ఉచిత విద్యుత్‌కు 12 వేల 400 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఏపీ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ, గతంలో వేర్వేరు రేట్లకు ట్రాన్సఫార్మర్లు కొనుగోలు చేశారని, ఇక అలా లేకుండా చూస్తామని చెప్పారు. పగటిపూట వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నారు. కేంద్రం ఇచ్చిన పీఎం కుసుమ్ అనే కార్యక్రమాన్ని ఈ రాష్ట్రప్రభుత్వం చేపడుతుంది అనగానే.. నాలుగున్నర లక్షలు కనెక్షన్‌లకు అవకాశం ఇచ్చారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్‌కు 2 లక్షల 60 వేలు ఖర్చు చేస్తున్నాం. ఉచిత విద్యుత్‌కు 12 వేల 400 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు జరిగితే వెంటనే పిర్యాదు చేసి వివరాలు ఇస్తే తప్పనిసరిగా కొత్తవి ఇస్తాం. అసైన్డ్ ల్యాండ్లకు దొంగ కనెక్షన్‌లు ఇస్తున్నారు, వాటిని రద్దు చేస్తాం. ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు జరగకుండా అల్యూమినియంతో వైరింగ్ చేయిస్తున్నాం. డిస్కంలకు మధ్య రేట్లలో అతరం లేకుండా చూస్తాం.. గతంలో వేర్వేరు రేట్లకు ట్రాన్స్‌ఫార్మర్లను కొనుగోలు చేశారు, ఇక అలా లేకుండా చూస్తాం' అని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

# తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్

- ఏర్పాటు చేసిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ● రూ.1000 కోట్ల పెట్టుబడి, 2 వేల మందికి ఉపాధి ● ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యం ● వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం బాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతిలోని రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్...పారిశ్రామిక అవసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త విధానాన్ని అనుసరిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సాంకేతికత కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని, భారతదేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందని వివరించారు. తిరుపతిలో ప్రవేశపెట్టబడిన స్కేలబుల్ మోడల్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇంకా దేశవ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించవచ్చని చెప్పారు.

**లక్ష్యానికి తొలి అడుగు ఇది :** స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో పేర్కొన్నట్టుగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలిఅడుగు అవుతుందన్నారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ () పాలసీ 2024 కింద 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో రూ.10 ట్రిలియన్ పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందన్నారు. శిలాజ ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ఆధారపడటం తగ్గించడానికి, 2070 నాటికి భారతదేశం యొక్క నెట్-జీరో లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఎఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్రయాత్ర మొదలు కావాలని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో వాణిజ్యానికి ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయి. అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఎన్నో వనరులు...వినియోగించుకోండి :** విస్తారమైన తీరప్రాంతం, లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్... దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు.

**ప్రాజెక్టుతో ఎన్నో లాభాలు**

రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డైఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణంలోకి ఏడాదికి 190 నుచిం 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తంమ్మీద 8 శాతం నుంచి 10 శాతం ఉద్గార తగ్గింపు సాధ్యమవుతుంది.

**హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ :**

2012లో స్థాపించిన హీరో గ్రూపు పునరుత్పాదక ఇంధన విభాగం హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ పవన, సౌర, హైబ్రిడ్ ఇంధన వనరుల ఉత్పత్తిపై దృఎష్టి పెట్టి పర్యావరణ పరిరక్షణకు ప్రయత్నిస్తోంది. భారతదేశం, యుకె, ఉక్రెయిన్, వియత్నాం, బంగ్లాదేశ్‌లో 1.9 సామర్థ్యంతో ప్రాజెక్టులను నిర్వహిస్తూ రూ.1,460 కోట్ల వార్షిక ఆదాయం సాధిస్తూ ఈ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకుంటోంది. ప్రపంచ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా, 2030 నాటికి సామర్థ్యాన్ని 30 కి పెంచడానికి 20 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధంగా ఉంది.

**రాక్‌మాన్ ఇండస్ట్రీస్ :**

1960లో స్థాపించిన హీరో గ్రూప్‌లో భాగమైన రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్ అల్యూమినియం డై-కాస్టింగ్ భాగాలు, అధునాతన కార్బన్ సంబంధిత ఆటో భాగాల తయారీదారు. లుధియానా, హరిద్వార్, చెన్నై, బవాల్, సూరత్, వడోదర, తిరుపతి ప్లాంట్లతో రూ.2,390 కోట్ల వార్షిక ఆదాయం కలిగి ఉంది. ఏరోస్పేస్, హై-ఎండ్ ఆటోమోటివ్ రంగాల్లోకి ప్రవేశించింది. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ ఎండీ, చైర్మన్ రాహుల్ ముంజల్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ సీఈవో శ్రీవాత్సన్ అయ్యర్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ ఎండీ ఉజ్వల్ ముంజల్, రాక్‌మాన్ ఇండస్ట్రీస్ సీఈవో కౌసిక్ మన్నా, ఓహ్మియం సీఈవో ఆర్నే బాలంటైన్ పాల్గొన్నారు.

# ఆటోమొబైల్ ఇండస్ట్రీ అభివృద్ధికి చర్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆటో మొబైల్ రంగంలో నూతన పరిశ్రమలకు స్థాపించటానికి కావాల్సిన సదుపాయాలు, ప్రభుత్వం అందించాల్సిన సహాయ సహకారాలు, కొనసాగుతున్న పరిశ్రమలకు అందించాల్సిన చేయూత గురించి ఆటోమొబైల్ ఇండస్ట్రీ పారిశ్రామికవేత్తలు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తో చర్చించారు. ఎ.పి.ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటోనగర్ లోని ఆటోమొబైల్ పారిశ్రామిక వేత్తలతోపాటు ఇతర పారిశ్రామికవేత్తలు సోమవారం గురునానక్ కాలనీలోని విజయవాడలో పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసి ఆటోమొబైల్ ఇండస్ట్రీ లో ని పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఆటోమొబైల్ ఇండస్ట్రీలో ఎంప్లాయిమెంట్ పెంచేందుకు విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన సంస్కరణలు గురించి ఎఫ్టానిక్స్ సి.ఈ.వో రామకృష్ణ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశం అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ కి ఆటోమొబైల్ ఇండస్ట్రీ పారిశ్రామికవేత్తలు మెమెంటో బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ఆటోనగర్ లో ఆటో మొబైల్ ఇండస్ట్రీ ను అభివృద్ది చేసేందుకు నూతన పరిశ్రమలు తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నట్లు తెలియజేశారు. నూతన పరిశ్రమలను స్థాపించాలనుకునే పారిశ్రామికవేత్తలకు ఎలాంటి సదుపాయాలు, ప్రభుత్వం నుంచి కోరుతున్న సహకారం గురించి ముఖ్యమంత్రి తోపాటు విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లటంతో పాటు స్వయంగా తీసుకువెళతానని మాట ఇచ్చారు. ఆటోనగర్ లోని జి.వో నెంబర్ 5, 6 వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులు పారిశ్రామిక వేత్తలు ఎంపి కేశినేని శివనాథ్ దగ్గర ప్రస్తావించగా, సెక్రటరీలో రాష్ట్ర పరిశ్రమల శాఖ సెక్రటరీను కలిసే ఏర్పాట్లు ఎంపి కేశినేని శివనాథ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎమ్.ఎస్.ఎమ్.ఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ గౌరవ ప్రెసిండెంట్ బాయన వెంకట రావు, ప్రెసిడెంట్ దోనేపూడి దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీ ఎమ్. రామచంద్రరావు, జె.ఆర్.డి టాటా ఇండస్ట్రీస్ ఎస్టేట్ సొసైటీ చైర్మన్ వినోద్ బాబు, విజయవాడ ఇండస్ట్రీయల్ ఎస్టేట్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ సెక్రటరీ టి.నాగేశ్వరరావు, పారిశ్రామికవేత్తలు జి.సాంబశివరావు, రవి కుమార్ , టి.పార్థసారథి, జి.శ్రీనివాస్, సత్యానారాయణ, రామకృష్ణ, అమరనాథ్ మంగం, చిరంజీవి , శ్రీరామ్, రామ కుమార్ , కె.విశ్వప్రసాద్ , టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, ఎమ్.ఎస్.ఎమ్.ఈ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సంకె విశ్వనాథం, మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో ఏపీ గంజాయిమయం



- 11వేల ఎకరాల గంజాయి సాగును 100 ఎకరాలకు నియంత్రించాం ● గంజాయి నిర్మూలనకోసమే ప్రత్యేక 'ఈగల్' విభాగం ● ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు ● 40,088 కేజీల గంజాయి, 564 వాహనాల స్వాధీనం ● గంజాయిపై 1972 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు ● గంజాయి, డ్రగ్స్ అరికట్టడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం ● స్కూళ్లు, బహిరంగప్రదేశాలలో సీసీ కెమెరాలతో గట్టి నిఘా ● గంజాయి నిర్మూలనకై పంజాబ్, యూపీ విధానాల అధ్యయనం ● కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నేతృత్వంలో 'నిదాన్' చట్టాల అమలు ● విశాఖ వేదికగా అంతర్గత రాష్ట్రాల సమన్వయ సదస్సు నిర్వహిస్తాం ● అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రశ్నలకు హోంమంత్రి వంగలపూడి అనిత సమాధానం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత వైసీపీ పాలనలో ఏపీ గంజాయిమయమైందని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ఏపీలో పంటల సాగు కన్నా గంజాయి సాగు, రవాణా ఎక్కువ జరిగిందన్నారు. 11 వేల ఎకరాల్లో జరుగుతున్న గంజాయి సాగును కూకటివేళ్లతో పెకిలించి 100 ఎకరాలకు నియంత్రించినట్లు ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 40,088 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు వాటికి సంబంధించిన 564 వాహనాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. గంజాయి సాగు, రవాణా, డ్రగ్స్ నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక 'ఈగల్' వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలలో భాగంగా సోమవారం ఎమ్మెల్యేలు రెడ్డప్పగారి మాధవిరెడ్డి, గల్లా మాధవి, తెనాలి శ్రావణ్ కుమార్, పళ్లా శ్రీనివాస్ తదితర సభ్యులడిగిన ప్రశ్నలకు హోంమంత్రి సమాధానమిచ్చారు. గంజాయి, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం కూటమి ప్రభుత్వం చేపడుతోన్న చర్యలను ఈ సందర్భంగా వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒకటి చొప్పున 26 నార్కోటిక్ సెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు హోంమంత్రి స్పష్టం చేశారు. ఏపీలోని ఏడు మండలాల్లోని 375 గ్రామాల్లో 20 హాట్ స్పాట్ లను గుర్తించి గంజాయి సాగును అంతమొందించినట్లు తెలిపారు. రికార్డు స్థాయిలో 46 లక్షల గంజాయి మొక్కలను వేళ్లతో సహా తొలగించడమే అందుకు నిదర్శనమన్నారు. గంజాయి సాగుకు అలవాటుపడిన కుటుంబాలను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం 359 కుటుంబాలు ఇవుడు గంజాయికి బదులు ఇతర పంటలను పండిస్తున్నా యన్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి గంజాయి రవాణాను అరికడుతున్నామన్నారు.

**మంత్రి నారా లోకేశ్ చొరవతో స్కూళ్లలోనూ ఈగల్ కమిటీలు**

హోం, ఈగల్ ఆధ్వర్యంలో అంతర్గత సమన్వయ సమావేశం కోసం స్టేట్ లెవల్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం కృఎషి చేస్తోందని హోంమంత్రి అనిత తెలిపారు. డ్రై గంజాయి, లిక్విడ్ గంజాయి, గ్లూస్, వైట్నర్ వంటి మత్తు పదార్థాలపై నిఘా పెట్టామన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చొరవతో స్కూళ్లలోనూ ఈగల్ కమిటీల ఏర్పాటు చేసినట్లు ప్రస్తావించారు. బహిరంగ ప్రదేశాలు, స్కూళ్లలో గంజాయి వాడకం లేకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపీలో ప్రభుత్వ, ప్రైవేట్ డీ ఎడిక్షన్ సెంటర్లు 44 ఉన్నాయన్నారు. జైళ్లలోనూ డీఎడిక్షన్ సెంటర్ల ఏర్పాటుకు కేంద్ర హోంశాఖ మార్గనిర్దేశం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 1972 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఈగల్ కు గంజాయి, డ్రగ్స్ పై సమాచారం అందించాలన్నారు. స్కూళ్లలో ఈగల్ టీంల ఏర్పాటు,వర్క్ షాప్ ల నిర్వహణ, సమన్వయ బాధ్యతలో ప్రజలు, ప్రతి ఎమ్మెల్యే భాగస్వామ్యం కావాలని హోంమంత్రి కోరారు. నేరాల నియంత్రణ తగ్గించడానికే గంజాయిపై ఉక్కుపాదం మోవుతున్నట్లు స్పష్టం చేశారు. డ్రోన్ టెక్నాలజీ, ఎడ్రిన్ శాటిలైట్, ప్రత్యామ్నాయాలతో గంజాయి సాగు అరికడుతున్నాం

**గంజాయితో దొరికితే ఇకపై అంతే : హోంమంత్రి**

కేంద్ర మంత్రిత్వ శాఖ నిదాన్ పోర్టల్ లో ఉన్న చాలా కఠినమైన నియమ,నిబంధనలను హోంమంత్రి సభ దృఎష్టికి తీసుకువచ్చారు. నేషనల్ ఇంటిగ్రేటెడ్ డేటా బేస్ అండ్ అరెస్టెడ్ నార్కోటిక్స్ అఫెండర్స్ (గ్రా) పోర్టల్ లో ఒకసారి పేరు చేరితే పాస్ పోర్ట్ రాకపోవడం, ఆస్తులన్నీ జప్తు ఖాయమని స్పష్టం చేశారు. ఒక్కసారి గంజాయి కేసులో దొరికితే సమాజం నుంచి మనిషిని వెలివేసినట్లు కఠిన చట్టాలు రూపొందించారన్నారు. గంజాయి ఎంత ప్రమాదకరమో రూపొందించిన చట్టాల ద్వారా ప్రతి పౌరుడు అర్థం చేసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లోనూ గంజాయిలో పట్టుబడిన గత 25 కేసులలో 20 ఏళ్లకు పైన శిక్షను అమలు చేసిన విషయాన్ని వివరించారు. అనకాపల్లి, విజయనగరం జిల్లాలలోని కేసుల్లో ఆస్తులను సైతం జప్తు చేశారన్నారు. ఎన్డీపీసీ యాక్ట్ చాప్టర్ 5(ఎ) ప్రకారం ఆస్తుల జప్తు చట్టాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి ఉత్పత్తి, తయారీ, కొనుగోలు, నిల్వ, ఎగుమతి, దిగుమతి,రవాణా, సాగు, ప్రేరేపించడం, అనుమతించడం అన్నీ నేరమేనని హోంమంత్రి వెల్లడించారు. గంజాయి సాగును అరికట్ట డంలో పంజాబ్, యూపీ రాష్ట్రాల చర్యలు ఆదర్శంగా ఉన్నా యన్నారు. ఇప్పటికే ఓ టీంను అధ్యయనం కోసం పంజాబ్ పంవుతున్నట్లు హోంమంత్రి సభలో తెలిపారు. ఏపీ సరిహద్దు రాష్ట్రాల డీజీపీలతో విశాఖ వేదికగా సమన్వయ సదస్సును త్వరలో నిర్వహిస్తున్నట్లు హోంమంత్రి పేర్కొన్నారు. హోంమంత్రి అనిత సమాధానానికి ముందు డ్రగ్స్ వాడకంపై గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి పలు అంశాలను శాసనసభ దృఎష్టికి తీసుకువచ్చారు. గంజాయి, మాదకద్రవ్యాలు, పెయిన్ కిల్లర్ల రూపంలో దొరుకుతున్న డ్రగ్స్ వాడకం గురించి మరో ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిరెడ్డి (కడప) స్పందించారు. మెడికల్ షాపులు, కొరియర్ సర్వీసులపై నిఘాపెట్టాలని ఆమె హోంమంత్రిని కోరారు. గంజాయి సాగును కూటమి ప్రభుత్వం తగ్గించడంపై తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అభినందించారు. డ్రగ్స్ రూపం మార్చుకుని సమాజంలోకి వస్తుండడం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యూపీ ప్రభుత్వం తరహాలో గంజాయి సాగు, రవాణాను ప్రోత్సహిస్తే ఇల్లు కూలగొట్టాలని మరో ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక) కోరారు. డబ్బు కోసం సమాజాన్ని పెడదారిన పెడుతున్న గంజాయి కొరియర్లపై కఠిన చట్టాలు అమలు చేయాలన్నారు. వీరందరి ప్రశ్నలు, వారి నియోజకవర్గాల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై లేవనెత్తిన అంశాలకు హోంమంత్రి బదులిచ్చారు.

# ఆరేళ్ల క్రితం మాట్లాడితే ఇప్పుడు అరెస్ట్ చేశారు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సినీ నటుడు పోసాని కృష్ణమురళిని అరెస్ట్ చేయడం దారుణమని వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా అన్నారు. ఎప్పుడో ఆరేళ్ల క్రితం మాట్లాడితే... మనోభావాలు దెబ్బతిన్నాయని ఇప్పుడు అరెస్ట్ చేశారని మండిపడ్డారు. అన్యాయంగా బీఎన్ఎస్ 111 సెక్షన్ కింద కేసు పెట్టి అక్రమంగా ఇరికించారని విమర్శించారు. ప్రధాని మోదీ వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ గతంలో చంద్రబాబు, బాలకృష్ణ, లోకేశ్ మాట్లాడలేదా? అని ప్రశ్నించారు. వాళ్లపై ఇదే సెక్షన్ కింద కేసు నమోదు చేయగలరా? అని సవాల్ విసిరారు. వైసీపీ సానుభూతిపరులకు సాయం చేయవద్దని చంద్రబాబు చెప్పడం దారుణమని రోజా అన్నారు. వైసీపీ వాళ్లు కట్టే పన్నులను ప్రభుత్వం తీసుకోవడం లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబుకు ఎదురు మాట్లాడినా, ఆయన తప్పులను ఎత్తిచూపినా సహించలేకపోతున్నారని... వాళ్లపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో వేస్తున్నారని చెప్పారు.

## రంగంలోకి మీనాక్షి నటరాజన్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కార్యచరణ చేపట్టారు. అందులోభాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షాలను ఆమె నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు మెదక్, సాయంత్రం 5.00 గంటలకు మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఆమె అధ్యక్షతన సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే బుధవారం ఉదయం 11.00 గంటలకు కరీంనగర్, మధ్యాహ్నం 2.00 గంటలకు ఆదిలాబాద్, సాయంత్రం 5.00 గంటలకు పెద్దపల్లి పార్లమెంట్ల వారీగా నియోజకవర్గాల నేతలు పార్టీ కేడర్తో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. మరోవైపు.. వరుసగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతోన్నాయి. ఈ ఎన్నికలు పూర్తయిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అలాగే పార్టీ ఫిరాయింపుల కారణంగా.. ఉప ఎన్నికల వచ్చే అవకాశముంది. ఆ యా ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించే అవకాముందని సమాచారం. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. అలాంటి వేళ.. జిల్లాల్లో నియోజకవర్గాల స్థాయిలో ఉన్న లోపాలను ఎలా సరి చేసుకోని ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించ వచ్చు. ఇంకోవైపు.. తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యురాలిగా ఇటీవల మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టారు. ఆ క్రమంలో ఆ బాధ్యతలు చేపట్టేందుకు తొలిసారిగా ఆమె హైదరాబాద్ వచ్చారు. తన వస్తున్న సందర్భంగా నగరంలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని సూచించారు. అలాగే గాంధీ భవన్తోపాటు ఆ ప్రాంగణంలో పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఫొటోలు మాత్రమే ఉండాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పార్టీ కేడర్కు పీసీసీ అధినేత మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. అదీకాక.. ఈ బ్యానర్లు, ఫ్లెక్సీల వల్ల పార్టీ గెలువు అసాధ్యమని ఇటీవల జరిగిన పీసీసీ విస్తృఎత స్థాయి సమావేశంలో ఆమె స్పష్టం చేశారు. ప్రజల మధ్య వెళ్లి.. వారి సమస్యలను తెలుసుకొని.. వాటిని పరిష్కరించేందుకు కృఎషి చేయాలని వారికి పార్టీ వ్యవహారాల బాధ్యులు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు. ఇటీవల వరకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ వ్యవహారల బాధ్యురాలిగా దీపా దాస్ మున్షీ ఉన్నారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలి

- గోదావరిలో తెలంగాణ నికర జలాల వాటా తేల్చాలి
- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, సమ్మక్క సాగర్ ప్రాజెక్టులకు క్లియరెన్సు ఇవ్వండి
- తెలంగాణ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేయండి
- జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: కృఎష్ణా నది జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని జల్శక్తి మంత్రి సీఆర్ పాటిల్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృఎష్ణా నది పరివాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృఎష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలు తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రి పాటిల్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీలో జల్శక్తి మంత్రి సీఆర్ పాటిల్తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి సోమవారం సాయంత్రం భేటీ అయ్యారు. కృఎష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలోనూ ఆయా వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి తెలియజేశారు. కృఎష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృఎష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పక్షపాతంగా ఆంధ్రప్రదేశ్కు 66, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసిందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఏళ్లుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్ తమకు కేటాయించిన మొత్తానికి మించి నీరు తరలించుకుపోయిందన్నారు. ఇక ముందు తమ వాటాకు మించి కృఎష్ణా నది నీటిని ఏపీ తరలించుకొని పోకుండా చూడాలన్నారు. కృఎష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలీ మెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతుల్లో ఆలస్యం చేస్తున్నారని జల్శక్తి మంత్రి సీఆర్ పాటిల్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధిలోని అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారన్నారు. సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు మాత్రం అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), సాంకేతిక సలహా మండలి (టీఏసీ) నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసిందని జల్శక్తి మంత్రి సీఆర్ పాటిల్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ పథకానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్ర జల సంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి పొందలేదన్నారు. గోదావరిపై తాము చేపట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటి వరకు అనుమతులు ఇవ్వలేదన్నారు. గోదావరి నదిలో తెలంగాణకు సంబంధించి నికర జలాల వాటాలు తేల్చాలని, గోదావరిపై తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. అలా చేయకపోతే ఆయకట్టు స్థిరీకరణ పేరుతో తాము నష్టపోతామని, కృఎష్ణా డెల్టా ఆయకట్టును చూపి కృఎష్ణా జలాల్లో తెలంగాణకు నష్టం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న అపెక్స్ కౌన్సిల్లోనూ ఏపీ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ఎటువంటి చర్చ జరగలేదని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పాలమూరు- రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడి కుంట వాగు, చనాఖా కొరటా బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ).. పీఎంఆర్పీ 2024 కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలని జల్శక్తి మంత్రి సీఆర్ పాటిల్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సాగు నీటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేసేందుకు మౌలిక వసతుల అభివృఎద్ధి కింద 50 సంవత్సరాలు పాటు వడ్డీలేని రుణాలు తెలంగాణకు ఇవ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఓ అండ్ ఎం) విజయ్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## టిపియూఎస్ డైరీని ఆవిష్కరించిన సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల కార్మికుల సంక్షేమ కోసం గత 15 సంవత్సరాలుగా నిరంతరం కృఎషి చేస్తున్న తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం 2025 సంవత్సర డైరీని వనపర్తి జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంఘము వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు , రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి గద్వాల సురేష్, వనపర్తి జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్ యాదవ్, గొర్ల రాము ఎం .టెక్ పాల్గొన్నారు.

## కేంద్రం సహకరిస్తే తెలంగాణ నెంబర్ వన్

- కిషన్ రెడ్డి.. కేసీఆర్తో కుమ్మక్కు అయ్యారు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. కిషన్ రెడ్డి, కేసీఆర్తో కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు. తెలంగాణ అభివృఎద్ధిని అడ్డుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ మీద ప్రేమ ఉండొచ్చు.. కానీ అభివృఎద్ధి విషయంలో కాళ్ళు లాగే పని చేయొద్దని సూచించారు. పదేళ్లుగా ప్రధాని దగ్గరికి వెళ్ళి.. తెలంగాణ నిధులపై చర్చ చేశారా..? అని ప్రశ్నించారు. కేంద్రం తెలంగాణకి ఏం ఇచ్చింది అంటే.. కిషన్ రెడ్డి, బండి సంజయ్లకు మంత్రి పదవి ఇచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. కేంద్రం సహకరిస్తే తెలంగాణ నెంబర్ వన్ అవుతుందని అన్నారు.

# వినికిడి సమస్యను సాంకేతికతతో అధిగమిద్దాం

- ఈ ఎన్ టి సమస్యలను ఆరోగ్యశ్రీలోకి తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం
- వరల్డ్ హియరింగ్ దినోత్సవంలో మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వినికిడి సమస్యను సాంకేతికతతో అధిగమిద్దామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఒక శబ్దాన్ని వినగల్గడం అనేది భగవంతుడు మన అందరికి ఇచ్చిన గొప్ప వరమని ఆమె పేర్కొన్నారు. కానీ, కొన్ని ప్రత్యేక సమస్యలు వల్ల మన సమాజంలోనే కొంతమంది వినికిడి లోపాన్ని కల్గి ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అయితే, అటువంటి వారికి మనమంతా అండగా నిలిచి... సహకరించాల్సిన అవసరం చాలా ఉందని మంత్రి నొక్కి చెప్పారు. ఎందుకంటే, ఈరోజు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో వినికిడి లోపమనే సమస్య కూడా చాలా ప్రధానమైనదని చెప్పారు. ఈ సమస్య వల్ల ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా మన దేశంలోనూ ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రపంచ జనాభాలో 5% కంటే ఎక్కువ మందికి (సుమారు 43 కోట్లు) వినికిడి లోపంతో బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయని స్పష్టం చేశారు. 2050 నాటికి 70 కోట్లకు పైగా వ్యక్తులు, లేదా ప్రతి పది మందిలో ఒకరు, వినికిడి లోపంతో బాధపడుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాలు వెల్లడిస్తున్నట్టు వివరించారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ మా ఇ.ఎన్.టి ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ పోస్టర్ ను ఆవిష్కరించి, శస్త్ర చికిత్సను విజయవంతం చేసుకున్న చిన్నారులు చేసిన సాంస్కృఎతిక కార్యక్రమాలను తిలకించి అనంతరం వైద్యులను సత్కరించి, ప్రసంగించారు. సాధారణంగా చెవి వ్యాధుల చుట్టూ ఉన్న అపోహలు తొలగించేందుకు నడుం బిగించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. వినికిడి లోపానికి గల అనేక కారణాలను సరైన జాగ్రత్తతో నివారించవచ్చని చెప్పారు. వినికిడి లోపం ఉన్నవారికి సకాలంలో, తగిన మేరకు చికిత్స చేయించుకుంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయవచ్చని చెప్పారు. సరైన చర్యలు తీసుకుంటే బాల్యంలో కనీసం 60% వినికిడి లోపాన్ని నివారించవచ్చని అన్నారు. దీనికి కావాల్సిందల్లా అవగాహన మాత్రమేనని చెప్పారు. మా ఇ.ఎన్.టి లో 700 పైగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడం హర్షణీయం అన్నారు. మానవతా దృఎక్పథంతో ఆలోచించి ప్రజలకు సేవ చేసే ప్రయత్నానికి ప్రభుత్వ సహకారం ఎప్పుడు ఉంటుదని తెలంగాణ రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఏ వ్యాధికైనా ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవాలనీ దీనికి ప్రభుత్వ,ప్రైవేటు రంగాలకు సంబంధించిన వారితో పాటు స్వచ్ఛంద సంస్థలు సహకారం తీసుకుని అవగాహన కల్పిస్తూ,ఈ వ్యాధిని నియంత్రణకూ కలసి కట్టుగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే మానవతా దృఎక్పథంతో ఆలోచించి రూపాయికే వైద్యం అందించే వైద్యునిగా పేరుపొందిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలకూ ఇవే వైద్య సేవలు అందలానే తపనతో ఆరోగ్య శ్రీ కీ శ్రీకారం చుట్టారనీ గుర్తు చేస్తూ, ఈ శస్త్ర చికిత్స విధానం అందరికీ అందాలనే అంశంపై మంత్రి వర్గంతో పాటు సందర్భం వచ్చినప్పుడు ముఖ్యమంత్రితో కూడా చర్చిస్తానని ఆరోగ్య శ్రీలో ఈ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విషయాన్ని ప్రస్తావిస్తానని మంత్రి తెలిపారు. కాగా, ఈ కార్యక్రమంలో మా ఈఎన్టీ గ్రూప్ చైర్పర్సన్ సునీత కుమార్ ఆసుపత్రి ఎండీ మేఘనాథ్, ఈఎన్టీ ఆసుప్రతి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

- విద్యార్థులకు అధికారులు కీలక సూచనలు
- అరగంట ముందే హాల్లోకి రావాలని సూచన



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణలో బోర్డు ఎగ్జామ్స్ ప్రారంభం కాబోతున్నాయి. ఇందుకోసం విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇదిలా ఉంటే విద్యార్థులు కూడా పుస్తకాలు ముందు వేసుకుని చదువుతున్నారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుంచి పరీక్షల ఫీవర్ మొదలు కాబోతుంది. ఇక బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 9 లక్షల 96,971 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇంటర్ ఫస్టియర్తో పరీక్షలు మొదలు కానున్నాయి. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 4,88,448 మంది కాగా.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5, 08,523 మంది విద్యార్థులు ఉన్నారు. మొత్తం 1532 పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. 29,992 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేశారు. గతంలో పేపర్ లీకేజీ వార్తల నేపథ్యంలో విద్యాశాఖ అప్రమత్తం అయింది. ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు అలర్ట్ అయ్యారు. ఇందులో భాగంగా పరీక్ష సమయంలో ఎగ్జామ్ సెంటర్ల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. ఇక ప్రతి ఎగ్జామ్ సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కెమెరాలన్నీ కమాండ్ కంట్రోల్ సెంటర్కి అనుసంధానం చేయనున్నారు. ఏ కారణం చేతనైనా విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకపోతే సంబంధిత కాలేజీల పైన చర్యలు ఉంటాయని అధికారులు వార్నింగ్ ఇచ్చారు. ఇక పరీక్ష సమయానికి అరగంట(ఉదయం 8.30 కి) ముందే అభ్యర్థులు పరీక్ష హాల్లో ఉండాలని అధికారులు సూచించారు.

# పాఠ్యాంశాలు మార్చాలి..

- విద్యా వ్యవస్థ ముఖచిత్రం మారాలి
- ఒకప్పుడు ప్రపంచానికి ప్రతిభావంతులను అందించిన ప్రభుత్వ స్కూళ్లు ఇప్పుడా పరిస్థితిలో లేవు
- ఆ కారణాలపై అధ్యయనం చేసి మార్పులకు శ్రీకారం చుట్టాలి
- ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడలేక పోతున్నాం
- విద్యాశాఖ ఉన్నతాధికారులతో విద్యా సంస్కరణలపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విద్యా సంస్కరణలపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు ప్రపంచానికి ప్రతిభావంతులను అందించిన ప్రభుత్వ స్కూళ్లు ఎందు వల్లనో ఇప్పుడా పరిస్థితిలో లేవని మంత్రి పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడలేక పోతున్నామని దీనికి దారితీసిన కారణాలపై అధ్యయనం చేసి మార్పులకు శ్రీకారం చుట్టాలని అధికారులకు తెలిపారు. స్కూళ్లలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగు పరచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు కూడా అత్యుత్తమ చదువులను అందించాలనేది సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇందుకు అనువైన పరిస్థితులను విద్యాశాఖ కల్పించాలి.. గుజరాత్ నుంచి ఏటా 30- 40 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సింగపూర్కు వెళ్లి ఉన్నత శిక్షణ పొంది వస్తున్నారు.. ఆ తరహా ప్రయత్నం మన వద్ద కూడా జరగాలని అధికారులకు మంత్రి సూచించారు. ఫిన్లాండ్, ఫ్రాన్స్, యుకెలలోని విద్యా ప్రమాణాలపై అధ్యయనం చేసి మన వద్ద కూడా ఆ స్థాయి విద్యను ప్రవేశ పెట్టాలన్నారు. పాఠ్యాంశాలను మార్చాలి.. సింగపూర్ ప్రభుత్వం మన దగ్గర ప్రపంచస్థాయి విద్యా సంస్థలను ఏర్పాటు చేయడానికి అంగీకరించింది.. త్వరలోనే సింగపూర్ బృందం పర్యటిస్తుందని మంత్రి తెలిపారు. మన ఉపాధ్యాయులను కూడా ఇతర దేశాలకు పంపించి నైపుణ్యాలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. దానికి సంబంధించిన విధివిధానాలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ ఘటనపై పిల్

- టన్నెల్లో చిక్కుకున్న వాళ్లను సురక్షితంగా బయటకు తీసుకురావాలంటూ వ్యాజ్యం
- పిల్ దాఖలు చేసిన నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః ఎస్ఎల్బీసీ టన్నెల్ ఘటనపై తెలంగాణ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. టన్నెల్లో చిక్కుకున్న వాళ్లను సురక్షితంగా బయటకు తీసుకురావాలంటూ పిల్ దాఖలు చేశారు. నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ ఈ పిల్ దాఖలు చేసింది. ఘటన జరిగి 10 రోజులైనా కార్మికుల ఆచూకీ లేదని పిటిషనర్ పేర్కొన్నారు. కాగా.. కేసులో ప్రభుత్వం తరవున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. టన్నెల్ సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్ పాల్గొన్నాయని ఏజీ న్యాయస్థానానికి తెలిపారు. 24 గంటల పాటు సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని ఏజీ వెల్లడించారు. సహాయక చర్యలు ప్రభుత్వం సైతం క్షుణ్ణంగా పరిశీలిస్తోందని పేర్కొన్నారు. ఈ క్రమంలో.. ఏజీ వివరాలను హైకోర్టు నమోదు చేసింది. ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు విచారణను ముగించింది. ఎస్ఎల్బీసీ టన్నెల్ పని సమయంలో సంభవించిన ఘోర ప్రమాదం ఇంకా అందరినీ కలిచివేస్తోంది. ఈ ప్రమాదంలో టన్నెల్ లోపల 8 మంది కార్మికులు చిక్కుకుపోయారు. నీటి ముంపు, టన్నెల్ కూలిన కారణంగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అప్పటి నుంచి ఈ ఘటనకు సంబంధించిన రక్షణ చర్యలు విరామం లేకుండా జరుగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు శ్రమిస్తున్నాయి. కాగా.. శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ టన్నెల్లో ప్రమాదం జరిగిన ఏడు రోజుల తర్వాత కార్మికుల మృఎతదేహాలను రెస్క్యూ టీం గుర్తించింది. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ మెషీన్ ద్వారా మట్టిలో కూరుకుపోయిన ఐదు మృఎత దేహాలను గుర్తించారు. మిగతా ముగ్గురి మృఎతదేహాల కోసం రెస్క్యూ టీం గాలిస్తున్నారు.

## గుడ్న్యూస్.. 14 వేల అంగన్వాడీ పోస్టులకు ముహూర్తం ఫిక్స్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృఎద్ధి శాఖల మంత్రి సీతక్క గుడ్న్యూస్ చెప్పారు. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో లక్ష మందితో సభ నిర్వహిస్తామని తెలిపారు. ఇదే రోజు 14,236 అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. మొత్తం పోస్టుల్లో అంగన్వాడీ టీచర్ పోస్టులు 6,399, హెల్పర్ పోస్టులు 7,837 ఉన్నాయి. ఈ మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణపై శనివారం మంత్రి సీతక్క సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. మార్చి 8న పరేడ్ మైదానంలో నిర్వహించే కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందిస్తామని, పలు రాష్ట్రాల్లో చేపట్టిన మహిళా సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనానికి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. కాగా అంగన్వాడీ టీచర్, హెల్పర్ పోస్టులకు కనీసం ఇంటర్ పాసై ఉండాలన్న నిబంధన ఈసారి ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. అలాగే ఈ పోస్టుల భర్తీకి వయోపరిమితి 18 నుంచి 35 ఏళ్లు నిండిన వివాహిత మహిళలు మాత్రమే అర్హులు. నోటిఫికేషన్ వచ్చాక ఆసక్తి కలిగిన వివాహిత మహిళలు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. తెలంగాణ లాసెట్ 2025 దరఖాస్తులు ప్రారంభం.. పరీక్ష ఎప్పుడంటే? తెలంగాణ లా కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు నిర్వహించే లాసెట్కు ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ ఆలస్యంగా ప్రారంభమయ్యింది. మార్చి 1వ తేదీన సాయంత్రం 4గంటల తర్వాత దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. షెడ్యూల్ ప్రకారం ఆ రోజు మధ్యాహ్నం నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభంకావాల్సి ఉండగా, ఉదయం నుంచే అభ్యర్థులు కంప్యూటర్ల ముందు పడిగావులు కాశారు. దీంతో తొలిరోజు కేవలం 30 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ఏప్రిల్ 15 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. తెలంగాణ లాసెట్, పీజీఎల్సెట్ పరీక్షలు జూన్ 6వ తేదీన జరగనున్నాయి.

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల కన్నీటి వలబోతా

### పాటల సిడి ఆవిష్కరించిన మంత్రి పొన్నం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకై తమ ఆటపాటలతో ధూంధాం కార్యక్రమాలతో ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఆనాటి తెలంగాణ ఉద్యమ కళాకారులకు తొలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొంతమంది కళాకారులకు కొలువులు ఇచ్చి నిజమైన కళాకారులకు పూర్తిస్థాయిలో ఆదుకోలేక విఫలం అయింది. కానీ నేటి ప్రభుత్వం మిగతా కళాకారులకు అందరికీ న్యాయం చేస్తామని రేవంత్ రెడ్డి మాట ఇవ్వడం జరిగింది, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మా ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు అందరిని గుర్తించి ఆదుకోవాలని తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు నేర్నాల కిషోర్ సారథ్యంలో లో సతీష్ నేతృఎత్వంలో మన ఉప్పల్ గ్రామ కళాకారుడు బడిబాట రచయిత బండారి సుధాకర్ రచించి పాడిన ఉద్యమ నిరుద్యోగ కళాకారుల కన్నీటి వలపోత పాటల ఆడియో సిడిని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ నేర్నాల కిషోర్ అన్న చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళాకారులు, బెజ్జంకి సదాచారి, ముత్యాల అనిల్, పిట్టల భవాని తదితర కళాకారులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా పటిష్ట చర్యలు

- రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి
- ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు
- రిజర్వాయర్ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి
- యాసంగి సాగు నీటి సరఫరా, గురుకులాల సందర్శనపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందెలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మాధురి (రెవెన్యూ) , ట్రైనీ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీకృఎత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు.భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృఎద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు.చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు.రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు.ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునెలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు.సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృఎద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు.రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృఎందాలను ఏర్పాటు చేసి విస్తృఎతంగా పర్యటించాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు.

## బిజెపి నేత డాక్టర్ నరేష్ను పరామర్శించిన ఎంపీ ఈటల



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ నరేష్ కొరదాల ను మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పరామర్శించారు. ఇటీవల డాక్టర్ నరేష్ కొరదాల మాతృఎమూర్తి కొరదాల వుల్లమ్మ మరణించారు. దీంతో ఎంపీ ఈటల రాజేందర్ కూకట్ పల్లి లోని డాక్టర్ నరేష్ కొరదాల ఇంటికి చేరుకుని వుల్లమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీ ఈటెల రాజేందర్ హిందు వాహిని తెలంగాణ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ యాదిరెడ్డి, ఏబీవీపీ స్టేట్ ప్రెసిడెంట్ జానారెడ్డి, ఏబీవీపీ ప్రముఖ్ ప్రొఫెసర్ రామకృఎష్ణ, స్థానిక బిజెపి నాయకులు తదితరులు డాక్టర్ కొరదాలను పరామర్శించారు. ఎంపీ ఈటల రాజేందర్ సంతాపాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏ. గోపాలరావు, దుర్గా ప్రసాద్, చారి, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

editpage@suryaa.com

2025 ఫిబ్రవరి 10న తమిళ పత్రిక 'వికటన్' ప్రచురించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కార్టూన్ వివాదాస్పదమైంది. ఈ కార్టూన్‌లో మోదీ చేతులకు సంకెళ్లు వేసి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమక్షంలో దాదాపుగా సాగిలపడినట్లే చూపించారు. ఇది మోదీ అమెరికా పర్యటనపై వ్యంగ్యంగా రూపొందించబడింది. ఈ కార్టూన్ ప్రచురణకు స్పందనగా, కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖ 'వికటన్' వెబ్సైటు బ్లాక్ చేసింది. ఈ చర్య మీడియా స్వేచ్ఛపై ప్రశ్నలు లేవనెత్తింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(%ఞ%) ప్రకారం, భావప్రకటన స్వేచ్ఛ ప్రతి పౌరుడికి హక్కు. అయితే, ఈ స్వేచ్ఛపై హేతుబద్ధమైన పరిమితులు విధించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా కూడా ఇలాంటి ఘటనలు ఉన్నాయి. ఉదాహరణకు, ఫ్రాన్స్ 'షార్లీ హెబ్డో' పత్రిక మహమ్మద్ ప్రవక్తపై కార్టూన్లు ప్రచురించడంతో తీవ్ర వివాదం నెలకొంది. ఇది స్వేచ్ఛా భావనపై ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. అమెరికాలో 'ది న్యూ యార్కర్' పత్రిక ఒబామా దంపతులపై కార్టూన్ ప్రచురించడంతో వివాదం ఏర్పడింది. అయితే, ఈ సందర్భాల్లో పత్రికలు తమ స్వేచ్ఛను కాపాడుకున్నాయి. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడే భారతదేశంలో మీడియా స్వేచ్ఛ నిజంగా ఉందా? లేకపోతే ప్రభుత్వ నియంత్రణ వల్ల మీడియా నిష్పక్షపాతంగా పని చేసే సామకూలత నేటి మీడియాకు ఉండటం లేదా?అసలు భారతదేశంలో జర్నలిస్టుల భద్రత పట్ల ప్రభుత్వ వైఖరి ఎలా ఉంది ? అన్న ప్రశ్నలు తలెత్తుతాయి.

మీడియా స్వేచ్ఛ అనేది ఏ ప్రభుత్వం, రాజకీయ పార్టీ లేదా ఇతర ఒత్తిడి లేదా ప్రభావం లేకుండా వార్తలు, అభిప్రాయాలు, విశ్లేషణలను ప్రజలకు అందించే హక్కు. ఇది సాంవిధానిక హక్కుగా భారత రాజ్యాంగంలోని 19(1)(%ఞ%) ప్రకారం భావప్రకటన స్వేచ్ఛ కింద వస్తుంది. అయితే, 19(2) ప్రకారం కొన్ని పరిమితులు కూడా ఉన్నాయి, అంటే జాతీయ భద్రత, ప్రజా శాంతి భంగం, విద్వేష ప్రచారం, అసత్య సమాచారం వ్యాప్తి లాంటి విషయాల్లో

## పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లా ?

ప్రభుత్వం నియంత్రణ విధించవచ్చు. ప్రతి సంవత్సరం "ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్" అనే ర్యాంకింగ్స్ను "రిపోర్టర్స్ విత్అవుట్ బోర్డర్స్" (%ఞజూశీతీ్‌వతీం వీఱ్‌ష్‌శీబ్‌ దీశీతీ్‌వతీం%) అంతర్జాతీయ సంస్థ విడుదల చేస్తుంది. 2022లో భారతదేశం 150వ స్థానంలోనూ, 2023లో భారతదేశం 161వ స్థానంలోనూ ఉంది. 2024 లో కూడా ఈ స్థానం ఇంకా పడిపోతుందే తప్ప ఆశాజనకంగా ఏమి లేనట్టే మీడియా వాతావరణం ఉంది. ఈ నివేదిక వివరాలే భారతదేశం ప్రపంచంలో మీడియా స్వేచ్ఛ తక్కువగా ఉన్న దేశాల్లో ఒకటిగా మారుతోందా? అనే అనుమానాన్ని బలపరుస్తుంది కూడా జర్నలిస్టులు ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే, వారిపై కేసులు బనాయిస్తున్నారా? ఐటీ దాడులు, రాజద్రోహ చట్టాలు జర్నలిస్టులను అణచివేయడానికి ఉపయోగిస్తున్నారా?అనే కోణంలో కూడా పాత్రికేయ విధానాలు గట్టిగానే ప్రశ్నించిన సందర్భాలు ఉన్నాయి.

భారతదేశంలో ఎమర్జెన్సీ విధించినప్పటి నుండి నేటి వరకు మీడియా స్వేచ్ఛ దిగజారిపోతూనే ఉంది. 1975–77 మధ్య జరిగిన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) సమయంలో పత్రికా స్వేచ్ఛపై కఠిన నియంత్రణలు విధించబడ్డాయి. 1980 నాటికి, ఈ పరిస్థితి ముగిసింది, కానీ పత్రికా స్వేచ్ఛపై ప్రభావం మాత్రం ముగియలేదు. 1991లో ఆర్థిక సంస్కరణలతో, భారతదేశంలో మీడియా రంగం విస్తరించింది.ప్రైవేటీకరణ వల్ల ప్రైవేట్ టెలివిజన్ చానెల్స్, ఎఫ్.ఎం రేడియోలు ప్రారంభమయ్యాయి.వివిధ మీడియా సంస్థల మధ్య స్పర్థ పెరిగింది, ఇది సమాచార ప్రాప్తిని విస్తరించింది.2000-2010 వరకు డిజిటల్ యుగం నడిచింది. ఇంటర్నెట్ ప్రాచుర్యంతో, పత్రికా స్వేచ్ఛ కొత్త దశలోకి ప్రవేశించింది. ఆన్లైన్ మీడియా ద్వారా వార్తా పత్రికలు, పత్రికలు ఆన్లైన్లో అందుబాటులోకి వచ్చాయి.సోషల్ మీడియా వల్ల ఫేస్బుక్, ట్విట్టర్ వంటి ప్లాట్ఫారాలు ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం ప్రారంభించారు. 2010-20 మధ్య పత్రికా స్వేచ్ఛ పై మరలా నియంత్రణ పెరిగింది. జర్నలిస్టులు ప్రభుత్వ విధానాలను విమర్శించినప్పుడు, రాజద్రోహం చట్టలను ఉపయోగించి కేసులు నమోదు చేయడం ఈ కాలంలో పెరుగుతోంది. . 2017లో గౌరీ లంకేష్ హత్య.. కేరళకు చెందిన జర్నలిస్టు సిద్దిక్ కప్పన్ ఉత్తర ప్రదేశ్లో హాత్రాస్ ఘటనను కవర్ చేయడానికి వెళ్లడంతో, చట్టబద్ధ కార్యకలాపాల నివారణ చట్టం కింద అరెస్ట్ చేయబడటం కూడా జర్నలిస్టుల భద్రత పై ప్రశ్నలు లేవనెత్తేలా చేశాయి. ప్రధాని మోదీపై డాక్యుమెంటరీ విడుదల చేసిన తర్వాత బిబిసి ఇండియా కార్యాలయాలపై ఐటీ దాడులు జరిగాయి. రాజద్రోహం చట్టం మాత్రమే కాకుండా,చట్టబద్ధ కార్యకలాపాల నివారణ చట్టం , ఐటీ చట్టాలు వంటి ఇతర చట్టాలను కూడా జర్నలిస్టులపై ప్రయోగించడం జరుగుతోంది. భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి)లోని సెక్షన్ 124ఎ ప్రకారం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్వేషం లేదా అసంతృప్తి ప్రేరేపించే చర్యలను రాజద్రోహం (సెడిషన్ )గా పరిగణిస్తారు. ఇది నాన్-బెయిలబుల్, కాగ్నిజబుల్ నేరంగా గుర్తించబడిన నేరం, దీనికి మూడేళ్ల జైలు శిక్ష నుండి జీవిత ఖైదు వరకు శిక్ష విధించవచ్చు. ఇది ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే స్వరాలను అణచివేయడంలో చట్టాల దుర్వినియోగం జరుగుతోందా? అనే అనుమానాలను రేకెత్తిస్తోంది.

ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే స్వరాలను అణచివేయడానికి చట్టాలను దుర్వినియోగం చేయడం అనేది భావప్రకటన స్వేచ్ఛ, మీడియా స్వేచ్ఛ వంటి ప్రాథమిక హక్కులను హరించడమే. ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. రాజద్రోహం చట్టాన్ని పునసమీక్షించాలని అనేక పలువురు న్యాయ నిపుణులు, సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. ఈ చట్టం భావప్రకటన స్వేచ్ఛను హరించడంలో ఉపయోగపడుతున్నందున, దాని అవసరాన్ని పునసమీక్షించాలి. సుప్రీంకోర్టు కూడా రాజద్రోహం చట్టాన్ని పునసమీక్షించాలి అని సూచించింది.

జర్నలిస్టుల భద్రత, స్వేచ్ఛ కోసం ప్రత్యేక చట్టం అవసరం. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విషయాన్ని పలుమార్లు ప్రస్తావించింది. ఇది జర్నలిస్టులను అన్యాయ అరెస్టులు, బెదిరింపులు, హింసాత్మక దాడుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం జర్నలిస్టుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. భావప్రకటన స్వేచ్ఛను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలి.

భారతదేశంలో మీడియా పూర్తిగా స్వేచ్ఛగా ఉందని చెప్పడం కష్టం. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం మీడియాపై ఒత్తిడి పెంచుతోందనే ఆరోపణలు వస్తున్నాయి.అదే సమయంలో, మీడియా స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి. కొన్ని మీడియా సంస్థలు తప్పుడు వార్తలు, అభిప్రాయాలను ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. ప్రభుత్వం మీడియాను నియంత్రించకూడదు, కానీ అసత్య ప్రచారాన్ని అరికట్టాలి.మీడియా పూర్తిగా స్వేచ్ఛగా ఉండాలి, కానీ బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలి. ఈ సమతుల్యత సాధించినప్పుడు మాత్రమే భారత ప్రజాస్వామ్య వ్యవస్థ నిజమైన ప్రజా ప్రభుత్వంగా కొనసాగగలదు.

ఇప్పుడున్న పరిస్థితుల్లో కొన్ని చర్యలు తీసుకోవడం వల్ల పత్రికా స్వేచ్ఛ కొంతమేరకు అయినా రక్షించబడే అవకాశం ఉంటుంది.అందులో ఒకటి స్వతంత్ర మీడియా సంస్థలను ప్రోత్సహించడం. ముఖ్యంగా ప్రభుత్వ ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు మీడియా హౌస్లు ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలి.జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం రావాలి. జర్నలిస్టులపై దాడులు, అరెస్టులు నియంత్రించేందుకు ఈ చట్టం ప్రస్తుత పరిస్థితుల్లో అనివార్యం. ఫేక్ న్యూస్ను అరికట్టాలి కానీ భావప్రకటన స్వేచ్ఛను అణిచివేయకూడదు . ఇందులో భాగంగా ప్రభుత్వం ఫేక్ న్యూస్ కట్టడికి మార్గదర్శకాలు తీసుకురావాలి. ప్రభుత్వ నియంత్రణ తగ్గాలి అంటే మీడియా సంస్థలపై పన్ను దాడులు, లైసెన్స్ రద్దులు వంటి చర్యలు తగ్గాలి. సోషల్ మీడియా నిబంధనల్లో పారదర్శకత రావాలి టీ ప్రభుత్వ నియంత్రణ పేరుతో అభివ్యక్తి స్వేచ్ఛను అణిచివేయకూడదు.

ఏదేమైనా స్వతంత్ర యూట్యూబ్ ఛానల్స్ ద్వారా కూడా జర్నలిస్టులు దేశ రాజకీయ చిత్రపటాన్ని మారుస్తున్న సందర్భం కనిపిస్తున్నప్పటికీ అంతే గట్టిగా జర్నలిస్ట్ ల స్వరాలు అణచివేయబడుతున్న ఇంకో అవస్తగా కూడా వినిపిస్తూ ఉండటం విచారించాల్సిన విషయమే. ఇప్పుడు మోడి కార్టూన్ ఈ విషయాన్ని గురించి గట్టిగా ప్రశ్నించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది.

# తమిళనాడు బాటను తెలుగు రాష్ట్రాలు అనుసరిస్తాయా?



- హిందీ వల్ల దాదాపు పాతిక భాషలు మనుగడలో లేకుండా పోయాయని ఆందోళన
- ఇప్పటికే తమిళనాట హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని నడుపుతున్న తంబీలు
- వారితో గళం కలిపిన తమిళనాడు సిఎం స్టాలిన్
- గత కొంత బలంగానే మాతృభాష స్వరం వినిపిస్తున్న కర్ణాటక
- తెలుగు భాష అస్థిత్వాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నించాల్సిందే

తేజస్వి
హైదరాబాద్

ఇప్పుడు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు దేశమంతటా వివాదం రేపుతున్నాయి. ఉత్తర భారతంలో దాదాపు పాతిక భాషలు హిందీ వల్ల మనుగడలో లేకుండా పోయాయని, ఇప్పుడు హిందీ రాష్ట్రాలుగా కనిపిస్తున్న ఉత్తరప్రదేశ్, బీహార్ ల స్థానిక భాషలు కూడా గతంలో కలిసిపోయాయనిబీ తమిళనాడులో అలాంటి పరిస్థితి సంభవించకూడదనేతానూ పోరాటం చేస్తున్నాననిబీ త్రి భాషా సిద్ధాంతం పేరుతో భాషా,సంస్కృతిపై దాడి జరుగుతుం దనిబీ అన్నారు స్టాలిన్. అయితే ఎప్పటినుండో తమిళనాడులో హిందీ వ్యతిరేఖ ఉద్యమం జరుగుతూనే ఉంది. కర్ణాటక లో కూడా కొంత బలంగానే మాతృభాష స్వరం వినిపించింది. కానీ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఎప్పుడూ హిందీ వ్యతిరేకత లేదు,రాలేదు ఇప్పటివరకు కూడా. కాని ఇక ముందు అయినా తమిళనాడు బాటలో తెలుగు రాష్ట్రాలు నడిచే అవకాశం ఉందా? లేదా?

హిందీకి దక్షిణ భారతదేశంలో ఎలా బీజం పడిందో, తర్వాత అది ఎలా విస్తరించిందో ఇప్పుడు చూద్దాము. హిందీ భాష దక్షిణ భారతదేశంలో ప్రాచుర్యం పొందటానికి మొఘల్ సామ్రాజ్యం ఒక ముఖ్యమైన కారణం. 16వ శతాబ్దంలో మొఘల్ సామ్రాజ్యం విస్తరిం చినప్పుడు, వారి పరిపాలనా భాషగా ప్రధానంగా పార్సీ కొనసాగింది. అయితే, మౌఖిక భాషగా హిందీ మరియు ఉర్దూ అభివృద్ధి చెందాయి.1687లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ గోల్కొండను జయించిన తర్వాత, హైదరాబాద్ ప్రాంతంలో హిందీ, ఉర్దూ ప్రభా వం పెరిగింది. అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో హిందీకి పెద్దగా ప్రాముఖ్యత రాలేదు. అక్కడ తెలుగు భాషనే అధికార భాషగా కొనసాగించారు. 1724 నుండి 1948 వరకు హైదరాబాద్ నిజాం పాలన సాగింది. నిజాం రాజులు ప్రధానంగా ఉర్దూను పరిపాలనా భాషగా ఉపయోగించారు. అయినప్పటికీ, హిందీ మాట్లాడే వలసవాదులు, వ్యాపారస్తులు ఎక్కువమంది హైదరాబాద్ కు వచ్చి స్థిరపడ్డారు. దీని ద్వారా హిందీ, ఉర్దూ భాషలు కొంతమేర ప్రచారం పొందాయి. నిజాం పాలనలో విద్యా వ్యవస్థలో తెలుగు, మరాఠీ, కన్నడ భాషలతో పాటు ఉర్దూ ప్రాధాన్యత పొందింది. హిందీ చాలా తక్కువ స్థాయిలోనే ఉండేది.

బ్రిటిష్ పాలనలో భారతదేశంలో హిందీ అభివృద్ధి చెందింది, ముఖ్యంగా ఉత్తరభారతంలో. కానీ దక్షిణ భారతదేశం ఎక్కువగా స్థానిక భాషలకే పట్టం కట్టింది. బ్రిటిష్ వారు మద్రాస్ ప్రెసిడెన్సీలో ఇంగ్లీష్, తమిళ, తెలుగు భాషలను ప్రాధాన్యం ఇచ్చారు. హిందీకి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు.1877లో భాషా విధానాల్లో మార్పులు చేసినా, తెలుగు ప్రాంతాల్లో హిందీ ప్రాముఖ్యత ఎక్కువగా లేదు. కానీ కొన్ని ప్రాంతాల్లో వ్యాపారం, వలసల ద్వారా హిందీ నెమ్మదిగా ప్రాచుర్యం పొందింది.

భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో, మహాత్మా గాంధీ హిందీ భాషను దేశవ్యాప్తంగా ఉమ్మడి భాషగా అభివృద్ధి చేయాలని కోరారు. హిందీని భారతదేశం యొక్క జాతీయ భాషగా చేయాలనే భావన అందులో భాగం. దానికి అనుగుణంగా, దక్షిణ భారతదేశంలో కూడా హిందీ ప్రచార ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.1920ల్లో భాషా ప్రచార సంస్థలు ఏర్పడ్డాయి. 1930ల్లో హిందీ ప్రచార సభలు ఏర్పడి, దక్షిణ భారతదేశంలో హిందీ విద్య అందించడానికి చర్యలు తీసుకున్నారు.

భారత స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, 1950లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. హిందీని అధికార భాషగా ప్రాముఖ్యం కల్పించగా, తెలుగు సహా అనేక భాషలకు అధికార భాష హోదా ఇచ్చారు.తెలుగు రాష్ట్రాల్లో హిందీ విధానంపై ప్రత్యేకమైన వ్యతిరేకత ఉండలేదు. ఈ సమయంలో తెలుగు ప్రజలు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా రంగంలో అవకాశాల కోసం హిందీ నేర్చుకోవడం ప్రారంభించారు.1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డ తరువాత, 1956లో తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలను కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో తెలుగు భాషా చైతన్యం పెరిగింది. అయితే, హిందీ భాష విద్యా వ్యవస్థలో కూడా కొనసాగింది. ప్రభుత్వ పాఠశాలల్లో హిందీను ద్వితీయ భాషగా ప్రవేశపెట్టారు.హిందీ విద్య కోసం "దక్షిణ భారత హిందీ ప్రచార సభ" స్థాపించబడింది.ప్రభుత్వ ఉద్యోగాల్లో హిందీ తెలుసుకోవడం అవసరమయ్యింది.హైదరాబాద్ నగరంలో హిందీ ప్రభావం ఉర్దూ కారణంగా పెరిగింది. హైదరాబాద్ లో ఉత్తర భారత వలసదారులు ఎక్కువగా స్థిరపడ్డారు.ఉర్దూ మాట్లాడే జనాభా అధికంగా ఉండటంతో, హిందీ కూడా ప్రాచుర్యం పొందింది.బాలీవుడ్ సినిమాలు, హిందీ టెలివిజన్ చానళ్ల ద్వారా హిందీ ప్రజాదరణ పెరిగింది.

ప్రస్తుతం హిందీ భాష తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఉద్యోగ అవకాశాలు మీడియా, సినిమా ప్రభావం, మీడియా, సినిమా ప్రభావం, హిందీని ప్రచారం చేసే చర్యలు వల్ల ప్రాముఖ్యత పొందుతోంది. తెలుగు రాష్ట్రాల్లో హిందీ భాష ప్రవేశం మొఘల్, నిజాం పాలనల కాలంలో ప్రారంభమై, బ్రిటిష్ కాలంలో పరిమిత స్థాయిలో కొనసాగి, స్వాతంత్ర్యం తర్వాత విద్యా వ్యవస్థలోకి ప్రవేశించింది. ప్రస్తుతం, హిందీ భాష ఉద్యోగాలు, మీడియా, వాణి జ్యం కారణంగా ఉపయోగం పెరుగుతోంది. కానీ తమిళనాడుతో పోలిస్తే, తెలుగు రాష్ట్రాల్లో హిందీ వ్యతిరేకత తక్కువగా ఉండటానికి చారిత్రక, రాజకీయ, సాంస్కృతిక కారణాలున్నాయి.

తమిళనాడులో ద్రవిడ పార్టీలు భాషా రాజకీయం చేయడం సాధా రణం. తమిళం పరిరక్షణ కోసం హిందీని తీవ్రంగా వ్యతిరేకించాయి. కానీ, తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి భాషా ఉద్యమాలు పెద్దగా జరగలేదు.1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడే తెలుగు భాషకే పెద్ద ప్రాధాన్యం ఇచ్చారు.1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుతో భాషా ఉద్యమం ముగిసిపోయింది.తెలుగుదేశం పార్టీ 1980ల్లో తెలుగుదనం గురించి మాట్లాడినప్పటికీ, అది భాషా వ్యతిరేకతకన్నా, ప్రాంతీయ గౌరవం పెంచే విధంగా మాత్రమే ఉండింది.

తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా తెలుగుదేశం పార్టీ , వైఎస్సార్ కాంగ్రెస్ , భారతీయ జనతా పార్టీ , కాంగ్రెస్ లాంటి పార్టీలే అధిక ప్రాబల్యం కలిగి ఉన్నాయి. ఇవి హిందీ వ్యతిరేకతను ప్రధాన రాజకీయ అంశంగా ఎప్పుడూ మలచుకోలేదు.తెలుగుదేశం పార్టీ భాషా కన్నా అభివృద్ధి, తెలుగువారి గౌరవం వంటి అంశాలపై ఎక్కువ దృష్టి పెట్టింది.వైఎస్సార్ కాంగ్రెస్ (%ఙూ=జూ%) ప్రధానంగా సంక్షేమ విధానాలను నడిపించడంపైనే దృష్టి పెట్టింది.కాంగ్రెస్ హిందీని ప్రోత్సహించినప్పటికీ, దక్షిణ భారత రాష్ట్రాల్లో భాషా వ్యతిరేకతను ప్రోత్సహించలేదు. బిజెపి హిందీని దేశవ్యాప్తంగా ప్రోత్సహించే ప్రయత్నాలు చేస్తోంది. అయితే, తెలుగు రాష్ట్రాల్లో వారికి భారీగా వ్యతిరేకత ఎదురుకాకుండా ఉండటానికి ప్రత్యేక కారణాలున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీలు హిందీ వ్యతిరేకతను ప్రధాన రాజకీయ అజెండాగా తీసుకోలేదు.తమిళనాడు లాగా 'మద్రాస్ రాష్ట్రం' ఆధిపత్యం నుంచి బయటపడాలని తెలుగువారు భావించ లేదు.భాషా పరంగా స్వాతంత్ర్య పోరాటం చేసి గెలిచిన అనుభవం తెలుగు ప్రజలకు పెద్దగా లేదు.హిందీ వ్యతిరేకత కన్నా, తమ ప్రాంతీయ భాష ప్రాముఖ్యత పెరగడంపైనే దృష్టి పెట్టారు.కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల్లో హిందీ అనుసంధానం పెంచడం వల్ల, హిందీ నేర్చుకోవడం ఉద్యోగార్థులకు లాభంగా మారింది.ప్రభుత్వ పరీక్షలు (యుపి ఎస్ ఎస్ , ఎస్ ఎస్ సి , బ్యాంకింగ్) వంటివి ఎక్కువగా హిందీ లోనూ అందుబాటులో ఉండటంతో, విద్యార్థులు హిందీ వైపుకే మొగ్గుచూపారు.

తెలుగు రాష్ట్రాల్లో ఉద్యోగాలు, వలసలు, వ్యాపార అవకాశాలు ఎక్కువగా హిందీతో ముడిపడటం వల్ల దీనికి వ్యతిరేకత తక్కువగా ఉంది. తెలుగులో బీజేపీకి పూర్తి స్థాయిలో వ్యతిరేకత లేదు, అందువల్ల హిందీని వ్యతిరేకించాల్సిన అవసరం పార్టీలు అనుకోవట్లేదు. కేంద్ర ప్రభుత్వ విధానాలు తెలుగు రాష్ట్రాల్లో నెమ్మదిగా హిందీ ప్రాధాన్యతను పెంచుతున్నా, తమిళనాడు లాగా ఘాటైన వ్యతిరేకత కలిగించలేదు. తెలుగు ప్రజలు అభివృద్ధి, పథకాలు, ఉపాధిపై దృష్టి పెడతారు. హిందీ వ్యతిరేకత ప్రధాన సమస్యగా కనిపించదు.హైదరాబాద్ నగరం భాషా పరంగా మిక్స్ అయిన నగరం. ఇక్కడ తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ మాట్లాడే జనాభా ఎక్కువ.హిందీ మాట్లాడే వలసదారులు, వ్యాపారులు ఇక్కడ స్థిరపడి ఉండటంతో, హిందీ వ్యతిరేకత తగ్గిపోయింది.నిజాం పాలనలో ఉర్దూ ప్రాబల్యం ఉండటం వల్ల, హిందీకి కూడా కొంతమేర స్వీకారత వచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో హిందీ సినిమాలు, సీరియళ్లు, టెలివిజన్ చానెల్స్ విపరీతంగా ప్రజాదరణ పొందాయి. బాలీవుడ్ సినిమాలు తెలుగులో కూడా పెద్ద మార్కెట్ సంపాదించుకున్నాయి. హిందీ గీతాలు, సోషల్ మీడియాలో హిందీ కంటెంట్ ఎక్కువగా వాడటంతో, హిందీ వ్యతిరేకత బలపడలేదు. ప్రస్తుతం హిందీ వ్యతిరేకత తెలుగు రాష్ట్రాల్లో పెద్దగా లేకపోయినా, భవిష్యత్తులో కొన్ని మార్పులు సంభవించవచ్చు. తెలుగు మాధ్యమంలో విద్యను మరింత బలోపేతం చేయాలి. తమిళనాడు లాగా భాషాపై గౌరవం పెంచే విధానాలు తీసుకోవాలి. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక భాషను పదికి తెచ్చేలా చట్టాలు చేయాలి.తెలుగు రాష్ట్రాల్లో హిందీ వ్యతిరేకత తక్కువగా ఉండటానికి రాజకీయ పార్టీల విధానాలు, ఉపాధి అవకాశాలు, భాషా మిశ్రమం, హిందీ మీడియా ప్రభావం వంటి అనేక కారణాలున్నాయి. తమిళనాడులో లాగా రాజకీయ పార్టీలు భాషా జాతీయతను ప్రధాన సమస్యగా చూడకపోవడం తెలుగు రాష్ట్రాల్లో హిందీకి వ్యతిరేకత తగ్గిపోయే ప్రధాన కారణం.

ఇది భవిష్యత్తులో మారుతుందా? అనే ప్రశ్నకు సమాధానం తెలుగు రాష్ట్రాల రాజకీయ నిర్ణయాలపై ఎక్కువశాతం ఆధారపడి ఉంటుందన్నది కాదనలేని సత్యం. తమిళనాడు బాటలో భవిష్యత్తులో అయినా తెలుగు రాష్ట్రాలు నడుస్తాయో లేదో వేచి చూడాల్సిందే.

# కాంగ్రెస్‌లో మేధావులకు చోటు లేదని మరోమారు రుజువు

- మాటల మాంత్రికుడు శశిథరూర్ ని వెనక్కి నెట్టిన తీరు
- డూడూ బసవన్నలే మాకు కావాలని అధిష్ఠానం సంకేతాలు
- మాటలకు వక్రీకరణ జరిగిందని థరూర్ ఎంత చెప్పినా వినని తీరు
- ఢిల్లీ పెద్దల నిర్ణయాలతో ఇప్పటికే ఆ పార్టీలో ఊహించని నష్టం
- 2026 కేరళ ఎన్నికలపైనా ప్రభావం చూపనున్న థరూర్ వివాదం

-డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.
9849328496



శశి థరూర్ మాటలతోనే గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తిసాహిత్యం లోనూ, రాజకీయాల్లోనూ. అయితే, ఆయన వాక్చాతుర్యం అభిమా నాన్ని సంపాదించడంతోపాటు వివాదాలకు కూడా కారణమైంది. ఐక్యరాజ్యసమితిలో ప్రతిష్టాత్మక పదవులను అలంకరించిన ఆయన, నాలుగు సార్లు లోక్సభకు ఎన్నికయ్యారు. అయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా కేరళలోని నాయకత్వంతో ఆయన సంబంధాలు నిరంతరం ఉద్రిక్తంగానే ఉన్నాయి.తాజా వివాదం ఒక పత్రిక ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలతో చెలరేగింది. కేరళ కాంగ్రెస్లో నాయకత్వ లేమిని సూచిస్తూ, తన సేవలు పార్టీకి అవసరం లేకపోతే ఇతర మార్గాలను (పుస్తక రచన, ప్రసంగాలు) అన్వేషించాల్సి వస్తుందేమోనని వ్యాఖ్యానించినట్లు పేర్కొనబడింది. అయితే, తన మాటలకు వక్రీకరణ జరిగిందని థరూర్ తరువాత వివరణ ఇచ్చినప్పటికీ, జరగవలసిన నష్టం అప్పటికే జరుగిపోయింది. గతంలోనూ కేరళ రాష్ట్ర నాయకత్వంతో తలెత్తిన వివాదాల నేపథ్యం ఉండటంతో, 2026 అసెంబ్లీ ఎన్నికల కు ముందు ఆయన నాయకత్వం చేపట్టే యత్నంగా దీనిని భావించారు.

ఇది ఒక్కటే కాదు. ఇటీవల ఆయన కేరళలో స్టార్టప్ రంగం విస్తృ తంగా అభివృద్ధి చెందుతున్నదని, ఎంఎస్ఎంఈల (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు) స్థాపనలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రశంసనీయమని వ్యాఖ్యానించారు. ఇది ఎల్డీఎఫ్ (లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్) ప్రభుత్వం పెట్టుబడిదారులను ఆకర్షించడానికి నిర్వహించిన "ఇన్వెస్ట్ కేరళ గ్లోబల్ సమిట్"కు ముందు రావడంతో, ఆ ప్రభుత్వానికి అనుకూలంగా మారింది. కాంగ్రెస్ నేతలు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్టీకి అనుకూలమైన "వీక్షణం" పత్రిక ఆయన వ్యాఖ్యలపై వ్యతిరేకంగా సంపాదకీయాన్ని ప్రచురించింది. చివరికి థరూర్, రాహుల్ గాంధీతో భేటీ అయిన తర్వాతే వివాదం సద్దుమణిగింది.థరూర్ 2009లో రాజకీయాల్లోకి అడుగుపెట్టినప్పటి నుంచి "బయటి వ్యక్తి" అనే ముద్ర వదలలేదు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు, సాహిత్య నైపుణ్యం ఉన్నప్పటికీ, కాంగ్రెస్ నేతల నుంచి పూర్తి అంగీకారం పొందలేదు. తిరువనంతపురం లోక్సభ స్థానాన్ని నాలుగు సార్లు గెలుచుకున్నప్పటికీ, 2024లో కేవలం 16,077 ఓట్ల తేడాతో మాత్రమే విజయం సాధించారు. బీజేపీ నుంచి పెరుగుతున్న పోటీతోపాటు, నియోజకవర్గంలో ఆయన అప్రమత్తత తగ్గిందనే విమర్శలు కూడా ఉన్నాయి.థరూర్ రాజకీయ ఆశయాలు ఎప్పటి నుంచో స్పష్టంగానే ఉన్నాయి. పార్టీ అంతర్గత సంస్కరణల కోసం జీ-23 (23 మంది కాంగ్రెస్ నేతల బృందం) లో కీలక భూమిక పోషించిన ఆయన, 2022లో పార్టీ అధ్యక్ష పదవికి పోటీచేసి ఓడిపోయారు. ఇప్పుడు కేరళలో ఆయన ప్రవర్తన జాతీయ స్థాయిలో గతంలో చేసిన రాజకీయ వ్యూహాలకు సారూప్యంగా కనిపిస్తోంది. రెండుసార్లు అధికారాన్ని కోల్పోయిన కాంగ్రెస్, తిరిగి కేరళలో గెలిచేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో, థరూర్ వైఖరి నాయకత్వానికి సవాలు విసురుతున్నట్లుగా కనబడుతోంది.

ఆయన మంచి వక్త, ఆలోచనాపరుడుగా గుర్తింపు పొందినప్పటికీ, పార్టీలో మాత్రం విభేదాలకు కారణమవుతున్నారు. పార్టీలో అనేక మందితో ఆయన విభేదించటం వల్ల, రాష్ట్ర నాయకత్వం ఆయనను అనుకూలంగా స్వీకరించే అవకాశాలు తక్కువే. కేరళ రాజకీయాల్లో ప్రధాన నేతగా అవతరించాలంటే, ఆయనకు చాలా అవరోధాలను దాటుకోవాల్సి ఉంటుంది.థరూర్ రాజకీయ ప్రయాణం పూర్తిగా అతని స్వభావాన్ని ప్రతిబింబిస్తోందిఆలోచనాపరుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలి అయినప్పటికీ, గడ్డికీలి రాజకీయాల నుంచి దూరంగా ఉన్న వ్యక్తిగా. కాంగ్రెస్లో ఉంటూనే, అధినాయకత్వానికి వ్యతిరేకంగా విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేయడం వల్ల ఆయన ఒంటరిపడ్డారు. ఇప్పుడు కేరళ రాజకీయాల్లో మరింత ప్రభావశీలంగా మారాలన్న ఆయన లక్ష్యం నెరవేరుతుందా? లేక పార్టీలోని అంతర్గత వ్యతిరేకత కారణంగా మరింత ఒంటరౌతారా? ఈ ప్రశ్నలకు సమాధానం త్వరలోనే తెలుస్తుంది.

# పగటి వేషగాళ్ళను తలపిస్తున్న అంకెల గారడీ బడ్జెట్

అంతన్నాడింతన్నాడే..గంగరాజు..ముంతమామిడి పండన్నాడే గంగరాజు..హస్కన్నాడు..బుస్కన్నాడే.. గంగరాజునన్నొగ్గీసెల్పోనాడే.. గంగరాజు... కూటమికి ఓటేసిన వారు పాడుకోవాల్సిన పరిస్థితి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెటు పాండవులు నలుగురు అని మూడు చూపించి రెండు రాసి ఒకటి కొట్టేసినట్లు ఉంది. ఊహకందని లెక్కలు, విపరీతమైన ఖర్చులు, అంచనాలకు మించిన అప్పులు. సంక్షేమం, అభివృద్ధి సమతూకం కాదని కేవలం అంకెల గారడీ అని భ్రమలు తొలగించింది. 33,185 కోట్లు రెవెన్యూ లోటు, 79,926 కోట్లు ద్రవ్యలోటు ఇలా అయితే అభివృద్ధి సాధ్యం కాదు. గత ప్రభుత్వం 4 లక్షల 21 వేలా 201 కోట్లు అప్పు చేసిందని ప్రభుత్వం ప్రకటించింది. కూటమి సర్కార్ 7 లక్షల కోట్ల రూపాయలు పైగా అప్పు చేసినట్లు అంచనా వేశారు. 3 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ నిర్వహణ ఎలా సాధ్యం అవుతుందో దేవుడికే తెలియాలి. ఇంత లోటును ఎలా పూడుస్తారు, ? ప్రజలపై మోపడం తప్ప పరిష్కారం లేదు. సంపద సృష్టిస్తాం, పేదలకు పంచుతాం, మీకు 15000 వేలు మీకు 15000 వేలు అని ఇంటింటికి తిరిగి ఇప్పుడు రోడ్ మ్యాప్ వేస్తున్నాం వచ్చే సంవత్సరం ఇస్తాం, మా దగ్గర డేటా లేదు, లబ్ధిదారుల ఎంపిక సరిగా లేదు, అన్నదాత సుఖీభవకు ఎంఎల్సి కోడ్ అడ్డుంది, మహిళలకు ఉచిత బస్సు , మహాశక్తి పేరుతో ప్రతినెలా మహిళలకు 1500 రూపాయలు ఇస్తామన్నారు , తల్లికి వందనం కు రెండు సంవత్సరాలకు 25 వేల కోట్లు అవుతుంది బడ్జెట్ లో 9,400 కోట్లు కేటాయించారు, నిరుద్యోగ భృతి 3000 లేదు, జాబ్ క్యాలండర్ లేదు, యాభై ఏళ్ళు దాటిన బీసీలకు పెన్షన్ పథకం చంద్రన్న భీమా పథకం మరిచిపోయారు, ఆటో టాక్సీ లారీ డ్రైవర్లకు ఏటా 15,000 మరచిపోయారు , కాపు సంక్షేమానికి 15 వేల కోట్లు ఎప్పుడిస్తారు, ఉచిత గ్యాస్, నోటికి అడ్డు అదుపు లేకుండా బటన్ నొక్కడం అందరి చేత అవుతుంది అని పరాచకాలాడి అభాసుపాలయ్యారు. పైగా మోడీని స్ఫూర్తిగా తీసుకొని బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన మోడీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోతారా? ఉచితాలు అనుచితం అని మొత్తానికి సున్నం పెట్టే విధంగా ఉంది. వివిధ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్లో నిధుల కేటాయిపులు ఘనంగా చూపించినా, సవరించిన అంచనాల్లో భారీ స్థాయిలో కోతలు



వేస్తున్న విషయం బడ్జెట్ను పరిశీలిస్తే స్పష్టమవుతోంది. సాంఘిక సంక్షేమానికి ప్రస్తుత బడ్జెట్లో రూ.10,909.10 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. గత బడ్జెట్లో రూ.10,400.84 కోట్లు కేటాయించగా సవరించిన అంచనాల్లో ఆ మొత్తాన్ని రూ.7,844.49 కోట్లకు తగ్గించింది. ఎస్సిలకు ఉచిత విద్యుత్ సరఫరాకు గత బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయిస్తే సవరించిన అంచనాల్లో పూర్తిగా కోత వేశారు. ప్రస్తుత బడ్జెట్లోను రూ.300 కోట్లు కేటాయించారు. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ల కోసం గత బడ్జెట్లో కేటాయించిన రూ.42.95 కోట్ల మొత్తాన్ని సవరించిన అంచనాల్లో కోత పడింది. . పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్లకు గత బడ్జెట్లో రూ.200 కోట్లు కేటాయించగా సవరించిన అంచనాల్లో ఆ మొత్తాన్ని రూ.383.35 కోట్లకు పెంచారు. పిఎం అజరు పథకంలోను సవరించిన అంచనాల్లో రూ.400 కోట్ల మేర కోత విధించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు గత బడ్జెట్ రూ.4,406.74 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్లో రూ.4,973.99 కోట్లకు పెంచారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు కేటాయించిన రూ.633.61 కోట్లను సవరించి రూ.482.40 కోట్లకు కుదించారు. ప్రస్తుత బడ్జెట్లో గత ఏడాది కంటే తక్కువగా రూ.627.58 కోట్లే కేటాయించారు. ఎస్సి కార్పొరేషన్ ఆర్థిక స్వావలంబన పథకాల కోసం కేటాయించిన రూ.341 కోట్లు సవరించిన అంచనాల్లో మొత్తం కోత వేశారు. ప్రస్తుత బడ్జెట్లోను రూ.341 కోట్లు కేటాయించారు. గిరిజన సంక్షేమానికి ప్రస్తుత బడ్జెట్లో 4,671.61 కోట్లు కేటాయించారు. గిరిజన సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పుకొచ్చే ప్రభుత్వం గత బడ్జెట్ కంటే కేవలం రూ.129.76 కోట్లను మాత్రమే పెంచింది. గత బడ్జెట్లో గిరిజన సంక్షేమానికి రూ.4,561.85 కోట్లు కేటాయించిన ప్రభుత్వం సవరించిన అంచనాల్లో ఈ మొత్తాన్ని రూ.4,228.05 కోట్లకు కుదించింది. గిరిజన సహకార ఆర్థిక సంస్థకు గత బడ్జెట్లో రూ.735.84 కోట్లు కేటాయించగా, సవరించిన అంచనాల్లో రూ.344.10 కోట్లకు కుదించారు. గిరిజన విద్యా సంస్థలకు గత బడ్జెట్లో రూ.948.10 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్ కేవలం రూ.945.02 కోట్లు ప్రతిపాదించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ప్రస్తుత బడ్జెట్లో రూ.33,878.45 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. గత బడ్జెట్లో 29,879.94 కోట్లు కేటాయించగా ఆ మొత్తాన్ని సవరించిన అంచనాల్లో రూ.5,906 కోట్లు తగ్గించి రూ. 23,973.26 కోట్లకు పరిమితం చేసింది. 2023-24 లో వాస్తవ ఖర్చు పరిశీలిస్తే రూ.25,334.85 కోట్లుగా నమోదైంది. ఆదరణ పథకానికి ప్రస్తుత బడ్జెట్లో రూ.వెయ్యి కోట్లు కేటాయించారు. చేనేతలకు విద్యుత్ సబ్సిడీ కోసం రూ.200 కోట్లు కేటాయించారు. బిసి ఎ కేటగిరిలోని కార్పొరేషన్లకు గత బడ్జెట్లో రూ.1,658.35 కోట్లు కేటాయించగా సవరించి 549.96 కోట్లకే పరిమితం చేశారు. 2023-24 లో వాస్తవ ఖర్చు రూ.2,847.58 కోట్లుగా ఉంది. ప్రస్తుత బడ్జెట్లో కేవలం రూ.2,379.38 కోట్లు ప్రతిపాదించారు. బిసి బి కేటగిరిలోని కార్పొరేషన్లకు గత బడ్జెట్లో రూ.1,237.31 కోట్లు కేటాయిస్తే, సవరించిన అంచనాల్లో%ఠ% రూ.357.10 కోట్లకే పరిమితం చేశారు. 2023-24 లో వాస్తవ ఖర్చు రూ.2,418.46 కోట్లుగా ఉంది. ప్రస్తుత బడ్జెట్లో కేటాయింపులు రూ.1,998.38 కోట్లకు మాత్రమే పరిమితం చేశారు. బిసి డి కేటగిరిలో కార్పొరేషన్లకు గత బడ్జెట్లో రూ.1,858.93 కోట్లు కేటాయించారు. 2023-24 లో వాస్తవ ఖర్చు రూ.2,737.36 కోట్లుగా ఉంది. ప్రస్తుత బడ్జెట్లో రూ.1,998.38 కోట్లు ప్రతిపాదించారు. బిసి ఇ కార్పొరేషన్లకు బడ్జెట్లో కేటాయించిన మొత్తం రూ.574.42 కోట్లు ఉండగా సవరించిన అంచనాల్లో రూ.227.33 కోట్లు కుదించారు. 2023-24లో వాస్తవ ఖర్చు రూ.689.26 కోట్లుగా ఉంది. ప్రస్తుత బడ్జెట్లో రూ.887.14 కోట్లు కేటాయించారు. ఆర్యవైశ్య, బ్రాహ్మణ, ఇబిసి, కమ్మ, కాపు, క్షత్రియ కార్పొరేషన్లకు గత బడ్జెట్లో రూ.10,280.17 కోట్లు కేటాయించగా, సవరించిన అంచనాల్లో రూ.8,566.59 కోట్లకు కుదించారు. ప్రస్తుత బడ్జెట్లో రూ.10,615.62 కోట్లు కేటాయించారు.

డా. ముచ్చుకోట. సురేష్ బాబు, 9989988912

సూర్య
హైదరాబాద్
మంగళవారం
4 మార్చి 2025



# బిజినెస్

## నెయోవాంటేజ్ ఇన్నోవేషన్ పార్క్‌లో మిల్టెనీ బయోటెక్ ప్రారంభం

హైదరాబాద్ 5: దక్షిణాసియాలో అతిపెద్ద ప్రైవేట్ లైఫ్ సైన్స్ మౌలిక సదుపాయాల యజమాని మరియు ఆపరేటర్ అయిన నెయోవాంటేజ్ ఇన్నోవేషన్ పార్క్, బయోఏషియా 2025లో భాగంగా ప్రదర్శనలో పాల్గొనటంతో తెలంగాణలో విశ్వస్థాయి లైఫ్‌సైన్స్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో తన నిబద్ధతను ప్రదర్శించింది. బయో ఏషియాలో భాగంగా, నెయోవాంటేజ్ ఇన్నోవేషన్ పార్క్ బాయోఏషియా ప్రతినిధి బృందానికి ప్రత్యేక ప్రాంగణ సందర్శనను నిర్వహిం చింది. ఈ బృందంలో ప్రభుత్వ మరియు పరిశ్రమ ప్రతినిధులు, జయేష్ రంజన్, ఐఏఎస్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఐటీ & ఈసీ మరియు వాణిజ్య, పరిశ్రమల విభాగం, శక్తి నాగప్పన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ సీఈఓ, డాక్టర్ కాథ్రిన్ మిసెరా-లాంగ్, జర్మనీ కాన్సుల్ జనరల్, శ్రీమతి అమిత దేసాయి, జర్మనీ గౌరవ కాన్సుల్ పాల్గొన్నారు. “భారతదేశంలోని లైఫ్ సైన్స్ రంగం అభివృద్ధికి మేము మద్దతు అందించడంలో గర్విస్తున్నాము. బయోటెక్ మరియు ఫార్మాస్యూటికల్ సంస్థలకు అనుగుణంగా ఉన్న ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలను అందించడమే మా లక్ష్యం,” అని లైట్ హౌస్ కాన్టన్ రియల్ ఎస్టేట్ వ్యాపార అధిపతి మరియు నెయోవాంటేజ్ ఇన్నోవేషన్ పార్క్ ప్రాజెక్ట్ మరియు వ్యాపార అభివృద్ధి అధిపతి శ్రీ అతుల్ భద్వాజ్ అన్నారు. “మిల్టెనీ బయోటెక్ సౌకర్యాల ప్రారంభం మరియు మా విస్తరణ చర్యలు, నూతన చికిత్సలు మరియు ఆరోగ్య సంస్కరణలకు అనుకూల వాతావరణాన్ని అందించేందుకు మేము చేసిన కృషికి నిదర్శనం.” అని అన్నారు.



## లొకేషన్ ఆధారిత పేరెంటల్ కంట్రోల్ పేరెంట్ గీనీ యాప్




హైదరాబాద్, మార్చి 03, 2025 – యుఎస్ ఆధారిత పేరెంట్ గీనీ ఇంక్. ఈ రోజు చెన్నైలో తన లొకేషన్-బేస్డ్ పేరెంటల్ కంట్రోల్ యాప్ను గ్లోబల్ B2C లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త యాప్లోని B2C భాగానికి అతిపెద్ద మరియు ప్రాథమిక లక్ష్య మార్కెట్లలో భారతదేశం ఒకటి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ ఈవెంట్లో ఈ వెంచర్లో వ్యూహాత్మక భాగస్వామిగా మరియు వాటాదారుగా చేరిన నటుడు ఆర్ మాధవన్ పాల్గొన్నారు. చెన్నైకి చెందిన పేరెంట్ గీనీ ఇండియా, పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థగా ఉంటుంది మరియు స్థానిక మార్కెటింగ్, మద్దతు మరియు విక్రయ కార్యకలాపాలలో బహుళ-మిలియన్ యుఎస్ డాలర్లను పెట్టుబడి పెడుతుంది.

లాంచ్ లో, పేరెంట్ గీనీ వ్యూహాత్మక భాగస్వామి & వాటాదారు ఆర్ మాధవన్ తన వ్యాఖ్యలలో, “పేరెంట్ గీనీ ఆలోచనతో శశి నన్ను సంప్రదించినప్పుడు నేను తక్షణమే కనెక్ట్ అయ్యాను, అది మా ఇప్పుడు వయోజన కొడుకును పెంచడంలో తల్లిదండ్రులుగా సరిత మరియు నేను ఎదుర్కొన్న సవాళ్లను నాకు గుర్తు చేసింది. ఈ రోజు వారి పిల్లలకు అధిక డిజిటల్ ఎక్స్పోజర్ మరియు దానితో పాటు వచ్చే ప్రమాదాలను పరిగణనలోకి తీసుకుంటే నేటి తల్లిదండ్రులకు సవాలు ఎంత పెద్దదిగా ఉంటుందో నాకు అనిపించింది. ఈ వెంచర్లో నా వంతు పాత్ర పోషిస్తున్నందుకు నిజంగా గర్వపడుతున్నాను మరియు ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా భారతదేశంలోని మిలియన్ల మంది తల్లిదండ్రులకు, వారి పిల్లలలో ఆరోగ్యకరమైన డిజిటల్ సరిహద్దులను పెంపొందించడం మరియు డిజిటల్గా నిర్విషీకరణ చేయబడిన పిల్లల తరాన్ని పెంపొందించడంలో సహాయపడతానని ఆశిస్తున్నాను. అన్నారు.

## మరోసారి నష్టాల్లో సూచీలు.. నిఫ్టీ @ 22,119

### సెన్సెక్స్ 112 పాయింట్లు, నిఫ్టీ 5 పాయింట్లు చొప్పున నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్న సూచీలు.. స్వల్ప నష్టాలతో ట్రేడింగ్ను ముగించాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్,రిలయన్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. రంగాల వారీగా చూస్తే ఐటీ, మెటల్, ఆటో, ఫార్మా ,రియాలిటీ, హెల్త్‌కేర్ రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించగా.. బ్యాంకింగ్, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్ల అమ్మకాలు ఒత్తిడి ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 73,427.65 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,198.10) భారీ లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 73,198.10 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 112.16 పాయింట్ల నష్టంతో 73,085.94 వద్ద ముగిసింది. నిఫ్టీ 5.40 పాయింట్ల నష్టపోయి 22,119.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 2 పైసలు బలపడి 87.35 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అదానీ పోర్ట్స్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అల్ట్రాటెక్ సిమెంట్, భారతీ ఎయిర్ టెల్, ఎన్టీపీసీ, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభపడ్డాయి.




అంతర్జాతీయ మార్కెట్ లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.42 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2877 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి
## గ్రీన్ ఉర్జా & ఎనర్జీ ఎఫిషియెన్సీ అవార్డు




పర్యావరణ పరిరక్షణ మరియు ఇంధన సామర్థ్యం పరంగా చేసిన అత్యుత్తమ కృషికి గానూ కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ గుర్తింపు పొందింది, 5వ గ్రీన్ ఉర్జా & ఎనర్జీ ఎఫిషియెన్సీ అవార్డ్స్ 2024లో ప్రతిష్టాత్మకమైన “ఎనర్జీ ట్రాన్సిషన్ ఎక్సలెన్స్ అవార్డు – అకాడెమియా”ను అందుకుంది. కోల్‌కతాలోని ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసిసి), నాలెడ్జ్ పార్టనర్గా డెలాయిట్ భాగస్వామ్యంతో నిర్వహించబడిన కార్యక్రమంలో పొందిన ఈ అవార్డు పునరుత్పాదక ఇంధనం మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

గ్రీన్ ఉర్జా & ఎనర్జీ ఎఫిషియెన్సీ అవార్డులు సస్టైనబల్ ఇంధన భవిష్యత్తు వైపు నడిపించే సంస్థలు మరియు వ్యక్తులను సత్కరిస్తాయి . న్యూఢిల్లీలోని లీ మెరిడియన్లో జరిగిన ఈ వేడుకలో, పునరుత్పాదక ఇంధన పరిష్కారాలను ఏకీకృతం చేయడం, సస్టైనబుల్ కార్యక్రమాలను పెంపొందించడం మరియు విద్యారంగంలో ఇంధన పరిరక్షణను ప్రోత్సహించడంలో దాని మార్గదర్శక ప్రయత్నాలకు కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీని గుర్తించింది.

ఈ కార్యక్రమానికి భారత ప్రభుత్వ శక్తి శాఖ మాజీ కార్యదర్శి అనిల్ రజ్దాన్ ఐఏఎస్ మాజీ సిఎండి కెఎస్ S పాప్లిబీ ఎస్ఈఓ మాజీ ఎండి & తెరీ మాజీ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ అశ్విని కుమార్ మరియు పెట్రోలియం మరియు సహజ వాయువు నియంత్రణ బోర్డు (PNGRB) చైర్మన్ శ్రీ అనిల్ జైన్ సహా ప్రముఖులు హాజరయ్యారు.

KL డీమ్డ్ టు బీ యూనివర్సిటీ P&D డీన్ డాక్టర్ వల్లంకి రాజేష్ ఈ గౌరవాన్ని అందుకోవడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, “ఈ గుర్తింపు పర్యావరణ పరిరక్షణ , ఆవిష్కరణల పట్ల మా నిబద్ధతకు నిదర్శనం. మేము పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు దోహదపడే మరియు మా ఇంధన పరిరక్షణ ప్రయత్నాలలో కొనసాగే అత్యాధునిక ఇంధన పరిష్కారాలను నిరంతరం అమలు చేస్తాము” అని అన్నారు.

## అరుదైన సింగిల్ మాల్ట్‌ను ఆవిష్కరించిన అమృత్




భారతదేశ ఆల్కో-బెవ్ పరిశ్రమలో అమృత్ యొక్క ఎక్స్పెడిషన్ ఆవిష్కరణ చారిత్రాత్మకమైనది, ఎందుకంటే అమృత్ దేశంలో ఇప్పటివరకు ఉత్పత్తి చేయబడిన పురాతన సింగిల్ మాల్ట్ ను సగర్వంగా ఆవిష్కరించింది – సమయం, ఓర్పు మరియు నైపుణ్యం కలిగిన పనితనం ద్వారా రూపొందించబడిన నిజమైన కళాఖండం. ఈ అసాధారణ వ్యక్తీకరణ అపూర్వమైన 15 సంవత్సరాల పరిపక్వ కాలాన్ని చూసింది, ఇది భారతీయ విస్కీ తయారీలో ఎప్పుడూ చూడని ఘనత. ఇది మొదట యూరప్ నుండి ప్రత్యేకంగా సేకరించిన షెర్రీ క్యాస్క్‌లో ఎనిమిది సంవత్సరాలు ఉంది. ఇప్పటివరకు కేవలం 75 బాటిళ్లను మాత్రమే రూపొందించడంతో, ఈ విడుదల కేవలం విస్కీ కంటే ఎక్కువ – ఇది అమృత్ యొక్క అవిశ్రాంత పరిపూర్ణత కోసం చేస్తోన్న కృషికి మరియు భారతదేశ విస్కీ వారసత్వంలో ఒక అనిర్వచిత మైలురాయికి నివాళి. ఇండియన్ సింగిల్ మాల్ట్ ఎక్స్ ప్రెషన్ లో ఎక్కువ భాగాన్ని పరిశీలించి, ఈ అంశాన్ని విస్తృతంగా కవర్ చేసిన ఒక సీనియర్ ఫుడ్ మరియు విస్కీ విమర్శకుడు, “ఇండియన్ సింగిల్ మాల్ట్ వర్గాన్ని విస్తృతంగా రెండుగా వర్గీకరించవచ్చు: అమృత్ మరియు అమృత్ ఇన్స్పైర్డ్” అని చెప్పారంటే దీని ప్రాముఖ్యత తెలుస్తుంది. యుఎస్ 12,000 డాలర్లకు పైగా దీని ధర వుంది. అమృత్ ఎక్స్పెడిషన్ ప్రారంభం కేవలం ఒక చారిత్రాత్మక విస్కీ విడుదల కంటే ఎక్కువ – ఇది అమృత్ యొక్క 75 సంవత్సరాల మార్గదర్శక ప్రయాణానికి నివాళి. ఈ వారసత్వం ప్రయాణపు హృదయం వద్ద అమృత్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ నీలకాంత్ రావు జగ్దేల్ ఉన్నారు, ఆయన భారతీయ సింగిల్ మాల్ట్ పితామహుడిగా గుర్తింపు పొందారు. ఈ అసాధారణ విడుదల ఆయన చేసిన కృషికి తగిన నివాళి. అమృత్ ప్రయాణం దాని వ్యవస్థాపకుడు శ్రీ జెఎన్ రాధాకృష్ణ రావు జగ్దేల్ యొక్క దూరదృష్టి మరియు వ్యవస్థాపక స్ఫూర్తితో ప్రారంభమైంది.

రక్షిత్ ఎన్ జగ్దాలే (ఎండి – అమృత్ డిస్టిలరీస్) మాట్లాడుతూ “అమృత్ ఎక్స్ పెడిషన్ కేవలం విస్కీ కంటే ఎక్కువ, ఇది మా 75 సంవత్సరాల ప్రయాణానికి ఒక వేడుక, తాతగారు జెఎన్ రాధాకృష్ణరావు జగ్దాలే ప్రారంభించిన శ్రేష్ఠత సాధనకు నిదర్శనం. రెండు అసాధారణమైన పీపాలలో 15 సంవత్సరాలుగా తీర్చిదిద్దిన ప్రతి చుక్క వారసత్వం మరియు పనితనం యొక్క కథను చెబుతుంది. ప్రపంచవ్యాప్తంగా కేవలం 75 సీసాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి” అని అన్నారు.

## గెలాక్సీ ఎం16 5జి విడుదల చేసిన సామ్సంగ్




గురుగ్రామ్, ఇండియా 2025: భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్ , నేడు పలు విభాగాలలో అత్యున్నత ఫీచర్లతో రెండు మాన్స్టర్ పరికరాలైన గెలాక్సీ గె ఎం16 5జి మరియు గెలాక్సీ గెలాక్సీ ఎం06 5జి లను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది . అత్యంత ప్రజాదరణ పొందిన గెలాక్సీ ఎం సిరీస్కు తాజా చేర్పులు శైలి మరియు అత్యాధునిక ఆవిష్కరణల యొక్క ఆకట్టుకునే కలయికను అందిస్తాయి, ప్రతి వినియోగదారునికి కొత్త అవకాశాలను నిర్ధారిస్తాయి.

“గెలాక్సీ ఎం16 5జి మరియు గెలాక్సీ M06 5Gలు M సిరీస్ యొక్క జంట వారసత్వాలు మాన్స్టర్ ఆవిష్కరణలు మరియు పనితీరుతో వస్తాయి. ఈ పరికరాలు శైలి మరియు పనితీరు రెండింటినీ మెరుగుపరచడానికి రూపొందించబడ్డాయి, వీటిలో మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్ మరియు ఆపరేటర్ల వ్యాప్తంగా పూర్తి 5G మద్దతు ఉన్నాయి. గెలాక్సీ ఎం16 5జి సెగ్మెంట్లో అత్యున్నత ఎఫ్‌హెచ్‌డి + సూపర్ ఎమోలెడ్ డిస్ప్లే, ఆరు తరాల ఓఎస్ అప్గ్రేడ్లు మరియు ట్యాప్ & పే ఫంక్షనాలిటీతో సామ్సంగ్ వాలెట్ పరిచయంతో కొత్త బెంచ్ మార్క్ ను కూడా నిర్దేశిస్తుంది “ అని సామ్సంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ జనరల్ మేనేజర్ అక్షయ్ ఎస్ రావు అన్నారు.

## కొత్త ఇంట్రాక్యులర్ లెన్స్ టెక్నిస్ ప్యూర్ సీ విడుదల

ప్రిస్బియోపియా ఉన్న వ్యక్తుల కోసం, కంటి ఆరోగ్య భద్రతలో గ్లోబల్ లీడర్ అయిన Johnson & Johnsonలి, తన TECNIS PureSee™ స్వచ్ఛమైన రిఫ్రాక్టివ్ ఇంట్రా క్యులర్ లెన్స్(IOL) ఇప్పుడు భారతదేశంలో అందుబాటులో ఉందని ప్రకటించింది. TECNIS PureSee™ IOL స్వచ్ఛమైన రిఫ్రాక్టివ్ డిజైన్ను కలిగి ఉంది, దీనిని అంతరాయం లేకుండా, అధిక-నాణ్యతతో కలిగిన చూపుని, అధిక అత్యుత్తమ-కేటగిరీ కాంట్రాస్ట్ మరియు తక్కువ కాంతి పనితీరుతో, మోనోఫోకల్తో ఐఓఎల్ పోల్చవచ్చు. “కటరాక్ట్ సర్జరీ అనేది ప్రతి సంవత్సరం 28 మిలియన్ల ప్రక్రియలతో ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే అత్యంత సాధారణ సర్జరీ. అయితే కేవలం 10-15% మంది రోగులు మాత్రమే ఆస్టిగ్మాటిజంంం మరియు ప్రిస్బియో పియాలిలి సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన ఆప్టికల్ IOLలను పొందుతున్నారు,” అని జాన్సన్ అండ్ జాన్స్, సర్జికల్ విజన్ ఇండియా & సౌత్ ఏషియా, కంట్రీ మేనేజర్, బుర్జిన్ షహానా అన్నారు, లెన్స్ టెక్నిస్ ప్యూర్ సీ ™ IOLని ప్రారంభించడం మాకు గర్వకారణం, ఇది సర్జన్లకు మరియు భారతదేశంలో పెరుగుతున్న రోగులకు IOL స్పష్టమైన చూపు మరియు తగ్గిన దృశ్య లక్షణాలను మిళితం చేసే ప్రీమియం ఆప్షన్ను అందిస్తోంది.” ఏదైనా IOLను ఎంచుకునేటప్పుడు, సర్జన్లు మరియు రోగులు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఉదాహరణకు, కళ్లద్దాలు లేకుండా అన్ని దూరాల కు స్పష్టమైన దృష్టిని అందించే లెన్స్, గ్లేర్స్ మరియు హాలోస్ను తొలగించలేకపోవచ్చు. TECNIS PureSee™ లెన్స్ యొక్క స్వచ్ఛమైన రిఫ్రాక్టివ్ డిజైన్ ఈ సమస్యలను పరిష్కరిస్తుంది మరియు అందువల్ల రోగులు మరియు సర్జన్లు ఇద్దరికీ అన్ని ఫలితాలను మెరుగుపరుస్తుంది.దాని పూర్తి రిఫ్రాక్టివ్ డిజైన్‌తో, లెన్స్ టెక్నిస్ ప్యూర్ సీ ఐఓఎల్ వక్రీభవన లోపానికి అధిక ప్రయోజనాన్ని అందించడంలో సర్జన్ల సౌలభ్యాన్ని నిర్ధారిస్తుంది. లెన్స్ టెక్నిస్ ప్యూర్ సీ ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తుంది.




## ఐఐఐటి శ్రీ సిటీ & టీమ్లీజ్ ఎడ్టెక్ భాగస్వామ్యం



ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శ్రీ సిటీ మరియు టీమ్లీజ్ ఎడ్టెక్ కలసి, వీఎల్ఎస్ఐ, ఐఓటీ & ఆటోనమస్ సిస్టమ్స్ (IoT & Autonomous Systems), మరియు సైబర్ సెక్యూరిటీ (Cyber Security)లో మూడు కొత్త ఆన్లైన్ ఎగ్జిక్యూటివ్ ఎంటెక్ ప్రోగ్రామ్లను ప్రారంభించారు. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగాల లో అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు, వృత్తి పరంగా ఎదగాలనుకునే వారి కోసం వీటిని రూపొందించారు. ఇండియా డిజిటల్ దిశగా ముందుకు సాగుతున్నప్పుడు, ఆటోనమస్ సిస్టమ్స్ & సైబర్ సెక్యూరిటీ రంగాల్లో నైపుణ్యం కలిగిన వృత్తిపరుల అవసరం అంతకంతకూ పెరుగుతోంది. ఆర్కిటెక్చర్, సైబర్-ఫిజికల్ సిస్టమ్స్, & ఆటోనమస్ డెసిషన్ మేకింగ్పై ప్రత్యేక శిక్షణ. క్రిప్టోగ్రఫీ, ఎథికల్ హాకింగ్, క్లౌడ్ సెక్యూరిటీ & AI ఆధారిత ముప్పు గుర్తింపుపై లోతైన పరిజ్ఞానం. ఈ కోర్సులు కేస్ స్టడీలు, ల్యాబ్ సిమ్యులేషన్లు & ప్రాజెక్ట్-ఆధారిత అభ్యాసం ద్వారా ప్రాక్టికల్ నైపుణ్యాలను అందిస్తాయి ఫార్మా ట్లో లైవ్, ఇంటరాక్టివ్ క్లాసులు ఉంటాయి, తద్వారా దేశవ్యాప్తంగా ఉన్న వృత్తిపరమైనవారు అగ్రశ్రేణి విద్యను సులభంగా పొందగలుగుతారు. ఐఐఐటి శ్రీ సిటీ ఫ్యాకల్టీ & పరిశ్రమ నిపుణుల బోధనతో విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నేర్చుకునేలా చేయడం లక్ష్యం. నేతృత్వ సూచనలు అని ఐఐఐటి శ్రీ సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. వి. కార్తికేయన్ అన్నారు.

## గ్రాండ్ పీప్పీ మేళా వచ్చేసింది




బెంగళూరు: దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న హైపర్-విలువ గల ఇ-కామర్స్ ప్లాట్ ఫారమ్లలో ఒకటైన Flipkart వారిచే Shopsy ఈ సంవత్సరం అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్రాండ్ పీప్పీ మేళా (GSM)ను ప్రారంభించబోతోంది. మార్చి 1 నుండి 9 వరకుషెడ్యూల్ చేయబడిన ఈ సంవత్సరపు మేళా భారతదేశం యొక్క ప్రియమైన సాంప్రదాయ వేడుకల ఆనందం మరియు శక్తిని డిజిటల్ ప్రపంచానికి తీసుకువస్తుందని, ఇది దేశవ్యాప్తంగా ఎన్నో కుటుంబాలకు మరపురాని షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని హామీ ఇచ్చింది. ‘అతి పెద్ద షాపింగ్ మేళా, అతి తక్కువ ధరలు’ అనే థీమ్తో గ్రాండ్ పీప్పీ మేళా విలువైన షాపింగ్ యొక్క మాధుర్యం అందిస్తోంది, ఇది ఆకర్షణీయమైన మేళా-నేపథ్య షాపింగ్ అనుభవాన్ని తెస్తుంది. ఈ కార్యక్రమంపై పీప్పీబిజినెస్ హెడ్ ప్రత్యూష అగర్వాల్ మాట్లాడుతూ, “భారత్లోని మా కొనుగోలుదారులకు అమ్మకం ఒక సంఘటన, కానీ మేళా ఒక భావోద్వేగం, ఉత్సాహం, ఆవిష్కరణ మరియు కుటుంబంతో పంచుకున్న క్షణాలతో నిండిన లీనమయ్యే అనుభవం. పీప్పీ మేళా భారత్ యొక్క Gen Z మరియు మిలీనియల్ కొనుగోలుదారులకు తప్పక చూడవలసిన గమ్యస్థానంగా మారింది, వారు తమ డిజిటల్ అవగాహన మరియు విలువ గుర్తింపు ఎంపికలతో ఆన్ లైన్ షాపింగ్ను పునర్నిర్వచించారు. టైర్ -2 మరియు టైర్ -3 ప్రాంతాల మా వినియోగదారులలో దాదాపు 70% మరియు కొత్త లావాదేవీల వినియోగదారులలో 90% మిలీనియల్స్ మరియు Gen Z కావడంతో, మా దృష్టి ప్రాంతీయత మరియు నాణ్యతతో సరసమైన ధరను మిళితం చేసే ఆకర్షణీయమైన, అధిక-శక్తి షాపింగ్ అనుభవాన్ని సృష్టిస్తోంది. విస్తరించిన ఉత్పత్తి శ్రేణితో 500/- లోపు సరసమైన అందుబాటు ధరలు, ఆటల తరహా షాపింగ్ లక్షణాలు మరియు భారత్ యొక్క విభిన్న కొనుగోలుదారులకు అనువైన రియల్ టైమ్ విక్రయాలతో GSM వారి ఈ మేళా ఒక అడుగు ముందుకు వేసింది. వినియోగదారుల లోతైన అంతర్దృష్టులను ఆవిష్కరణతో కలపడం ద్వారా, మేము నాణ్యమైన షాపింగ్ను మరింత సమగ్రంగా, ఉత్తేజకరమైనదిగా అందుబాటులోకి తీసుకువస్తున్నాము, భారత్లోని ప్రతి డిజిటల్ కొనుగోలుదారునికి నిజమైన మేళా అనుభవాన్ని తీసుకువస్తున్నామన్నారు.

## హెర్బాలైఫ్ ఇండియా బ్రాంబ్ అంబాసిడర్‌గా యశస్వి జై స్వాల్

హెర్బాలైఫ్ ఇండియా, ఒక ప్రధాన ఆరోగ్య మరియు సంరక్షణ సంస్థ, కమ్యూనిటీ మరియు ప్లాట్ ఫారమ్, రైజింగ్ క్రికెట్ స్టార్ యశస్వి జైస్వాల్ తో తన భాగస్వామ్యాన్ని గర్వంగా ప్రకటించింది. ఈ భాగస్వామ్యం భారతదేశంలో ప్రీమియం స్పోర్ట్స్ న్యూట్రిషన్ ద్వారా అథ్లెటిక్ పనితీరును పెంపొందించడానికి హెర్బాలైఫ్ ఇండియా యొక్క నిబద్ధతను మరింత బలపరుస్తుంది. సంవత్సరాలుగా, హెర్బాలైఫ్ అగ్రశ్రేణి అథ్లెట్లకు స్థిరమైన మద్దతునిస్తుంది, వారికి అత్యుత్తమ విజయాన్ని సాధించేందుకు అవసరమైన పోషక సహాయాన్ని అందిస్తుంది.

యశస్వి జైస్వాల్తో ఈ భాగస్వామ్యం, ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు కమ్యూనిటీ పాలుపంచుకోవడాన్ని ప్రోత్సహించేందుకు క్రీడల శక్తిపై హెర్బాలైఫ్ నమ్మకాన్ని హైలైట్ చేస్తుంది.

ఉత్తరప్రదేశ్ లోని ఒక చిన్న పట్టణం నుండి భారత జాతీయ క్రికెట్ జట్టు వరకు జైస్వాల్ స్ఫూర్తిదాయకమైన ప్రయాణం అతని దృఢత్వానికి మరియు అంకితభావానికి నిదర్శనం.




కేవలం పదేళ్ల వయసులో తన క్రికెట్ కెరీర్ను ప్రారంభించి, అతను అనేక సవాళ్లను ఎదుర్కొని, విజయాన్ని సాధించడం ద్వారా ఔత్సాహిక క్రీడాకారులకు రోల్ మోడల్గా నిలిచాడు. ఈ భాగస్వామ్యం శ్రేయస్సును ప్రోత్సహించడానికి మరియు సానుకూల మార్పును ప్రేరేపించడానికి క్రీడలను ఉపయోగించాలనే ఉమ్మడి లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది.

యశస్వి జైస్వాల్ మాట్లాడుతూ,”హెర్బలైఫ్ యొక్క పోషకాహారం మరియు వెల్ నెస్ ప్రయాణంలో భాగమైనందుకు నేను ఆనందంగా ఉన్నాను. అథ్లెట్లు అత్యుత్తమ పనితీరును ప్రదర్శించేందుకు మరియు తమ స్థితిస్థాపకతను కొనసాగించేందుకు సరైన పోషకాహారం పొందడం కీలకం. ఈ లక్ష్యాన్ని సాధించడంలో హెర్బలైఫ్తో భాగస్వామ్యం చేయడం నాకు చాలా ఉత్సాహంగా ఉంది. వారు ఉత్తమ పోషకాహారాన్ని అందించడమే కాకుండా, మొత్తం శ్రేయస్సును ప్రోత్సహిస్తూ సమగ్ర ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు తమవంతు ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు,” అని అన్నారు

## జమ్ సెట్జీ జెఎన్ టాటా 186వ జయంతి



జంషెడ్పూర్ : టాటా స్టీల్, భారతదేశం అంతటా దాని అనుబంధ సంస్థలు మరియు ఉద్యోగులతో కలిసి, దాని దూరదృష్టి గల వ్యవస్థాపకుడు, జంసెట్జీ నుస్సర్వాన్జీ టాటా 186వ జయంతిని జరుపుకుంది. ‘భారత పరిశ్రమ పితామహుడు’గా గౌరవించబడుతున్న, జెఎన్ టాటా యొక్క పారిశ్రామిక శ్రేష్ఠత మరియు సమాజ సంక్షేమం యొక్క వారసత్వం టాటా గ్రూప్ మరియు దేశానికి స్ఫూర్తినిస్తుంది.

J N టాటా యొక్క వ్యవస్థాపక ప్రయాణం 1870 లలో ఒక వస్త్ర మిల్లుతో ప్రారంభమైంది, కానీ అతని దృష్టి చాలా మించి విస్తరించింది. అతను భారతదేశం యొక్క ఉక్కు మరియు విద్యుత్ పరిశ్రమలకు పునాది వేశాడు, సాంకేతిక విద్యను ప్రోత్సహించాడు మరియు పారిశ్రామిక వృద్ధి మరియు సమాజ సంక్షేమం కలిసి వెళ్ళే భవిష్యత్తును ఊహించాడు.

టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్, టాటా స్టీల్ సీఈవో & మేనేజింగ్ డైరెక్టర్ టివి నరేంద్రన్, టాటా స్టీల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %ఽ% చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ కౌశిక్ ఛటర్జీ, టాటా స్టీల్ యుఐఎస్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ రీతూ రాజ్ సిన్హా, టాటా వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ చోడ్తా వర్కర్స్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్లతో సహా జంషెడ్పూర్లో ఫ్లాగ్షిప్ ఈవెంట్ ప్రారంభమైంది. వర్క్స్ మెయిన్ గేట్ వద్ద నివాళులు అర్పించారు. జంషెడ్పూర్ నడిబొడ్డున ఉన్న పోస్టల్ పార్క్లో నివాళులర్పించడం కొనసాగింది, అక్కడ వ్యవస్థాపకుల దూరదృష్టితో కూడిన సహకారాన్ని గౌరవించేందుకు ప్రముఖులు సమావేశమయ్యారు. వ్యవస్థాపక దినోత్సవం (మార్చి 2) సందర్భంగా, చంద్రశేఖరన్ అధికారికంగా జూబ్లీ పార్క్లో లైట్లను ఆన్ చేసారు, ఇది నగరం యొక్క చైతన్యానికి మరియు వ్యవస్థాపకుడి దృష్టికి ప్రతీక. జంషెడ్పూర్లోని భవనాలు మరియు రౌండ్అబౌట్లతో సహా 20కి పైగా ల్యాండ్మార్క్లు రంగురంగుల లైట్లతో అలంకరించబడ్డాయి, పౌరులకు మరియు సందర్శకులకు పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. జూబ్లీ పార్క్ మార్చి 3 నుండి 5 వరకు ప్రజలకు తెరిచి ఉంటుంది.

## కొత్త టీవీసీ ఈ-లూనా ప్రారంభించిన కైనెటిక్ గ్రీన్

భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలలో అగ్రగామిగా ఉన్న కైనెటిక్ గ్రీన్ ఎనర్జీ అండ్ ప వర్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఈ - లూనా కోసం కొత్త టెలివిజన్ ప్రచారాన్ని ఆవిష్కరించింది. ప్రసిద్ధ, మన్నికైన ‘చల్ మేరీ లూనా’ ట్యాగ్లైన్ జ్ఞాపకాలతో పాతుకుపోయిన ఈ ప్రచారం, వినూత్నత, వ్యక్తిగత రవాణా పట్ల బ్రాండ్ నిబద్ధతను బలోపేతం చేస్తూ సుస్థిరమైన చలనశీలతకు కొత్త దృక్పథాన్ని తెస్తుంది. ఈ- లూనా పూర్తిగా ఎలక్ట్రిక్ తో నడిచే ద్విచక్ర వాహనం కాబట్టి, ఈ ప్రచారంలో హైలైట్ చేయబడిన ముఖ్య లక్ష ణాలలో - దీని బ్యాటరీని ఒక్కసారి ఛార్జ్ చేయడం ద్వారా పొందే, ఆకట్టుకునే సుదూర పరిధి, రోజువారీ ప్ర యాణ పరిష్కారంగా దీని పనితీరు, బలమైన లోడ్ మోసే సామర్థ్యం ఉన్నాయి. ఇవి దీన్ని భారతీయ రోడ్లు, ఆపరేటింగ్ పరిస్థితులకు అనువైనదిగా చేస్తుంది. ఈ ప్రచారం ఈ- లూనా ను పట్టణ, గ్రామీణ చలనశీలత అవసరాలకు స్మార్ట్, బహుముఖ పరిష్కారంగా ఉంచుతూ ఎలక్ట్రిక్ వాహనాల) పర్యావరణ ప్రయోజనా లను నొక్కి చెబుతుంది. ఈ సందర్భంగా కైనెటిక్ గ్రీన్ వ్యవస్థాపకురాలు, సీఈఓ శ్రీ సులజ్జా ఫిరోడియా మోత్వానీ మాట్లాడుతూ, “ఈ ప్రచారం ఈ - లూనాను వ్యక్తిగత చలనశీలత భవిష్యత్తుగా ఉంచుతూ, దాని విశిష్ట లూనా వారసత్వాన్ని వేడుక చేసుకుంటుంది. ఈ - లూనా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం కంటే ఎక్కువబీ ఇది పురోగతి, సుస్థిరత్వం, ఆవి ష్కరణల ప్రకటన. ఆధునిక భారతీయ వినియోగదారుల కోసం రూపొందించబడిన ఇది సామర్థ్యం, మన్నిక, సరసతను మిళితంచేస్తుంది. ఇది పట్టణ, గ్రామీణ వినియోగానికి అనువైన ఎంపికగా మారుతుంది. దాని బలమైన లక్షణాలు, అసాధారణమైన శ్రేణి, స్మార్ట్ టెక్నాలజీతో, ఈ - లూనా సంప్రదాయ శిలాజ ఇంధన ఆధా రిత ద్విచక్ర వాహనాలకు శక్తివంతమైన, ఆచరణాత్మకమైన, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాన్ని అందిం చడం ద్వారా ఈవీ మార్కెట్లో విప్లవాత్మక మార్పులు తీసుకు రావడానికి సిద్ధంగా ఉంది. ఈ - లూనాను వ్య క్తులు, వ్యాపారాల పురోగతిలో భాగస్వామిగా చేయడమే మా ఆశయం. ఎలక్ట్రిక్ చలనశీలత ప్రయోజనాలు దేశం లోని ప్రతి మూలకు వ్యాపించేలా చూసుకోవాలి” అని అన్నారు.



## రష్యాకు వ్యతిరేకంగా సైబర్ సమరం ఆపండి

### అమెరికా రక్షణశాఖ ఆదేశాలు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి రష్యాకు అనుకూల వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో రక్షణమంత్రి పీట్ హెగ్సెత్ (US Defense Secretary Pete Hegseth) కీలక ఆదేశాలు జారీ చేశారు. రష్యాకు వ్యతిరేకంగా చేపడుతోన్న సైబర్ కార్యకలాపాలన్నీ నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చారు. అయితే ఈ నిలిపివేత ఎంతకాలం కొనసాగుతుందన్న దానిపై మాత్రం స్పష్టత లేదు. ఈమేరకు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. అధికారంలోకి వచ్చీరాగానే.. మూడేళ్లుగా యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్-రష్యా మధ్య మధ్యవర్తిగా ట్రంప్ వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో పుతిన్ ను పొగుడుతూ, జెలెన్స్కీ చర్యలను నిందిస్తూ మధ్యవర్తిత్వాన్ని నెరపుతున్నారు. ఇటీవల ఉక్రెయిన్ అధినేత జెలెన్స్కీతో మీడియా ఎదుటే వాగ్వాదానికి దిగడం యావత్ ప్రపంచాన్ని నివ్వెరపర్చిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో తాజాగా ఓ కథనం వెలువడింది. రష్యా విషయంలో అమెరికా అనుసరిస్తోన్న విధానాలను ట్రంప్ యంత్రాంగం పునసమీక్షిస్తోంది. అయితే తాజా రిపోర్ట్స్ స్పందించేందుకు పెంటగాన్ నిరాకరించింది. సైబర్ ఇంటెలిజెన్స్లో ముఖ్యమైన సమాచారాన్ని తాము బహిరంగంగా పంచుకోలేమని తెలిపింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధ్యక్ష కార్యాలయంలోకి అడుగుపెట్టిన ఐదు వారాల్లోనే భౌగోళిక రాజకీయ పరిస్థితులు మారిపోయాయి. రష్యా అధినేత పుతిన్తో ఫిబ్రవరి 12న ఫోన్కాల్ లో మాట్లాడారు. ఆ తర్వాత 18వ తేదీన సౌదీ అరేబియాలో అత్యున్నత స్థాయి దౌత్యవేత్తలు, మంత్రులు భేటీ అయ్యారు. సంబంధాలను మెరుగుపర్చుకొనేందుకు రెండు దేశాలు ముందుకు అడుగులు వేస్తున్నాయి. ఈక్రమంలో సౌదీ తర్వాత తుర్కియేలోని అమెరికా రాయబార కార్యాలయం అందుకు వేదికైంది. వాషింగ్టన్, మాస్కోలోని దౌత్య కార్యాలయాల్లో ఉన్న వివాదాలను ఈ సందర్భంగా చర్చించుకున్నారు. మూడేళ్ల క్రితం ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పటినుంచి ఆంక్షలతో రెండు దేశాల మధ్య నిలిచిపోయిన విమాన సర్వీసులను పునరుద్ధరించాలని రష్యా ప్రతిపాదించింది. మునుపటి అమెరికా పాలకుల మూసధోరణితో పోలిస్తే ట్రంప్ ఆయా అంశాలపై చూపిస్తున్న వాస్తవిక ధోరణి బాగుందని పుతిన్ ఈ సందర్భంగా కొనియాడారు. కొత్త యంత్రాంగంతో చర్చలు సరికొత్త ఆశల్ని రేకెత్తిస్తున్నాయన్నారు. సంబంధాలు పునరుద్ధరించుకొని, క్రమక్రమంగా సమస్యల్ని పరిష్కరించుకుంటామని ఆశాభావం వ్యక్తంచేశారు.



# లైన్ సఫారీలో ప్రధాని

## క్లిక్... క్లిక్... క్లిక్

- గిర్ జాతీయ ఉద్యానవనంలో నరేంద్ర మోడీ లయన్ సఫారీ
- మంత్రులు అధికారులతో జీప్లో అడవంతా కలియదిరిగిన ప్రధాని
- సింహాలు, జింకలు, వన్యప్రాణులను ఫొటోలు తీసిన మోడీ
- ప్రపంచ మనుగడలో ప్రతి జాతి దీ కీలక పాత్ర
- ప్రభుత్వ చర్యల కారణంగా పెరుగుతున్న సింహాల సంఖ్య
- ఏళ్లపాటు చేసిన ఉమ్మడి ప్రయత్నాలకు నేడు ఫలితం అందుతోంది



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. సోమవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా గిర్ జాతీయ ఉద్యానవనంలో జంగిల్ సఫారీని ఆస్వాదించారు. చేతిలో కెమెరా, తలపై టోపీ, సూటు ధరించిన ప్రధాని మోదీ జీప్లో వెళ్తుండగా సింహాలు సూర్యరశ్మిని ఆస్వాదిస్తున్న సింహాలు ఎదురొచ్చాయి. ఆ దృశ్యాలను ఆయన తన చేతిలోని కెమెరాలో బంధించారు. ప్రధాని మోదీ అభయారణ్యంలో తిరుగుతు . సింహాలు, జింకలను ఫొటోలు తీస్తూ పచ్చని అడవి అందాలను ఆస్వాదిస్తున్నాడు.

గుజరాత్ జునాగఢ్లోని గిర్ వన్యప్రాణుల అభయారణ్యంలో సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లయన్ సఫారీకి వెళ్లారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ఆయన గిర్ నేషనల్ పార్క్ ను సందర్శించారు. ఆయనతో పాటు కొంతమంది మంత్రులు, అటవీ శాఖ సీనియర్ అధికారులతో కలిసి జీప్ సఫారీ చేశారు. సింహాలు, జింకలు, వన్యప్రాణులను ఫొటోలు తీస్తూ అడవి అంతా కలియ తిరిగారు. భూమిపై నున్న అద్భుతమైన జీవవైవిధ్యాన్ని రక్షించుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఎక్స్ అకౌంట్ లో పేర్కొన్నారు. ప్రపంచ మనుగడలో ప్రతి జాతి కీలక పాత్ర పోషిస్తుంది.ఽ రాబోయే తరాలకు వాటి భవిష్యత్తును కాపాడుకుందాం. వన్యప్రాణులను సంరక్షించడం, రక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి మనం గర్విస్తున్నామని రాసి మోదీ జంగిల్ సఫారీ వీడియోను ట్యాగ్ చేశారు.

అనంతరం గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయం ససన్ గిర్లో జాతీయ వన్యప్రాణుల బోర్డు 7వ సమావేశానికి మోదీ అధ్యక్షత వహించున్నారు. సమావేశం తర్వాత ఆయన ససన్లోని కొంతమంది మహిళా అటవీ సిబ్బందితో మాట్లాడనున్నారు. ఆసియా సింహాల జాతిని రక్షిచడానికి గిర్ నేషనల్ పార్క్లో కేంద్రం ప్రాజెక్ట్ లయన్ అమలు చేసింది. పెరుగుతున్న సింహాల సంఖ్య ఆధారంగా వాటికి ఆవాసాలను భద్రపరచడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఈ నేషనల్ పార్క్లో 2010నాటికి 411 సింహాలు ఉండగా.. 2015లో 523 సింహాలు, 2020 జూన్ నాటికి 674 వరకు సింహాల సంఖ్య పెరిగిందని అంచనా వేశారు. "ఈ ఉదయం, ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా, వన్యప్రాణులను గమనించడానికి గిర్ వెళ్లాను. మనకందరికీ తెలుసు.. గిర్ రాజసం ఉట్టిపడే ఆసియా సింహాల నిలయమని. అక్కడికి చేరుకోవడంతోనే, నేను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మేమందరం కలసి చేపట్టిన పనుల జ్ఞాపకాలనేకం ఒక్కసారిగా నా మదిలో మెదిలాయి. చాలా ఏళ్లపాటు చేసిన ఉమ్మడి ప్రయత్నాల వల్ల ఆసియా సింహాల సంఖ్య పెరుగుతూపోతోంది. ఆసియా సింహాల నివాసస్థానాన్ని పరిరక్షించడంలో చుట్టుపక్కల ప్రాంతాల్లోని గిరిజన సముదాయాలు, మహిళలు పోషించిన పాత్ర కూడా అంతే ప్రశంసనీయంగా ఉంది.""గిర్కు సంబంధించిన మరికొన్ని దృశ్యాలు ఇవిగో. రాబోయే కాలంలో మీరంతా గిర్ సందర్శించాలని మిమ్మల్ని నేను కోరుతున్నాను." అని అన్నారు.

**ఆసియా సింహాల పరిరక్షణ**

గుజరాత్ లోని జునాగఢ్ కు 65 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిర్ నేషనల్ పార్క్ దేశంలోని ప్రధాన జాతీయ ఉద్యానవనాలలో ఒకటి. ఈ అభయారణ్యం దాదాపు 1412 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. దీనిని 1965లో ఏర్పాటు చేశారు. దాదాపు రెండు శతాబ్దాల పాటు అరణ్యాలలో స్వతంత్రంగా తిరిగిన ఆసియా సింహాల పరిరక్షణకు గిర్ ప్రసిద్ధి చెందింది. 1884 నుంచి గిర్ నేషనల్ పార్క్ అంతరించిపోతున్న ఆసియా సింహాలకు ఏకైక సహజ నివాసంగా ఉంది. ఆసియా సింహాలతో సహా దాదాపు 2,375 విభిన్న వన్యప్రాణుల జాతులకు గిర్ అభయారణ్యం ఆశ్రయం కల్పిస్తున్నది. గిర్ వన్యప్రాణుల అభయారణ్యం అందమైన నల్సరోవర్ సరస్సు సమీపంలో ఉంది. ఆసియా సింహాలు, ఆఫ్రికన్ సింహాలు రెండూ ఒకే జాతికి చెందిన ఉపజాతులు. ఆసియా సింహాలు.. ఆఫ్రికన్ సింహాల నుండి లక్ష సంవత్సరాల క్రితం విడిపోయాయి. ఆసియా సింహాలు ఒకప్పుడు మధ్యప్రాచ్యం నుండి భారతదేశానికి తరలివచ్చాయి. ఇప్పుడు వీటిలో కొన్ని జాతులు మాత్రమే అడవుల్లో మనుగడలో ఉన్నాయి.

**'గిర్' చుట్టుపక్కల పర్యాటక ఆకర్షణలు**

| | |
|---|---|
| కమలేశ్వర్ ఆనకట్ట | సోమనాథ్ ఆలయం |
| తులసి శ్యామ్ ఆలయం | దేవలియా సఫారీ పార్క్ |
| గిరిజన స్థావరాలు | జంజీర్ జలపాతం |
| ఉపర్కోట్ కోట | |

**సఫారీ ఎలా చేయాలి?**

గిర్ అభయారణ్యంలో సఫారీ చేయాలనుకుంటే ముందుగానే జీప్ సఫారీని ఆన్లైన్లో బుక్ చేసుకోవాలి. పార్క్ లోపలికి ప్రవేశించేటప్పుడు ఐడీ ప్రూఫ్లను చూపించాలి. జంగిల్ సఫారీ వైపు వెళ్లేటప్పుడు సౌకర్యవంతమైన దుస్తులను ధరించాలి. పార్క్లోపల ధూమపానం, మద్యపానం నిషేధించారు.

**ప్రాజెక్ట్ లయన్ఆ**

ఆసియాటిక్ సింహాల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం 'ప్రాజెక్ట్ లయన్' కింద రూ.2,900 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసింది. ప్రస్తుతం గుజరాత్ లోని తొమ్మిది జిల్లాల్లోని 53 తాలూకాల్లో ఆసియా సింహాలు దాదాపు 30,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నివసిస్తున్నాయని ప్రభుత్వం ప్రకటించింది. జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాల్య వద్ద 20.24 హెక్టార్లకు పైగా భూభాగంలో వన్యప్రాణుల వైద్య నిర్ధారణ, వ్యాధి నివారణ కోసం 'నేషనల్ రెఫరల్ సెంటర్'ను ప్రభుతం ఏర్పాటు చేయనుంది.







# వెంటనే పిల్లల్ని కనండి!

- తమిళ ప్రజలకు సీఎం స్టాలిన్ పిలుపు
- లేకుంటే లోక్ సభ స్థానాలు కోల్పోతామని హెచ్చరిక



చెన్నై : తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, కేంద్రం చేపడుతున్న లోక్ సభ స్థానాల పునర్విభజన వల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరిం చారు. జనాభా ఆధారంగా సీట్ల పునర్విభజన జరిగితే తమిళనాడు కు సీట్లు తగ్గే ప్రమాదం ఉందని, దీన్ని నివారిం చేందుకు కొత్తగా వివాహం చేసుకున్న వారు వెంటనే పిల్లలను కనాలని కోరారు. ఈ డీలిమిటేషన్ పై చర్చించేందుకు మార్చి 5న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. కొత్తగా పెళ్లైన వాళ్లు వెంటనే పిల్లల్ని కనాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పిలుపునిచ్చారు. తమిళనాడుపై కత్తి వేలాడుతోందని, పిల్లల్ని ఎక్కువగా కనకపోతే రాష్ట్రం రాజకీయంగా తీవ్రంగా నష్టపోతుందని కూడా స్టాలిన్ తమిళ ప్రజలను హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం లోక్సభ స్థానాల పునర్విభజన చేపడుతున్న నేపథ్యంలో స్టాలిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. జనాభా ప్రతిపదికన లోక్ సభ నియోజకవర్గాలను పునర్విభజన చేయాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ లోక్సభ నియోజక వర్గాల డీలిమిటేషన్ వల్ల తమిళనాడుకు లోక్సభ సీట్లు తగ్గుతాయని, దాంతో రాజకీయంగా తమిళనాడు ప్రాధాన్యత కోల్పోతుందని సీఎం స్టాలిన్ అన్నారు. ఈ అఖిలపక్ష సమావేశానికి ఎన్నికల కమిషన్ వద్ద నమోదైన 40 రాజకీయ పార్టీలను ఆహ్వానించినట్లు సీఎం తెలిపారు. అహం పక్కనపెట్టి ఈ సమస్యపై అంతా కలిసి రావాలని కూడా పిలుపు నిచ్చారు. అఖిలపక్ష నిర్వహించిన తర్వాత అందరి అభిప్రాయాలు తీసుకొని, ఈ లోక్సభ నియోజకవర్గాల డీలిమిటేషన్పై ముందుకు వెళ్తామని స్టాలిన్ వెల్లడించారు.

# రామమందిరమే టార్గెట్

- గుజరాత్ ఎటీఎస్ వలలో టెర్రరిస్టు..
- ఉత్తరప్రదేశ్‌కు చెందిన 19 ఏళ్ల అబ్దుల్ రెహ్మాన్‌గా గుర్తింపు
- స్వాధీనం చేసుకున్న గ్రెనేడ్‌ల నిర్వీర్యం



న్యూఢిల్లీ: గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (హర్యానాలోని ఫరీదాబాద్లోని పాలి ఏరియాలో ఒక టెర్రరిస్టును అరెస్టు చేసింది. అతని నుంచి రెండు గ్రెనేడ్‌లు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకుంది. కేంద్ర ఏజెన్సీలు, ఫరీదా బాద్ ఎస్‌టీఎఫ్ సహకారంతో గుజరాత్ ఏటీఎస్ ఈ గాలింపు చర్యలు చేపట్టింది. రామమందిరంపై దాడి చేయడం టెర్రరిస్టు టార్గెట్‌లలో ఒకటిగా ఉన్నట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. ఫరిదాబాద్లో అరెస్టయిన వ్యక్తిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన 19 ఏళ్ల అబ్దుల్ రెహ్మాన్‌గా గుర్తించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గ్రెనేడ్‌లను నిర్వీర్యం చేశారు. రెహ్మాన్‌కు టెర్రరిస్టు సంస్థలతో ఉన్న సంబంధం, అతని టార్గెట్‌కు సంబంధించి మరింత సమాచారం రాబట్టేందుకు అతన్ని గుజరాత్‌కు తరలిస్తున్నరు. రెహ్మాన్ అరెస్టుతో భారీ ఉగ్రదాడి కుట్ర భగ్నమైనట్టు చెబుతున్నారు. కాగా, గుజరాత్ ఏటీఎస్ చేపట్టిన ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్టు అధికారులు చెప్పారు.

# పుతిన్ కంటే వలసదారులే డేంజర్

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ (Putin) కంటే అక్రమ వలసదారులతోనే ముప్పు ఎక్కువ అని అన్నారు. ఈ మేరకు ట్రూత్ సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. "మనం పుతిన్ గురించి ఎక్కువ ఆందోళన చెందాల్సిన పని లేదు. మన దేశంలోకి ప్రవేశించే రేప్ గ్యాంగ్స్, డ్రగ్ లార్డ్స్, హంతకులు, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిపైనే ఎక్కువగా దృష్టిసారించాలి. అప్పుడే మనకు ఐరోపా లాంటి పరిస్థితి ఉండదు" అని ట్రంప్వ్యా ఖ్యలు చేశారు. రెండోసారి అమెరికా పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. తమ దేశంలో ఉండటానికి సరైన పత్రాలు లేని, అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన వారిని ట్రంప్ వెనక్కి పంపుతున్నారు. ఈ క్రమంలో ఆయన అనుసరిస్తోన్న విధానాలపై నిరసన వ్యక్తమవుతోన్నా వెనక్కి తగ్గడం లేదు. దీంతో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆయా దేశాలకు పంపేందుకు వాణిజ్య, సైనిక విమానాలను అమెరికా వినియోగిస్తోంది. తన పాలనలో ఎవరైనా చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే పెద్ద మొత్తంలో జరిమానాలు, తక్షణ బహిష్కరణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ట్రంప్ ప్రకటనను పలు వార్తాసంస్థలు తప్పుబట్టాయి. అమెరికా కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ విడుదల చేసిన డేటాను ఫాక్స్ న్యూస్ పంచుకుంది. బైడెన్ అధికారంలో ఉన్న చివరి వారంలో దాదాపు 20,086 మంది అక్రమ వలసదారులను గుర్తించినట్లు పేర్కొంది.

# బీజేపీతో పొత్తు ప్రసక్తే లేదు

## కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా

న్యూఢిల్లీ: బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) నేత, జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు. ప్రస్తుతం అలాంటి ప్రణాళికలేమీ లేవని తేల్చి చెప్పారు. కశ్మీర్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్సీ సొంత రాజకీయ దృక్పదానికే కట్టుబడి ఉందని నొక్కి చెప్పారు. 'బీజేపీతో ఎలాంటి పొత్తూ లేదు. అది అవసరం కూడా లేదు. తమ పార్టీ ఆలోచన లు భిన్నంగా ఉంటాయి. జమ్మూ కశ్మీర్ విషయంలో. భాగస్వామ్యం కోసం ఎటువంటి అవకాశం లేదు' అని తెలిపారు. కశ్మీర్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరలోనే నెరవేర్చుతుందని ఆశిస్తున్న ట్టు చెప్పారు. కాగా, బీజేపీ ఎమ్మెల్యే ఆర్ఎస్ పఠానియా జమ్మూ కశ్మీర్ లో పొత్తులపై మాట్లాడారు. ఎన్సీతో పొత్తు పెట్టుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఒమర్ అబ్దుల్లా క్లారిటీ ఇచ్చారు. అనంతరం అసెంబ్లీలో మాట్లాడిన ఒమర్ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ప్రశంస ల వర్షం కురిపించారు. పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు జనరల్ పర్వేజ్ ముషారఫ్ మన్మోహన్ కశ్మీర్ సమస్యను పరిష్కరించడంలో గణనీయమైన పురోగతి సాధించారని కొనియాడారు. 'మన్మోహన్ హయాంలో వర్కింగ్ గ్రూపులు ఏర్పడ్డాయి. కశ్మీరీ పండిట్లకు ఉద్యోగాలు సృష్టించారు. జగ్తి టౌన్షిప్ ఆయన కాలంలోనే ఏర్పడింది.

# పోలీసులూ! వాక్ స్వాతంత్ర్యాన్ని అర్థం చేసుకోండి

- భావప్రకటనా స్వేచ్ఛ పై స్పష్టంగా ఉండాలి
- ప్రజా ప్రయోజన వాజ్యంలో సుప్రీం కోర్టు వ్యాఖ్యానాలు
- అసభ్య పదాజాలం వాడటం సహేతుకం కాదు
- మీడియా కూడా తనకు తాను పరిమితులు విధించుకోవాలి



న్యూఢిల్లీ: భావప్రకటనా స్వేచ్ఛకు సంబంధిం చి సుప్రీం కోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అయ్యిందని, పోలీసులు కనీసం ఇప్పుడైనా వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛను అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించింది. రెచ్చగొట్టే పాటను షేర్ చేశారనే ఆరోపణలపై నమోదైన కేసును కొట్టేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్గఢీ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ విధంగా స్పందించింది. ఈ కేసు తీర్పును రిజర్వ్ చేసింది. గుజరాత్ జామ్ నగర్ లో ఇటీవల జరిగిన ఓ సామూహిక వివాహాల కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్గఢీ పాల్గొన్నారు. అనంతరం ఓ పద్యంతో కూడిన వీడియోను తన సామాజిక మాధ్యమ ఖాతాలో షేర్ చేయడం వివాదాస్పదమైంది. ఆ పాట ప్రజలను రెచ్చగొట్టేలా ఉందని పేర్కొంటూ జనవరి 3న ఎంపీపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ ఐఆర్ ను కొట్టివేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎంపీ తొలుత గుజరాత్ హైకోర్టును ఆశ్రయించినప్పటికీ.. అక్కడ ఆయనకు ఊరట లభించలేదు. దీంతో ప్రతాప్గఢీ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ ను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) కింద భావప్రకటనా స్వేచ్ఛ, ప్రాథమిక హక్కు పరిరక్షణ ప్రాముఖ్యతను మరోసారి వివరించింది. అది కేవలం పద్యం మాత్రమేనని, అనువాదంలో కొంత సమస్య ఏర్పడి ఉండవచ్చని అభిప్రాయపడింది. ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసే ముందు పోలీసులు కొంత సున్నితత్వాన్ని ప్రదర్శించాలని పేర్కొంది. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75ఏళ్లు అవుతుండగా.. కనీసం ఇప్పటికైనా భావప్రకటనా స్వేచ్ఛ గురించి పోలీసులు అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించింది. వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచింది.

### బీసీల సామజిక, ఆర్థిక, రాజకీయ విముక్తి కోసం

# బీసీ ఆజాది ఫెడరేషన్

- మహనీయుల స్ఫూర్తితో పోరాటాలు
- నల్ల నరసింహులు, దొడ్డి కొమురయ్య, సర్దార్ సర్వాయి పాపన్న,
- ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు
- బలమైన సంస్థ నిర్మాణంతో పోరాటం
- బీసీ రిజర్వేషన్ల తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ తో ఆమరణ దీక్షకు దిగిన జక్కని సంజయ్
- పట్టు వదలని విక్రమార్కునిలా సైదాంతిక సిద్ధాంతంతో దూసుకెళ్తున్న సంజయ్
- బీసీ గణన చేపట్టడంలో బీసీ ఆజాద్ ఫెడరేషన్ పోరాటంతో దిగివచ్చిన ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న నేటికీ బీసీల ఆర్థిక, విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, సామాజిక రంగాలలో వెనుకబాటు నుంచి విముక్తి కలుగలేదని పోరాటాల ద్వారానే బీసీలను రాజులను చేసే అవకాశం ఉందని బీసీల వెనుకబాటు తనం నుంచి విముక్తి కోసం బీసీ ఆజాది ఫెడరేషన్ ఏర్పాటు చేసినట్లు సూర్య ప్రతినిధితో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు, బీసీల కులాల జాబితాలోని పద్మశాలి కులానికి చెందిన జక్కని సంజయ్ కుమార్ విద్యార్థి దశ నుంచే అనేక సామాజిక రుగ్మతల్ని ఎదుర్కొని సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారు, ఉద్యమకారుడిగా ప్రశ్నించే గొంతుకగా నిత్యం పోరాటాలలో ఉండే జక్కని సంజయ్ కుమార్ కుమార్ గతంలో కేసిఆర్ పై బీఎస్పీ నుంచి పోటీ చేసి యుక్త వయసులోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పై పోటీ చేసిన రికార్డు సాధించారు, తద్వారా తన యొక్క పోరాట పటిమను నిరూపించుకున్నారు, విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పని చేసిన జక్కని సంజయ్ అనేక కేసులను ఎదుర్కున్నారు, లాఠీ దెబ్బలు తిన్నారు, తెలంగాణ ఉద్యమ చరిత్రలోనే అత్యధిక రోజులు 1780 రోజులు తెలంగాణ ఉద్యమ రిలే దీక్ష శిబిరాన్ని పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ లో తన గురువు పారుపల్లి వైకుంఠ పతితో కలిసి నిర్వహించారు, గత 13 సంవత్సరాలుగా బీసీల హక్కుల కోసం పోరాటాలు చేస్తూ అనేక బీసీల సమస్యల పరిష్కారం కోసం పని చేశారు, గల్లి నుంచి డిల్లీ వరకు పోరాటాలు నడిపిన జక్కని సంజయ్ పలుమార్లు డిల్లీ స్థాయి పోరాటాలలో అరెస్టుల పాలు అయినారు, గంటలో బీఎస్పీలో పని చేసిన ఆయన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎదిగి బహుజన నేతగా గుర్తింపు పొందారు, బీసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాట బాటసారిగా పని చేస్తున్న సంజయ్ కుమార్, గతంలో చేసిన 12 రోజుల ఆమరణ దీక్ష బీసీ ఉద్యమాన్ని ఉదృతం చేసింది, ఉద్యమానికి పురుడు పోసింది. గ్రామ గ్రామాన కమిటీల ఏర్పాటు, బీసీల చైతన్యంతో పోరాటం, బీసీల హక్కుల సాధన కోసం 10రోజుల ఆమరణ దీక్ష చేసిన తెగింపు, కులాల వారిగా ప్రతి సమస్యపై పోరాటం. ఉద్యమకారుడు ప్రశ్నించే గొంతుక జక్కని సంజయ్ కుమార్ కుమార్ అధ్యక్షులుగా ఏర్పాటు. గతంలో కేసిఆర్ పై బీఎస్పీ నుంచి పోటీ, విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమంలో



కేసుల పాలు, 13 సంవత్సరాలుగా బీసీల హక్కుల కోసం పోరాటం, పలుమార్లు డిల్లీ స్థాయిలో పోరాటాలు, అరెస్టులు. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎదిగి బహుజన నేతగా గుర్తింపు పొందిన సంజయ్ కుమార్. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్న నేటికీ బీసీల ఆర్థిక, విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, సామాజిక రంగాలలో వెనుకబాటు నుంచి విముక్తి కలుగలేదని పోరాటాల ద్వారానే బీసీలను రాజులను చేసే అవకాశం ఉందని బీసీల వెనుకబాటు తనం నుంచి విముక్తి కోసం బీసీ ఆజాది ఫెడరేషన్ ఏర్పాటు చేసినట్లు సూర్య ప్రతినిధితో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు. బీసీ ఆజాది ఫెడరేషన్ ప్రతి బీసీ కులంలో ఉన్న బీసీలకు అండగా ఉంటూ సమస్యల



పరిష్కారం చూపుతూ న్యాయ పరమైన బలాన్ని చేకూరుస్తు, బీసీల హక్కుల కోసం, సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు కొనసాగిస్తుంది, జక్కని సంజయ్ కుమార్ తో పాటు రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యసబట్టు మధుసూదన్ రాజు, జీనుకల లక్ష్మణ్ రావు, గజావెల్లి మనోహర్, ఉత్తర తెలంగాణ ఇన్చార్జి చిలకమరి శ్రీనివాస్, మరియు సాంస్కృతిక విభాగం కన్వీనర్ గా సంపత్ ముదిరాజు, విద్యార్థి విభాగం కన్వీనర్ గా పంజల రేవంత్ గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలుగా చిందం సునీత లు సంస్థగత నిర్మాణం కోసం పని చేస్తున్న నిత్యం పోరాటాలలో కొనసాగుతున్నారు. బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేపట్టి పలు విజయాలు సాధించారు, అందులో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేటర్, మానకొండూర్ ఎంపీపీ లు బీసీ మహిళా రిజర్వుడు స్థానంలో రెడ్డి సామాజికవర్గానికి చెందిన నాయకులు తప్పుడు ధృవీకరణ పత్రలలో పోటీ చేసి విజయం సాధించగా వారిని తొలగించాలని పోరాటం చేశారు, బీసీ వసతి గృహాల పెంపు కోసం పోరాటం చేసారు, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలలో బీసీలకు రిజర్వేషన్ కోసం పోరాడారు విజయం సాధించారు, కరీంనగర్ వరంగల్ హైవే 563 నిర్మాణం కోసం పోరాడి విజయం సాధించారు, మొలంగూర్ చారిత్రక ఖిల్లా గ్రానైట్



వ్యాపారులు టెండర్లు కోరగా ఖిల్లా అభివృద్ధి కోసం పోరాడి పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి కారణమైనారు, స్కాలర్షిప్, పెండిగ్ ఫీజు బకాయిల కోసం పోరాటాలు చేసి విజయం సాధించారు, బీసీల హక్కుల కోసం, విద్యార్థుల కోసం అనేక పోరాటాలు చేశారు. జనాభా ప్రకారం బీసీలు సగ భాగంగా ఉన్నప్పటికీ అడుగడుగున ఇబ్బందులు, నష్టాలు, అవమానాలు, భాధలు ఎదుర్కొంటున్నారు, బీసీ మహిళల మనలకు రక్షణ లేకుండా పోతుంది, బీసీ యువత ఉధ్యోగ్గాల్లో తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు, వాటిపై పోరాటం చేయకుండా కావలసిన హక్కులను సాధించలేము, పోరాడినిదే సంకెళ్లు తెగవు అనే సిద్ధాంతంతో బీసీలకు, బీసీ కులాలకు, బీసీ మహిళల మాన, ప్రాణాలకు రక్షణగా పోరాటాలను చేయడానికి పూలే, అంబేద్కర్, పెరియార్, సర్వాయి పాపన్నల పోరాటాల ఆదర్శంగా బీసీ ఆజాది ఫెడరేషన్ పోరాటాలు చేస్తుంది, దోపిడీపై, పిడనపై, వివక్షపై, అణిచివేతపై వ్యతిరేకంగా విసునూరు దొరలపై పోరాడిన పోరాట యోధులు నల్ల నరసింహులు, దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న ముదిరాజు, ఒడ్డే ఓబన్న, కొమురం భీమ్, చాకలి ఐలమ్మ, కొండ లక్ష్మణ్ బాపూజీ ల స్ఫూర్తితో బీసీ జాతికి అండగా ఉండడానికి ఆజాది పోరాట నిర్మాణం చేస్తున్నామని ఎక్కడైతే బీసీలకు నష్టాలను జరుగుతున్నాయో అక్కడ బీసీ ఆజాది ఫెడరేషన్ పోరాటాలను చేస్తుందని వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు.





# విద్యాసంవత్సరం ప్రారంభం లోపే మెగా డీఎస్సీ : లోకేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కూటమి గత ఎన్నికల్లో ఇచ్చిన మెగా డీఎస్సీ హామీ ఇప్పటివరకూ అమలు కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేబినెట్ లో మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఖాళీల భర్తీపై సీఎం చంద్రబాబు సంతకాలు కూడా చేశారు. అయినా ఇప్పటివరకూ ఆ హామీ అమలు కాలేదు. దీంతో అభ్యర్థులు ఆశగా ఎదురు చూస్తున్నారు. వీరికి ఇవాళ మరోసారి విద్యామంత్రి నారా లోకేష్ అసెంబ్లీ వేదికగా కీలక హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టుల భర్తీకి త్వరలోనే మెగా డీఎస్సీ ప్రకటిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో ప్రకటించారు. వైసీపీ ఎమ్మెల్యేలు తాటిపర్తి చంద్రశేఖర్, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి , రేగం మత్స్యలింగం, బి.విరూపాక్షి పంపిన ప్రశ్నకు మంత్రి లోకేష్ అసెంబ్లీలో సమాధానమిచ్చారు.
ఈ సందర్భంగా మెగా డీఎస్సీ నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు లోకేష్ తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి టీచర్ల ఖాళీలు భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు చెప్పిన నేపథ్యంలో లోకేష్ ఈ ప్రకటన చేశారు.గతంలో 30 ఏళ్లలో టీడీపీ ప్రభుత్వాల హయాంలో 13 డిఎస్సీలను నిర్వహించారు. ఇందుల 1,80,272 టీచర్ పోస్టులను భర్తీచేశారు. రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ లో 2014-19 మధ్య చంద్రబాబునాయుడు నేతృత్వంలోని టిడిపి ప్రభుత్వం 2014,18,19లలో మూడు డిఎస్సీల నిర్వహణ ద్వారా 16,701 టీచర్ పోస్టులను భర్తీచేసింది. ఇందుకు సంబంధించిన పూర్తిస్థాయి గణాంకాల వివరాలను అసెంబ్లీకి మంతి అందజేశారు.

# పగటి పూటే రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరా



## వ్యవసాయ కనెక్షన్లకు, ఉచిత విద్యుత్‌కు రూ.12,400 కోట్ల వ్యయం

● కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే రైతులకు 22,709 కనెక్షన్ల ఏర్పాటు
● ఇప్పటి వరకు 69,975 వ్యవసాయ కనెక్షన్ల మంజూరు ● ఇప్పటికే లక్ష పీఎం కుసుమ్ కనెక్షన్లు, కేంద్ర సహకారంతో త్వరలో 2 లక్షలు ● విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అమరావతి: రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా... అన్నదాతలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శాసనసభలో విద్యుత్ శాఖకు సంబంధించి గౌరవ సభ్యులు బత్తుల బలరామకృష్ణ, ఉగ్ర నరసింహారెడ్డి, బండారు సత్యానందరావులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి సోమవారం సభలో సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు, ఉచిత విద్యుత్ కు ఏడాదికి రూ.12,400 కోట్లకు పైగా వ్యయం చేస్తుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే 22,709 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని తెలిపిన మంత్రి గొట్టిపాటి... మొత్తం 69,975 కనెక్షన్లను మంజూరు చేశామని స్పష్టం చేశారు. ఒక్కో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం కూటమి ప్రభుత్వం రూ.2.60 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా వివరించారు. డిస్కంల్లో విద్యుత్ ఉపకరణాల ధరలు తేడా ఉండడంపై గౌరవ సభ్యులు మాట్లాడిన విషయంపై మంత్రి గొట్టిపాటి స్పందించారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిందని మంత్రి విమర్శించారు. స్థంబాలు, ట్రాన్స్ మిషన్ లైన్లను అత్యధిక ధరలకు కొనుగోలు చేయడంతో మూడు డిస్కంల పరిధిలోని ధరల్లో వ్యత్యాసం ఏర్పడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉపకరణాల కొనుగోలు ధరల్లో మార్పులు లేకుండా స్థిరీకరిస్తున్నట్లు స్పష్టం చేశారు.

పగటి పూటే రైతులకు 9 గంటల నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా...

పీఎం కుసుమ్ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో... రైతులకు పగటి పూట పూర్తి స్థాయి విద్యుత్ సరఫరాలో కొన్ని ఆటంకాలు ఏర్పడిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి సభలో ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో... ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం పీఎం కుసుమ్ పథకం ద్వారా అతి త్వరలోనే రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను నిరంతరాయంగా అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో సుమారు 4.50 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అవసరం అని అంచనా వేసిన మంత్రి... ఇప్పటికే లక్ష పీఎం కుసుమ్ కనెక్షన్లకు మంజూరయ్యాయని తెలిపారు. మరో రెండు లక్షల కనెక్షన్లకు సంబంధించి కేంద్రం సానుకూలంగా స్పందించిందన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే టెండర్ల ప్రక్రియ మొదలు పెడుతున్నామని ఆయన తెలిపారు.

అల్యూమినియం ట్రాన్స్ ఫార్మర్లతో దొంగతనాలకు అడ్డుకట్ట...

రైతులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలనూ పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. లో ఓల్టేజ్ తో పాటు అధిక లోడ్ సమస్యలను పరిష్కరించేందుకు మూడు డిస్కంల పరిధిలో త్వరలోనే 70 సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా పల్నాడు, ప్రకాశం, బాపట్ల ప్రాంతాల్లో జరుగుతున్న ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలను నిలువరించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ట్రాన్స్ ఫార్మర్లలో ఉండే రాగి వైరు కోసమే దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. ఇకపై అల్యూమినియం ట్రాన్స్ ఫార్మర్లను వినియోగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అదే విధంగా ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాల విషయంలో వెంటనే కేసులు నమోదు అయ్యేలా చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించామని మంత్రి గొట్టిపాటి సభకు వివరించారు. రాబోయే వ్యవసాయ సీజన్ సమయానికి రైతులకు విద్యుత్ శాఖ పరంగా ఎటువంటి ఇబ్బందీ లేకుండా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు.

# వక్ఫ్ బోర్డ్‌కు ఆదాయాన్ని పెంచుతాం

● ఆస్తులను పరిరక్షించి, అభివృద్ధి పరుస్తాం ● షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్
● హైదరాబాద్‌లో ఏపీ వక్ఫ్ బోర్డ్ ఆస్తులను పరిశీలించిన అబ్దుల్ అజీజ్.



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హైదరాబాద్ నగరంలోని బీకే గూడా, ఎస్సార్ నగర్, హిమాయత్ నగర్ లలో గల కర్నూల్ అంజుమన్ – ఏ – ఇస్లామియా కు సంబంధించిన వక్ఫ్ ఆస్తులను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. బి.కె గూడా నందు గల 3.40 ఎకరాల వక్ఫ్ భూమిని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, రాగ్ పికర్స్ వారు ఆక్రమించారని ఆయన తెలిపారు. ఆక్రమణకు గురైన వక్ఫ్ భూమిని అబ్దుల్ అజీజ్ పరిశీలించారు. పరిశీలన అనంతరం ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ లో ఏపీ వక్ఫ్ బోర్డ్ కు చెందిన స్థలంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డంపింగ్ యార్డ్ నిర్వహిస్తుందని తెలిపారు. దీనిపై జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి త్వరితగతిన ఇక్కడి నుండి డంపింగ్ యార్డ్ ను తరలిస్తామని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ తరలించిన అనంతరం ఇక్కడ పెద్ద ఎత్తున ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. అలాగే హిమాయత్ నగర్ లో గల పాత షాపింగ్ కాంప్లెక్స్ లను నూతనంగా అభివృద్ధిపరిచి సర్వాంగ సుందరంగా తయారుచేస్తామని తద్వారా వక్ఫ్ బోర్డ్ కు ఆదాయాన్ని పెంచుతామని స్పష్టం చేశారు. వీటికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను తక్షణమే ప్రారంభించి అందుకు అనుగుణంగా బృహత్తర ప్రణాళిక రూపొందించాలని వక్ఫ్ బోర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అబ్దుల్ ఖాదీర్ కు అబ్దుల్ అజీజ్ సూచించారు.

# 2027 జూలై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు



● మహా కుంభమేళాకు ధీటుగా గోదావరి పుష్కరాలు జరపాలనేది ముఖ్యమంత్రి ఆశయం ● ఇప్పటి నుంచే పక్కా ప్రణాళిక, శాఖల మధ్య సమన్వయం తో ముందుకెళ్లాలని సూచన ● అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నిమ్మల

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పంచభూతాలలో ఒకటైన జలాన్ని కూడా దైవ స్వరూపంగా భావించే సంస్కృతి, ఆచారం మనది, అలాంటి జల ప్రవాహాలకు నెలవైన పుణ్య నదులలో పుష్కర స్నానమాచరించడం పరమ పవిత్రమని మన పురాణాలు చెబుతున్నాయని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 12 రోజులు పాటు జరిగే పుష్కరాల్లో స్నానం ఆచరిస్తే 12 సంవత్సరాలు పాటు 12 నదుల్లో స్నానం చేసిన పుణ్యఫలం దక్కుతుందనేది మన నమ్మకమని, భారతీయ సంస్కృతిలో గంగానదికి ఎంతో పురాణ ప్రాశస్త్యం ఉందన్నారు.. భారతదేశంలో గంగా నది తర్వాత అంతటి గొప్ప ప్రాశస్త్యం ఉన్న నది గోదావరి అని తెలిపారు.. అందుకనే గోదావరిని దక్షిణ గంగ అని కూడా పిలుస్తారని చెప్పారు. గోదావరి నదికి 2027 జూలై 27 నుంచి ఆగస్టు మూడో తేదీ వరకు పుష్కరాలు జరుగనున్నాయని, రెండేళ్ల వ్యవధి ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి సూచన మేరకు ఇటీవలనే రాజమండ్రిలో పుష్కరాల సన్నాహక సమావేశం జరిపామని చెప్పారు. . వివిధ అంశాలను చర్చించామని అసెంబ్లీలో వివరించారు. 2003 లోను 2015 లోనూ గోదావరి పుష్కరాలు నిర్వహించిన భాగ్యం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. వీటి నిర్వహణలో ఆయనకు అపార అనుభవం ఉంది. అలాగే దేశ స్థాయిలో ఇటీవల జరిగిన ప్రయాగరాజ్ మహా కుంభమేళ అనుభవ పాఠాలు, సమర్థ నిర్వహణ మనకు ఆలంబన కానున్నాయి. 2015 గోదావరి పుష్కరాల్లో 37 పనులను 117 కోట్లతో చేసాం.3625 మీటర్ల పొడవున 145 ఘాట్లను గుర్తించాం. అలాగే పశ్చిమగోదావరి జిల్లాలో2,452 మీటర్ల పొడవునా 98 ఘాట్లను గుర్తించాము. ఘాట్ల నిర్మాణము, మరమ్మత్తులు, వాటర్ మేనేజ్మెంట్, ఇన్ఫ్లో, అవుట్ ఫ్లోలు మాత్రమే ఇరిగేషన్ శాఖ చూస్తుంది. నిర్వహణ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ చూస్తుంది.పుష్కరాలకు సంబంధించి ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖలే కాకుండా హోమ్, ఎండోమెంట్, పురపాలక శాఖ, ఆర్ అండ్ బి, ఫిషరీస్, పౌరసరఫరాలు, పర్యాటక శాఖలు పాలుపంచుకుంటాయి. ఈ శాఖలన్నీ తరచూ సమన్వయ సమావేశాలు జరుపుకుంటూ సమర్థంగా, ప్రణాళిక బద్దంగా ముందుకెళ్లి గోదావరి పుష్కరాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు మంత్రి నిమ్మల చెప్పారు. సోమవారం నాటి అసెంబ్లీ సమావేశంలో సభ్యులు రాజమండ్ర అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు,. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ లు వచ్చే పుష్కరాలకు సంబంధించి అడిగిన ప్రశ్నలకు, చేసిన సూచనలకు మంత్రి నిమ్మల స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు. 1.2 కిలోమీటర్లు పొడవున్న కోటిలింగాల రేవు ఘాట్ వంటి పుష్కర పనులు శాశ్వత ప్రాతిపదికన చేయాలని రాజమండ్ర ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సూచించగా అందుకు మంత్రి అంగీకరించారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ గోదావరి పుష్కరాలను రాజమండ్ర కే పరిమితం చేయకుండా కోనసీమ ప్రాంతంలో గోదావరి పాయలు, అనేక దేవాలయాలు ఉన్నందున కోనసీమ కు కూడా విస్తరిస్తే జన సంద్రాన్ని విభజించినట్లు అవుద్దని చేసిన సూచనకు మంత్రి సానుకూలంగా స్పందించారు.కొవ్వూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 30 కిలోమీటర్ల గోదావరి తీరం ఉందని.. అందువల్ల పుష్కరాలకు సంబంధించి కొవ్వూరు ప్రాశస్త్యాన్ని గుర్తు చేశారు. కొవ్వూరు గోష్పాద క్షేత్రానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అంశాన్ని ఆయన నొక్కి చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కొవ్వూరు ప్రాంతం వైపు పుష్కర భక్తులకు, యాత్రికులకు ఆర్డబ్ల్యూఎస్ ద్వారా మంచినీటి సదుపాయం పకడ్బందీగా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే దేవాదాయ శాఖ ద్వారా అనేక దేవాలయాలను ఆధునికరించటం, స్వల్ప మరమ్మతులు చేయటం, రంగులు వేయడం వంటి పనులు ఇప్పటి నుంచే చేసుకుంటే బాగుంటుందని సూచించారు.తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పుష్కర దారులన్నీ ఇప్పటి నుంచే మరమ్మతులు చేయాలని సూచించారు. ప్రత్యేకించి తాడేపల్లిగూడెం-రాజమండ్రి (వయా నిడదవోలు) పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. సభ్యుల సూచనలను ఆయా శాఖల మంత్రుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్తానని నిమ్మల హామీ ఇచ్చారు.



# ప్రధాని నరేంద్రమోడీ బీసీల పక్షపాతి

● బీసీల సమస్యల పరిష్కారానికి కృషి ● బీసీల డిమాండ్లు న్యాయమైనవే
● బీసీ మహిళా భేరీ పోస్టర్‌ను ఆవిష్కరించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రధాని నరేంద్రమోడీ బీసీల పక్షపాతి అని, బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. ప్రధాని నాయకత్వంలో కేంద్రప్రభుత్వం మహిళా బిల్లును ఆమోదించిన విషయాన్ని గుర్తు చేశారు. సోమవారం మార్చి 18, 19న ఢిల్లీలో జరుగనున్న బీసీ మహిళా భేరీ పోస్టర్ను కేంద్ర మంత్రి ఆవిష్కరించారు. జాతీయ బీసీ మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు మట్టా జయంతి గౌడ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు జనాభా ప్రకారం సబ్–కోటా ఇచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. మహిళ బిల్లులో బి.సి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్థకత లేదన్నారు. ఇప్పటికే మహిళ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. లోక్ సభలో కూడా పెట్టి పూర్తి చేసేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళా బిల్లు గురించి గొంతులు చించుకొని మాట్లాడే రాజకీయ పార్టీల నాయకులు బి.సి మహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నిస్తున్నాం. బి.సి.లంటే చిన్న చూపా? అసెంబ్లీ లో మొక్కుబడిగా తీర్మాణం చేసి చేతులు దులుపుకుంటే సరిపోతుందా? అని ఆయన ప్రశ్నించారు. మహిళ బిల్లు పాస్ కావాలంటి బి.సి మహిళలకు సబ్–కోటా ఇవ్వక తప్పదు. జనాభాలో సగం ఉన్న బి.సి. మహిళలకు కోటా ఇవ్వకుండా మహిళల గురించి మాట్లాడటం అన్యాయమన్నారు. మహిళ బిల్లులో రాజకీయ రిజర్వేషన్ల తో పాటు విద్యా ఉద్యోగాలలో కూడా 50 శాతం రిజర్వేషన్ల ను ప్రవేశపెట్టాలని కోరారు రాజకీయ రిజర్వేషన్ల ను పెడితే 180 మంది మహిళలు పార్లమెంటులో సభ్యులవుతారు. కాని ఉద్యోగాలలో రిజర్వేషన్లు పెడితే కేంద్ర ప్రభుత్వం లోని 54 లక్షల ఉద్యోగాలలో, 27 లక్షల ఉద్యోగాలు, 29 రాష్ట్రాలలో కలిపి ఒక కోటి 80 లక్షల ఉద్యోగాలలో 90 లక్షల ఉద్యోగాలు మహిళలకు దక్కుతాయని అన్నారు. మహిళలకు రక్షణ కోసం ఇప్పటికీ అనేక చట్టాలు ముఖ్యంగా వరకట్న నిషేద చట్టం, అత్యాచార నిరోధక చట్టం, నిర్భయ చట్టం,బాల్య వివాహాల నిరోధక చట్టం, దిశా చట్టం లాంటి 19 చట్టాలు వచ్చినప్పటికి వారి పై అత్యాచారాలు తగ్గలేదు. పురుశాధిక్యత తగ్గలేదు మహిళల రక్షణ కోసం మరిన్ని చట్టాలు తేవలసిన అవసరం ఉందన్నారు. మహిళలను చైతన్యం చేయాలి. అధికారంలో వాటా ఇచ్చేలా బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని బండి సంజయ్ తెలిపారు.

# కాంగ్రెస్ హామీలన్నీ నీటి మూటలే

● మహిళలకు ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న హామీ ఏదీ ● బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం రేవంత్ మాటలు ఉత్తవేనని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు రూ.2500 వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో లక్ష కోట్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ వట్టిదేనని చెప్పారు. మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. జాగృతి మహిళా కార్యకర్తల నుంచి సేకరించిన 10 వేల పోస్టుల కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8న ప్రకటన చేయకపోతే 10 వేల మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామన్నారు. లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని చెప్పారు. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని విమర్శించారు. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. వరంగల్ విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలడి డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాము కూడా కేంద్రానికి లేఖ రాస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న సీఎం ప్రకటనకు, ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంపు పోలిక లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశంలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలుపెడితే ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. 18 ఏండ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. మార్చి 8న ఈ పథకాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతున్నదని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని విమర్శించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలన్నారు. భర్త చనిపోయిన మహిళలకు కొత్తగా పెన్షన్ ఇవ్వడం లేదని చెప్పారు. బీఆర్ఎస్ పాలన ఉన్నప్పుడు వస్తున్న పింఛన్లు మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. కొత్తగా పెన్షన్దారులను నమోదుచేయడం లేదన్నారు. తక్షణమే పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంచడంతోపాటు, అభయ హస్తం నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని విమర్శించారు. నేరాల శాతం 20 శాతం పెరిగాయని డీజీపీ వెల్లడించారు. ఆడబిడ్డలకు రక్షణపై ప్రభుత్వం సమీక్షించి ప్రకటన చేయాలన్నారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కేసీఆర్ కిట్టు కొనసాగించాలని చెప్పారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను పెంచాలన్నారు. మహిళా కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. మహిళా కార్మికులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్మికుల జీతాలను పెంచుతామని హామీ ఇచ్చిన విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం..
వెంటనే అంగన్వాడీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం ధాంబికాలు పలుకుతున్నదని విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే ఆ పోస్టులను సృష్టించారని గుర్తుచేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఆడపిల్లలకు ఫీజు రియింబర్స్మెంట్ చేయడం లేదని, దీంతో తల్లిదండ్రులు వారిని చదువు మానిపిస్తున్నారని తెలిపారు

# ఏయూ వీసీని మర్యాదపూర్వకంగా కలిసిన గంట్ల

## అప్పన్న క్షేత్ర మహాత్యము పుస్తకం బహూకరణ



ఆంధ్ర యూనివర్సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం నూతన ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య,ప్రొఫెసర్ జిపి రాజశేఖర్ ను సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు సోమవారం తన చాంబర్ లో మర్యాదపూర్వక కలిసారు. ఈ సందర్భంగా సింహాచలం దేవస్థానం కు చెందిన పవిత్రంతోపాటు, క్షేత్ర మహత్యం పుస్తకాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. విశ్వవిద్యాలయం వి సి రాజశేఖర్ హయాంలో మరింతగా పురోగాభివృద్ధి సాధిస్తుందని గంట్ల శ్రీనుబాబు ఆకాంక్ష వ్యక్తము చేసారు..ఆచార్య రాజశేఖర్ గణిత మేధావి గా, యంగ్ సైంటిస్ట్ గా ప్రపంచ వ్యాప్తముగా గుర్తింవు పొందారన్నారు..అటువంటి మేధావి సింహాచలం నుంచి ప్రపంచ .వ్యాప్తంగా గుర్తింపు పొందడం తమకు ఏంతో గర్వం గా ఉందన్నారు...

# కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్

● రేవంత్ తప్పిదాల వల్లే ఆర్థిక సంక్షోభం ● ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశిన అసమర్థ సీఎం ● దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారు
● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏడాది క్రితం చెప్పింది.. ఇవాళ అక్షరాలా నిజమైందని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్లో రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారని విమర్శలు చేశారు. దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారని కేటీఆర్ మండిపడ్డారు. గతేడాది 10 శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటని అన్నారు. చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థిక రంగంలో ఈ విధ్వంసమని చెప్పారు. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభమని అన్నారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరమని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి.. ముఖ్యమంత్రి రేవంతడ్డి రాసుకునే చీకటి చరిత్ర ఇదేనా..అని కేటీఆర్ ప్రశ్నించారు.

# రేవంత్‌రెడ్డివి పచ్చి అబద్ధాలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎస్ఎల్బీసీ టన్నెల్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంతడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్రావు ధ్వజమెత్తారు. మీడియాతో హరీశ్రావు మాట్లాడారు. తమ హయాంలో ఎస్ఎల్బీసీ కోసం రూ.3 వేల కోట్లకుపైగా ఖర్చు చేసి 11 కిలోమీటర్లు తవ్వినట్లు చెప్పారు. ఈ విషయంపై ఎక్కడికైనా చర్చకు రమ్మంటే వస్తానన్నారు. తాను చెప్పింది తప్పు అని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు.
నేను ఎంజాయ్ చేయడానికి దుబాయ్ వెళ్లానని సీఎం రేవంతడ్డి అంటున్నారు. నా మిత్రుడి కూతురు పెళ్లి వేడుకకు వెళ్లాను. నేను ఫిబ్రవరి 21వ తేదీన దుబాయ్కి వెళితే 22 ఉదయం ఎస్ఎల్బీసీ ఘటన జరిగింది. అయినా ప్రభుత్వంలో ఉన్న మీరు రెస్క్యూ పనులు చేయాలి. కానీ మమ్ములను అంటే ఎలా? గతంలో కూడా కాళేశ్వరం విషయంలో ఇలాగే మాట్లాడారు. మాకు అప్పగించండి చేసి చూపిస్తాం అంటే తోక ముడిచారు. ఇప్పుడు కూడా మీ వల్ల కాదు అంటే చెప్పండి.. మేము రెస్క్యూ చేసి చూపెడతాం. పది రోజులు అయినా డెడ్ బాడీలు ఇంకా బయటకు తీయలేదు. మృతదేహాలను బయటకు తీసిన తర్వాత కచ్చితంగా డీఎన్ఏ టెస్టు నిర్వహించాలి. మేము వెళితే టన్నెల్ వరకు రానీయలేదు. కానీ బీజేపీ ఎమ్మెల్యేలు వెళితే మాత్రం దగ్గరుండి చూపించారు. ఎస్ఎల్బీసీ ఘటన విషయంలో ముఖ్యమంత్రికి సీరియస్నెస్ లేదు. అందుకే వనపర్తి రాజకీయ కార్యక్రమానికి వెళ్లి.. అక్కడ నుంచి ఎస్ఎల్బీసీ వెళ్లారు. ఈ విషయాలు అన్ని అసెంబ్లీలో ఎండగడతాం. అని హరీశ్రావు తెలిపారు.

# ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## సబితా ఇంద్రారెడ్డి సెటైర్లు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడంగ్పేట మున్సిపల్ కార్పొరేషన్కు చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి డబ్బులు వస్తాయనే ఆశతో అప్పు చేసి ఆడపిల్ల పెళ్లి చేస్తున్నారని అన్నారు. సకాలంలో చెక్కులు అందజేయకపోవడంతో తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీ మేరకు కల్యాణ లక్ష్మి డబ్బులతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు మారడం లేదని ఆరోపించారు. ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉందని విమర్శించారు. ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని రేవంత్ సర్కార్కు సబితా ఇంద్రారెడ్డి సూచించారు. ప్రజాపాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. రాష్ట్రమంతా సమస్యల సుడిగుండంలో ఉందన్నారు. ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కూడా చేయలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉందని మండిపడ్డారు. మాటలు చెప్పుడు తప్ప చేతలు మాత్రం శూన్యమని అన్నారు. అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అర్తల కామేశ్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, సునీత బాలరాజ్, లలిత జగన్, నిర్మలారెడ్డి, అంజయ్య, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో మేధాపాట్కర్

## అడ్డుకున్న పోలీసులు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః సామాజిక కార్యకర్త మేధాపాట్కర్ హైదరాబాద్‌లో ప్రత్యక్షమయ్యారు. చాదర్ ఘాట్లో ఒక ఇంటికి వచ్చారు. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఆమె ఉన్న ఇంటి వద్దకు వచ్చారు. అయితే ఆమె మూసీ సుందరీకరణ ప్రాంతానికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా సమాచారం. ఈ క్రమంలో పోలీసులు మేధాపాట్కర్ను అదుపులోకి తీసుకొని పంపించివేశారు. తాను తన ఫ్రెండ్స్ ఇంటికి మాత్రమే వచ్చానని మేధాపాట్కర్ చెప్పినా పోలీసులు వినలేదు. ఈ ప్రాంతంలో ఉండవద్దంటూ ఆమెను పోలీసులు పంపించి వేశారు. కాగా సామాజిక కార్యకర్త మేధాపాట్కర్ సోమవారం హైదరాబాద్కు వచ్చారు. మూసీ సుందరీకరణ ప్రాంతానికి ఆమె వెళ్లనున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు మేధాపాట్కర్ ఉండే ప్రాంతానికి వెళ్లారు. ఆమెను అదుపులోకి తీసుకుని అనేక ప్రశ్నలు వేశారు. ఈ ప్రాంతంలో ఎవరూ ఉండకూడదని వెళ్లిపోవాలన్నారు. కాగా నర్మదా బచావో అనే నినాదంతో మేధాపాట్కర్ ఓ పర్యావరణ ఉద్యమాన్ని చేపట్టారు. ఆ ఉద్యమంలో భాగంగా ఆమె హైదరాబాద్ వచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.



# ప్రమాదంలో ప్రజాస్వామ్యం



## 'డెమోక్రసీ ఇండెక్స్ 2024' జాబితా ప్రకటన
## లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాలుగా భారత్, అమెరికా, ఫ్రాన్స్

**ప్రపంచంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. "ది ఎకనమిస్ట్" కు చెందిన ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ ఈ విషయాన్ని వెల్లడించింది. ప్రతియేటా ఈ సంస్థ ప్రపంచంలోని 150కి పైగా దేశాల్లో వివిధ విధానాలను అనుసరించి ఆయా దేశాల్లో ఉన్న ప్రజాస్వామ్యాన్ని కొలిచి ర్యాంకులు ప్రకటిస్తోంది. 2006 నుంచి కొనసాగిస్తున్న ర్యాంకులు ప్రకటిస్తున్న ఈ సంస్థ గత ఏడాది 167 దేశాల్లో ప్రజాస్వామ్యాన్ని కొలిచి "డెమోక్రసీ ఇండెక్స్ 2024" జాబితా రూపొందించింది. సున్నా నుంచి 10 వరకు స్కోర్ పెట్టి అత్యధిక స్కోర్ సాధించిన దేశాలకు ఉత్తమ ప్రజాస్వామ్యం కల్గిన దేశాలుగా టాప్ ర్యాంక్ ఇచ్చింది.మరిన్ని వివరాలలోకి వెళితే....**

గత 16 ఏళ్లుగా మొదటి ర్యాంకులో కొనసాగుతున్న నార్వే ఈసారి కూడా 9.81 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలవగా, ఆ తర్వాతి స్థానంలో న్యూజీలాండ్, స్వీడన్ దేశాలు నిలిచాయి. అలాగే ఇండెక్స్‌లో తక్కువ స్కోర్ చేసిన దేశాలను చెత్త ప్రజాస్వామ్య దేశాలుగా పేర్కొంది. ఆ జాబితాలో భారత పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్తాన్ ఉన్నాయి. ఈ దేశాల్లో ప్రజాస్వామ్య విలువలు నానాటికీ క్షీణిస్తున్నాయని కూడా ఈ నివేదిక పేర్కొంది.

### లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాల జాబితాలో భారతదేశం, అమెరికా, ఫ్రాన్స్

ఆసియా దేశాల్లో భారత్ మెరుగైన స్థానంలోనే ఉన్నప్పటికీ.. ప్రపంచవ్యాప్తంగా తయారు చేసిన జాబితాలో 41వ స్థానంలో నిలించింది. మెరుగైన ర్యాంకింగ్‌తో పాటు ప్రతియేటా ప్రజాస్వామ్య విలువలను పెంపొందించుకుంటూ ముందుకెళ్లే దేశాలను సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. అలాకాకుండా ప్రజాస్వామ్య విలువల్లో తేడా వచ్చి ర్యాంకు తగ్గితే.. లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. ప్రస్తుతం భారతదేశం లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాల జాబితాలో ఉంది. ఈ నివేదిక భారతదేశంలో ప్రజాస్వామ్యం గురించి ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఫ్రాన్స్‌ను సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాల జాబితా నుంచి లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాల కేటగిరీ కి తగ్గించగా, 28వ ర్యాంకు పొందిన అమెరికా కంటే 26 పాయింట్లతో కాస్త మెరుగ్గా ఉంది. ఆసియాలో దక్షిణ కొరియా కూడా సంపూర్ణ ప్రజాస్వామ్య కేటగిరీ నుంచి వైదొలిగి సూచికలో 32వ ర్యాంకును పొందింది.దయూరోపియన్ సెంటర్ ఫర్ పాపులిజం స్టడీస్ ప్రకారం, ఎన్నికలు న్యాయబద్ధంగా, స్వేచ్ఛగా జరిగుతూ, ప్రాథమిక పౌర హక్కులను గౌరవి స్తున్నప్పటికీ.. మీడియా స్వేచ్ఛ లేకపోవడం, రాజకీయ ప్రత్యర్థులను, విమ- ర్శకులను స్వల్పంగా అణచివేయడం వంటి పరిస్థితులు ఉంటే ఆ దేశాలను లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాలుగా వర్గీకరిస్తారు. అలాగే ఈ దేశాల్లో రాజకీయ సంస్కృతి అభివృద్ధి చెందకపోవడం, రాజకీయాల్లో తక్కువ భాగస్వామ్యాన్ని కలిగి ఉండడం, పాలన పనితీరులో సమస్యలు కలిగి ఉండడం వంటివి ప్రజాస్వామ్యం గణనీయమైన లోపాలుగా నివేదిక చెబుతోంది.

### యుద్ధంతో ప్రజాస్వామ్యం పతనం

గత కొన్నేళ్లుగా యుద్ధం చేస్తున్న దేశాల్లో ప్రజాస్వామ్య సూచిక క్షీణించింది. రష్యా %-% ఉక్రెయిన్ మధ్య 2022 నుంచి యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం రష్యా డెమోక్రసీ ఇండెక్స్‌లో 150వ స్థానంలో నిలవగా, ఉక్రెయిన్ 92వ స్థానంలో నిలిచింది. రష్యాను నియంతృత్వ దేశంగా పేర్కొనగా.. ఉక్రెయిన్‌ను హైబ్రిడ్ పాలన అమలవుతున్న దేశంగా ఈ నివేదిక వర్గీకరించింది. ఇరాక్ సహా అనేక అరబ్ దేశాలను నిరంకుశ పాలన అమలవుతున్న దేశాలుగా నివేదిక పేర్కొంది. ఈ దేశాల్లో 2012 నుంచి స్కోర్ తగ్గుతోందని.. ఆయా దేశాల్లో సంపూర్ణ రాచరికాలు, నిరంకుశ పాలనతో పాటు కొన్ని దేశాల్లో అంతర్గత ఘర్షణల కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా దేశాల్లో ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాతినిధ్యం అత్యంత అరుదు అని నివేదిక స్పష్టం చేస్తోంది.

### సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాలు (8 కంటే ఎక్కువ స్కోర్ చేసిన దేశాలు)

లోపభూయిష్ట ప్రజాస్వామ్యాలు (6 %-% 8 మధ్య స్కోర్ చేసిన దేశాలు)
హైబ్రిడ్ పాలన కల్గిన దేశాలు (4 నుంచి 6 మధ్య స్కోర్ చేసిన దేశాలు)
నిరంకుశ / నియంతృత్వ దేశాలు (4 లేదా అంతకంటే తక్కువ స్కోర్ కల్గిన దేశాలు)
గత 2 దశాబ్దాల్లో ప్రపంచ సగటు కూడా తగ్గుతోందని నివేదిక గుర్తించింది. 2015లో ప్రపంచ సగటు స్కోరు 5.55గా ఉండగా.. అది 2024 నాటికి 5.17కు చేరుకుంది. ప్రపంచ జనాభాలో కేవలం 6.6 శాతం మంది మాత్రమే ఇప్పుడు సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాల్లో నివసిస్తున్నారు. పదేళ్ల క్రితం వారి సంఖ్య ప్రపంచ జనాభాలో 12.5 శాతంగా ఉండేది. ప్రపంచ జనాభాలో ఎక్కువ భాగం, అంటే ప్రతి ఐదుగురిలో ఇద్దరు - నిరంకుశ పాలనలో జీవిస్తున్నారని తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ ర్యాంకుల ప్రక్రియలో దేశాలను ప్రజాస్వామ్య విలువల ఆధారంగా నాలుగు వర్గాలుగా విభజించారు సంపూర్ణ ప్రజాస్వామ్య దేశాలు, లోపభూయిష్ట ప్రజాస్వామ్య దేశాలు, హైబ్రిడ్ పాలన కలిగిన దేశాలు, నియంతృత్వ పాలన కలిగిన దేశాలు.




ఇరాక్ 2018లో 4.1 స్కోరుతో ఉండగా.. అది 2024 నాటికి 2.8కు క్షీణించి 167 దేశాల్లో 126వ స్థానంలో నిలిచింది.




### ర్యాంకింగ్ ప్రక్రియ ఎలా ఉంటుందంటే?

డెమోక్రసీ ఇండెక్స్ రూపొందించేందుకు ఈయుఊస్కేలుగా 0 నుంచి 10 వరకు నిర్ణయించింది. ఇందులో అత్యుత్తమ ప్రజాస్వామ్య విలువలు పాటిస్తూ, ప్రజాస్వామ్య విధానాలు అమలు చేస్తున్న దేశాలకు మెరుగైన స్కోరు దక్కుతుంది. ఇందుకోసం ఆయా దేశాల్లో ఎన్నికల ప్రక్రియ, ప్రభుత్వ పనితీరు, రాజకీయ భాగస్వామ్యం, రాజకీయ సంస్కృతి, పౌర హక్కులు, స్వేచ్ఛ ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుంటారు. దేశాలను నాలుగు వర్గాలుగా విభజించారు. ఆ ప్రకారం..

### అత్యుత్తమ ప్రజాస్వామ్య దేశాలు

డెమోక్రసీ ఇండెక్స్ 2024 ప్రకారం, నార్వే 9.81 పాయింట్లు సాధించి వరుసగా 16వ సంవత్సరంగా ప్రపంచంలో అత్యుత్తమ ప్రజాస్వామ్య దేశంగా నిలిచింది. ఆ తర్వాత న్యూజీలాండ్, స్వీడన్, ఫిన్లాండ్, ఐస్లాండ్ దేశాలు టాప్ 5 స్థానాల్లో నిలిచాయి. వీటి ప్రజాస్వామ్య వ్యవస్థలు పౌరుల హక్కులను గౌరవిస్తూ, పూర్తి స్థాయిలో పారదర్శక పాలన అందిస్తున్నట్లు %జు×ఖ% నివేదిక పేర్కొంది. ఈ నివేదికలో ప్రపంచంలోని కొన్ని దేశాలు ప్రజాస్వామ్య పరంగా అత్యంత దయనీయ స్థితిలో ఉన్నట్లు స్పష్టమైంది. ఈ జాబితాలో భారత పొరుగున ఉన్న పాకిస్తాన్ (124), బంగ్లాదేశ్ (100), అఫ్ఘనిస్తాన్ (167), మయన్మార్ (166), ఉత్తర కొరియా (165) ఉన్నాయి. ఈ దేశాల్లో ఎన్నికల ప్రక్రియలో అవినీతి, మీడియా స్వేచ్ఛ లేకపోవడం, ప్రజల హక్కుల ఉల్లంఘన వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఈ నివేదిక తెలిపింది.

### భారతదేశ ప్రజాస్వామ్య స్థితి

భారతదేశం 41వ ర్యాంక్‌ను పొందింది. ఆసియా ఖండంలో కొన్ని దేశాలతో పోల్చుకుంటే మెరుగైన ర్యాంక్‌లో ఉన్నప్పటికీ, భారతదేశ ప్రజాస్వామ్యం లోపభూయిష్టంగా మారుతోందని నివేదిక పేర్కొంది. 2023లో 39వ స్థానంలో ఉన్న భారత్ ఇప్పుడు రెండు స్థానాలు దిగజారి 41వ స్థానంలోకి చేరింది. రాజకీయ స్వేచ్ఛ తగ్గడం, మిడియా స్వేచ్ఛపై నియంత్రణ పెరగడం, అధికార పక్షానికి అనుకూలంగా వ్యవస్థలు పని చేయడం వంటి అంశాలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయి.కొన్ని దేశాల్లో ప్రజాస్వామ్యం కొనసాగాలంటే స్థిరమైన ప్రభుత్వం అవసరం. కానీ అనేక చోట్ల రాజకీయ అస్థిరత ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోంది. గత కొన్నేళ్లుగా యుద్ధం చేస్తున్న దేశాల్లో ప్రజాస్వామ్య సూచిక క్షీణించింది. రష్యా %-% ఉక్రెయిన్ మధ్య 2022 నుంచి యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం రష్యా డెమోక్రసీ ఇండెక్స్‌లో 150వ స్థానంలో నిలవగా, ఉక్రెయిన్ 92వ స్థానంలో నిలిచింది. రష్యాను నియంతృత్వ దేశంగా పేర్కొనగా ఉక్రెయిన్‌ను హైబ్రిడ్ పాలన అమలవుతున్న దేశంగా ఈ నివేదిక వర్గీకరించింది. ఇరాక్ సహా అనేక అరబ్ దేశాలను నిరంకుశ పాలన అమలవుతున్న దేశాలుగా నివేదిక పేర్కొంది. ఈ దేశాల్లో 2012 నుంచి స్కోర్ తగ్గుతోందని.. ఆయా దేశాల్లో సంపూర్ణ రాచరికాలు, నిరంకుశ పాలనతో పాటు కొన్ని దేశాల్లో అంతర్గత ఘర్షణల కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా దేశాల్లో ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాతినిధ్యం అత్యంత అరుదు అని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇరాక్ 2018లో 4.1 స్కోరుతో ఉండగా అది 2024 నాటికి 2.8కు క్షీణించి 167 దేశాల్లో 126వ స్థానంలో నిలిచింది.

### ఆసియా దేశాల్లో బలహీనంగా ప్రజాస్వామ్యం




భారత్ పొరుగున ఉన్న మూడు దేశాలతో పాటు ఈ నివేదిక ప్రకారం మయన్మార్ (166), ఉత్తర కొరియా (165), చైనా (145), లావోస్ (160), వియత్నాం (133) వంటి ఇతర ఆసియా దేశాలు కూడా చెత్త ప్రజాస్వామ్య దేశాలుగా ఇండెక్స్ ర్యాంకింగ్‌లో స్థానం సంపాదించాయి. ఇండెక్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ కేవలం 0.25 పాయింట్లను మాత్రమే సాధించి అట్టడుగు స్థానంలో నిలిచింది. అంటే 167 దేశాల జాబితాలో ఆ దేశం సాధించిన ర్యాంక్ 167. తాలిబాన్ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు దాదాపుగా కుప్పకూలినందున 2021 నుండి ఆఫ్ఘనిస్తాన్ అత్యల్ప స్థానంలో కొనసాగుతూ వస్తోంది. పౌర హక్కుల అణచివేత, మహిళల విద్య, పని ప్రదేశాల్లో మహిళల భాగస్వామ్యంపై ఆంక్షలు, మీడియా స్వేచ్ఛ లేకపోవడం వంటి అంశాలు ఈ దేశాన్ని అత్యల్ప స్థానంలో నిలబెట్టాయి.డెమొక్రసీ ఇండెక్స్ ర్యాంకులను విడుదల చేయడం మొదలుపెట్టినప్పటి నుంచి పాకిస్తాన్ ర్యాంక్‌ను గమనిస్తే.. 6 స్థానాలు దిగజారింది. ప్రపంచంలోని మొత్తం 167 దేశాల్లో ఆ దేశం 124వ ర్యాంకు సాధించింది. ప్రజాస్వామ్యం విషయంలో అధ్వాన్నమైన పనితీరు ప్రదర్శిస్తున్న టాప్ 10 దేశాల్లో పాకిస్తాన్ ఒకటిగా చేరింది. అంటే ఆ దేశంలో ప్రతియేటా ప్రజాస్వామ్య విలువలు నానాటికీ క్షీణిస్తున్నాయని అర్థం. రాజకీయ అస్థిరత, ఎన్నికల ప్రక్రియలో మోసాలు, పాలనలో సైనిక జోక్యం పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలపై అణిచివేత, పత్రికా స్వేచ్ఛ లేకపోవడం, పారదర్శకత లేకపోవడం వల్ల ఆ దేశ పరిస్థితి నిరంతరం క్షీణిస్తోంది.
లై 2024లో దేశంలో ప్రారంభమైన రాజకీయ అస్థిరత అంతమయ్యే సంకేతాలను చూపించకపోవడంతో బంగ్లాదేశ్ 100వ స్థానంలో ఉంది. ప్రధాన మంత్రి షేక్ హసీనా దేశం విడిచి పారిపోవాల్సి వచ్చిన తర్వాత, నోబెల్ బహుమతి గ్రహీత ముహమ్మద్ యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పటికీ.. పరిస్థితిలో సానుకూల మార్పులేవీ లేకపోగా ప్రజాస్వామ్య విలువలు మరింత దిగజారాయి. హిందువులపై జరిగిన దాడులు, హింస, ప్రపంచ స్థాయిలో బంగ్లాదేశ్ ప్రతిష్టను దెబ్బతీశాయి. చివరికి ప్రజాస్వామ్య సూచిక 2024 నివేదికలో ఆ దేశ ర్యాంకింగ్‌ను ప్రభావితం చేశాయి. 2023తో పోలిస్తే బంగ్లాదేశ్ 25 పాయింట్లు దిగజారినట్టు తాజా ర్యాంకింగ్ స్పష్టం చేస్తోంది.

ఉక్రెయిన్‌ను హైబ్రిడ్ పాలన అమలవుతున్న దేశంగా ఈ నివేదిక వర్గీకరించింది. ఇరాక్ సహా అనేక అరబ్ దేశాలను నిరంకుశ పాలన అమలవుతున్న దేశాలుగా నివేదిక పేర్కొంది. ఈ దేశాల్లో 2012 నుంచి స్కోర్ తగ్గుతోందని.. ఆయా దేశాల్లో సంపూర్ణ రాచరికాలు, నిరంకుశ పాలనతో పాటు కొన్ని దేశాల్లో అంతర్గత ఘర్షణల కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా దేశాల్లో ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాతినిధ్యం అత్యంత అరుదు అని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇరాక్ 2018లో 4.1 స్కోరుతో ఉండగా అది 2024 నాటికి 2.8కు క్షీణించి 167 దేశాల్లో 126వ స్థానంలో నిలిచింది.

### ప్రజాస్వామ్యాన్ని మెరుగుపరిచే మార్గాలు

ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే కొన్ని కీలక మార్పులు అవసరం:
స్వేచ్ఛాయుత ఎన్నికలు: ఎన్నికలు పారదర్శకంగా జరగాలి.
మీడియా స్వేచ్ఛ: మీడియాపై నియంత్రణలు తొలగించాలి.
పౌర హక్కుల పరిరక్షణ: ప్రతి పౌరుడికి సమాన హక్కులు ఉండాలి.
పారదర్శక పాలన: ప్రభుత్వ కార్యకలాపాలు స్పష్టంగా ఉండాలి.
న్యాయవ్యవస్థ స్వేచ్ఛ: న్యాయవ్యవస్థ రాజకీయ జోక్యం లేకుండా స్వేచ్ఛగా ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. ప్రజాస్వామ్య విలువలు క్షీణిస్తున్న దేశాల్లో పౌర హక్కులు, మీడియా స్వేచ్ఛ, రాజకీయ సమాంతరత్వం వంటి అంశాలు లోపిస్తున్నాయి. ఈ సమస్యలు పరిష్కరించడానికి పాలకులు, పౌరులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే, ప్రజాస్వామ్యం మరింత నాశనమై, నియంతృత్వ పాలనకు దారితీయొచ్చు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రపంచ దేశాలు తగిన చర్యలు తీసుకోవాలి.

**– విద్య వెంకట్, 9391618181**

## అంతర్జాతీయ అవార్డుకు రిషబ్ పంత్ నామినేట్

టీమిండియా స్టార్ ప్లేయర్ రిషబ్ పంత్ ఓ అరుదైన గౌరవం పొందనున్నారు. ఓ ప్రముఖ అంతర్జాతీయ అవార్డుకు పంత్ నామినేట్ అయ్యాడు. ప్రతిష్టాత్మక లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డ్స్ 2025 లో "కమ్ బ్యాక్ ఆఫ్ ది ఇయర్" పురస్కారానికి రిషబ్ పంత్ నామినేట్ అయ్యాడు. ఏప్రిల్ 21న స్పెయిన్ రాజధాని మాడ్రిడ్ లో ఈ అవార్డుల కార్యక్రమం జరగనుంది. అయితే 2022, డిసెంబర్ 30న కార్ యాక్సిడెంట్ లో పంత్ తీవ్రంగా గాయపడ్డాడు. 14 నెలల సుదీర్ఘ విరామం అనంతరం 2024 ఐపీఎల్ సీజన్లో తిరిగి గ్రౌండ్స్ లోకి అడుగు పెట్టాడు. ప్రస్తుతం పంత్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమిండియా తరపున ఆడుతున్నాడు. ఇక 2025 ఐపీఎల్సీ జన్లో లఖన్ వూ సూపర్ జయింట్స్ కు కెప్టెన్ గా ఉన్నాడు పంత్. అయితే భారత క్రికెట్లో ఈ అవార్డుకు ఇంతకముందు సచిన్ టెండూల్కర్ ఒక్కరే ఈ అవార్డుకు నామినేట్ కాగా, ఇపుడు రిషబ్ పంత్ నామినేట్ కావడం విశేషం.



## ఆసీస్ బ్యాటర్ల వేగానికి
# షమీ కళ్లెం వేయాలి
## హర్భజన్ సింగ్



భారత్, పాకిస్థాన్ మ్యాచ్ల తర్వాత... టీమ్ఇండియా, ఆస్ట్రేలియా మధ్య పోరంటే భారత అభిమానులు ఎక్కువ ఆసక్తి చూపిస్తారు. కొన్ని సంవత్సరాల నుంచి ఆసీస్, భారత్ మధ్య మ్యాచ్లు రసవత్తరంగా సాగుతున్నాయి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కూడా ఇరు దేశాల అభిమానులు పెద్ద సంఖ్యలో వీక్షించారు. ఈ రెండు జట్లు వైట్ బాల్ క్రికెట్లో బరిలో దిగిన సమయంలో కూడా అభిమానులు టీవీలకు అతుక్కుపోతున్నారు. ఇప్పుడిక ఛాంపియన్స్ ట్రోఫీ వంతు వచ్చింది. మంగళవారం దుబాయ్ వేదికగా ఇరుజట్లు తొలి సెమీఫైనల్ పోరులో తలపడనున్నాయి. గెలిచిన వారు ఫైనల్కు చేరుకుంటారు. ఈ నేపథ్యంలో భారత మాజీ ఆటగాడు హర్భజన్ సింగ్ టీమ్ ఇండియా స్టార్ బౌలర్ మహమ్మద్ షమీకి పలు సూచనలు చేశాడు.

**ట్రావిస్ హెడ్ను ఔట్ చేయాలి** 'షమీ సాబ్... ముందు మనసులోంచి ట్రావిస్ హెడ్ అంటే భయాన్ని తీసివేయాలి. అతణ్ని పరుగులు చేయనీయకుండా కట్టడి చేయాలి. సాధ్యమైనంత తొందరగా అతణ్ని ఫెవిలియన్ బాట పట్టించాలి. తర్వాత ఆసీస్ టీమ్లో మ్యాక్స్ వెల్, జోష్ ఇంగ్లిస్ లాంటి భారీ హిట్టర్లు ఉన్నారు. వీళ్లు సిక్సు, ఫోర్లతో వేగంగా పరుగులు రాబడతారు. వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ అవకాశం ఇవ్వొద్దు. ముఖ్యంగా ఇది నాకౌట్ మ్యాచ్. అతిగా ఏమీ ప్రయత్నించాల్సిన అవసరం లేదు. ఇప్పటి వరకు మీరు ఆడుతున్న విధానాన్నే కొనసాగించండి చాలు' అని హర్భజన్ సింగ్.. స్టార్ స్పోర్ట్స్ తో అన్నారు.

# సెమీస్‌కు వర్షం ఎఫెక్ట్

### టీమిండియాకు భారీ నష్టమేనా ?



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలోని గ్రూప్ స్టేజ్ లో హ్యాట్రిక్ విజయాలు సాధించిన భారత జట్టు జోష్ మీదుంది. ఆదివారం రోజు న్యూజిలాండ్ ని చిత్తు చేసిన భారత జట్టు.. సెమీస్ పోరుకు సిద్ధమవుతుంది. దుబాయ్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుండడంతో భారత్ ఫేవరెట్ అని అనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే సెమీఫైనల్ లో టీమిండియా కు అసలు సిసలు అగ్ని పరీక్ష ఎదురుకానుంది. ఈ సెమీస్ లో మోస్ట్ డేంజరస్ ఆస్ట్రేలియాతో భారత జట్టు తలపడబోతోంది.

ఐతే మెగా టోర్నీలలో ఆస్ట్రేలియాను తక్కువగా అంచనా వేయకూడదు. ఇందుకు ఉదాహరణ 2023 వన్డే ప్రపంచ కప్. ఈ ప్రపంచ కప్ లో ఆరంభంలో తడబాటుకు గురైనా.. ఫైనల్ కీ చేరుకుని భారత్ కి షాక్ ఇచ్చి కప్పును ఎగరేసుకుపోయింది ఆస్ట్రేలియా. ఇప్పుడు కూడా ఆస్ట్రేలియా స్క్వాడ్ ని చూసి క్రీడా వర్గాలు కనీసం గ్రూప్ స్టేజ్ కూడా దాటలేదని అభిప్రాయపడ్డారు. కానీ సెమిస్ కి చేరింది ఆస్ట్రేలియా. ఇక భారత జట్టులో కొన్ని లోపాలు కూడా కనిపిస్తున్నాయి. ఈ లోపాలను సరి చేసుకుంటే ఆస్ట్రేలియాపై విజయం తధ్యమని అభిప్రాయపడుతున్నాయి క్రీడా వర్గాలు. ఈ టోర్నీలో ఆస్ట్రేలియా ప్రధానంగా బలమైన బ్యాటింగ్ తో బరిలోకి దిగింది. మరోవైపు అంతర్జాతీయ మ్యాచ్లు అంటే, ముఖ్యంగా భారత్ పై దూకుడుగా ఆడే ట్రావీస్ హెడ్ ఫామ్ లోకి వచ్చాడు. ఇంగ్లాండ్ పై విఫలమైన హెడ్.. ఆఫ్ఘనిస్తాన్ పై ఆఫ్ సెంచరీ తో రాణించాడు. అలాగే మిడిల్ ఆర్డర్ లో లబుషేన్, ఇంగ్లీస్, అలెక్స్ కేరి ప్రమాదకరమైన బ్యాటర్లు.

వీరిని కట్టడి చేయాల్సిన అవసరం ఉంటుంది. ఇక గ్రూప్ ఏ లో అగ్రస్థానంలో ఉన్న భారత జట్టు సెమీస్ లో.. గ్రూప్ – బి లో రెండవ స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాతో తలపడుతుంది. ఇక గ్రూప్ %–% ఎ లో రెండవ స్థానంలో ఉన్న న్యూజిలాండ్.. గ్రూప్ %–% బి లో ఉన్న సౌత్ ఆఫ్రికా తో రెండవ సెమీఫైనల్ మ్యాచ్ ఆడబోతోంది. ఇక భారత్ సెమిస్ లో విజయం సాధించి ఫైనల్ కీ చేరుకుంటే.. ఫైనల్ మ్యాచ్ దుబాయ్ వేదికగా జరుగుతుంది. అలా కానిపక్షంలో పాకిస్తాన్ లోని లాహోర్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది.

అయితే ఈ టోర్నీలో ఇప్పటివరకు వర్షం కారణంగా మూడు మ్యాచ్లు రద్దు అయ్యాయి. మరి కీలకమైన సెమీస్, ఫైనల్ మ్యాచ్ రద్దు అయితే పరిస్థితి ఏంటి..? అంటే.. ఈ టోర్నీకి రెండు సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్ లకు ఐసీసీ రిజర్వుడ్ డేలను ప్రకటించింది. ఈ క్రమంలో వర్షం కారణంగా మ్యాచ్ ఆగిపోతే.. మరుసటి రోజు నిర్వహించే అవకాశం ఉంది. మ్యాచ్ ఎక్కడైతే ఆగిపోతుందో మరిసాటి రోజు అక్కడి నుండే కొనసాగిస్తారు. ఒకవేళ రిజర్వుడే రోజు కూడా వర్షం కారణంగా మ్యాచ్ రద్దు అయితే.. సెమిస్ చేరిన రెండు జట్లలో గ్రూప్ లలో అగ్రస్థానంలో నిలిచిన జట్టు ఫైనల్ చేరుకుంటుంది.




# ఆసీస్‌ను ఈసారి వదలొద్దు..!

## మరోసారి ఆస్ట్రేలియాతో తలపడనున్న టీమ్ ఇండియా



'నిను వీడని నీడను నేను..' ఇదేదో పాత సినిమాలో సాంగ్ కదా.. ఇది సరిగ్గా ఆస్ట్రేలియా జట్టుకు నప్పుతుంది. ప్రతి టోర్నీలోనూ టీమ్ఇండియాను వదిలిపెట్టకుండా వెన్నంటే వస్తూ సై అంటూ సవాల్ విసిరేందుకు సిద్ధమవుతుంది. గత వన్డే ప్రపంచ కప్, ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్స్తోపాటు పొట్టి కప్ సూపర్ 8 పోరులో ఇరుజట్లూ తలపడ్డాయి. తాజాగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్లోనూ భారత్ను ఢీకొట్టేందుకు ఆసీస్ దూసుకొచ్చింది. మరి ఇరుజట్ల బలాలు, క్రికెటర్ల ఫామ్పై ఓ లుక్కేద్దాం.

హ్యాట్రిక్ విజయాలు సాధించిన టీమ్ఇండియా జోష్ మీదుంది. తాజాగా ఓ మోస్తరు లక్ష్యం నిర్దేశించి మరీ కివీస్ను చిత్తు చేసిన భారత్ కీలకమైన సెమీస్కు సిద్ధమవుతోంది. దుబాయ్ వేదికగానే (%×అఒఖు జం ాబర్తీఖుశ్రీఖు%) ఈ మ్యాచ్ ఉండటంతో టీమ్ఇండియానే ఫేవరెట్ అని అనడంలో సందేహం లేదు. కానీ, మెగా టోర్నీల్లో ఆస్ట్రేలియాను తక్కువగా అంచనా వేయకూడదు. అందుకు ఉదాహరణ గత వన్డే ప్రపంచ కప్. ఆరంభంలో తడబాటుకు గురైనా.. ఫైనల్కు చేరుకొని భారత్కే షాక్ ఇచ్చి కప్పు ఎగరేసుకుపోయింది. ఇప్పుడు కూడా అంతే. తొలుత ఈ స్క్వాడ్ను చూసిన క్రీడా పండితులు కనీసం గ్రూప్ స్టేజ్ను కూడా దాటడం కష్టమేనని అభిప్రాయపడ్డారు. దానికి కారణం.. ఇతర జట్లలో మాదిరిగా స్టార్ పేసర్లు ఆసీస్కు లేరు. దాదాపు అంతా కొత్తవారే. ఒకే ఒక్క స్పెషలిస్ట్ స్పిన్నర్ ఆడమ్ జంపాతోనే ఆ జట్టు బరిలోకి దిగుతోంది.

గ్రూప్ స్టేజ్లో ఇంగ్లండ్ బ్యాటర్లు 350ం పరుగులు రాబట్టారంటే ఆసీస్ బౌలింగ్ ఎలాఉందో అర్థం చేసుకోవచ్చు. అఫ్గానిస్థాన్తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. అఫ్గాన్ కూడా 270ం పరుగులు చేసింది. మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్, జోష్ హేజిల్వుడ్ వంటి పేసర్లు లేకపోవడంతో ఆ జట్టు ఫాస్ట్ బౌలింగ్ బలహీనంగా మారింది. వీరంతా గాయాలకారణంగా టోర్నీకి ముందే దూరమైన సంగతి తెలిసిందే. స్పెన్సర్ జాన్స్, నాథన్ ఎల్లిస్, ద్వారిషూస్.. ఉన్నప్పటికీ అంతర్జాతీయస్థాయిలో వారికి అనుభవం తక్కువ. భారత్తో పోలిస్తే ఆసీస్ పేస్ విభాగం బలహీనమైందే.

**ఆసీస్కు బ్యాటింగే బలం**

ఈసారి ఆస్ట్రేలియా ప్రధానంగా బలమైన బ్యాటింగ్తోనే బరిలోకి దిగింది. అంతర్జాతీయ మ్యాచులంటే.. అదీనూ భారత్పై దూకుడుగా ఆడే ట్రావిస్ హెడ్ ఫామ్లోకి వచ్చాడు. ఇంగ్లండ్పై విఫలమైన అతడు అఫ్గాన్పై హాఫ్ సెంచరీ సాధించాడు. ఇక మాథ్యూ షార్ట్ కూడా నిలకడగా ఆడుతున్నాడు. కానీ, గాయం కారణంగా టోర్నీ నుంచి వైదొలిగాడు. అతడి స్థానంలో ఆల్రౌండర్ కూపర్ కొన్నోలీని ఆసీస్ మేనేజ్మెంట్ స్క్వాడ్లోకి తీసుకుంది. షార్ట్కు బదులు ఓపెనర్గా జేక్ ఫ్రేజర్ మెక్గుర్క్ బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువ. ట్రావిస్ హెడ్ మాదిరిగా దూకుడుగా ఆడే జేక్తో భారత బౌలింగ్కు ప్రమాదం తప్పదనేది క్రికెట్ విశ్లేషకుల అంచనా. మిడిలార్డర్లో లబుషేన్, జోష్ ఇంగ్లిస్, అలెక్స్ కేరీ అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్లు. మొన్నటివరకు ఫామ్ కోల్పోయి ఇబ్బందిపడిన గ్లెన్ మ్యాక్స్వెల్ కూడా బ్యాట్ను ఝుళిపించడం మొదలుపెట్టాడు. వీరంతా ఐసీసీ టోర్నీల్లో చెలరేగిపోయే బ్యాటర్లు. కెప్టెన్ స్టీవ్ స్మిత్ క్లాస్ ఆటగాడు. అతడికి ఫామ్తో సంబంధం లేదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా పరుగులు రాబట్టగలిగే సమర్థుడు.

**భారత్ అన్ని విభాగాల్లో..**

టీమ్ఇండియా అన్ని మ్యాచ్లను దుబాయ్లోనే ఆడేస్తోంది. తొలి రెండింట్లో భారత్ మొదట బౌలింగ్ చేసింది. లక్ష్య ఛేదనలో మన బ్యాటర్లు అదరగొట్టారు. టాప్ ఆర్డర్ రాణించడంతో అలవోకగా విజయం సాధించారు. ఇక గ్రూప్ స్టేజ్లో అగ్రస్థానం తేల్చిన కివీస్తో పోరులో మాత్రం టాప్ 3 బ్యాటర్లు త్వరగా పెవిలియన్కు చేరారు. దీంతో మిడిలార్డర్కు కఠిన పరీక్ష ఎదురైంది. ఇందులో భారత్ డిస్టింక్షన్లో పాసైంది. బౌలర్లకు సహకారం లభించిన దుబాయ్ పిచ్పై 250 పరుగుల టార్గెట్ను ఉంచడమంటే సాధారణ విషయం కాదు. ఇక మిగతా బాధ్యతను మాకు వదిలేయండంటూ భారత బౌలర్లు ముందుకొచ్చారు. ఆ లక్ష్యాన్ని కాపాడి అద్భుత విజయాన్ని అందించారు. ఇందులో కీలకపాత్ర నలుగురితో కూడిన స్పిన్ విభాగానిదే. స్క్వాడ్లో ఐదుగురిని తీసుకుని.. కివీస్తో మ్యాచ్లో నలుగురిని బరిలోకి దింపి సానుకూల ఫలితం రాబట్టిన భారత మేనేజ్మెంట్పై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇటు ఫీల్డింగ్లోనూ చాలా మెరుగైంది. పరుగులను ఆపడమే కాకుండా.. క్యాచ్లను ఒడిసిపట్టి శభాష్ అనిపించారు. దుబాయ్లో మరోసారి 'నలుగురు' స్పిన్నర్లనే ప్రయోగిస్తారా? లేదా? అనేది సెమీస్ రోజు నిర్ణయించే అవకాశం ఉంది.

**ఎవరు మెరుగ్గా రాణిస్తే..**

మనం ఇప్పటివరకు ఫామ్, బలాల గురించి చర్చించాం. ఇక మ్యాచ్ విషయానికొచ్చేసరికి ఇవన్నీ కీలకమే కానీ ఇవే గెలిపిస్తాయని చెప్పలేం. ఆ రోజు మ్యాచ్లో ఎవరైతే అత్యుత్తమ ప్రదర్శన చేస్తారో వారిదే విజయం. గత వన్డే ప్రపంచకప్ ఫైనలే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. అప్పటివరకు వరుసగా పది మ్యాచుల్లో గెలిచి ఫైనల్కు వచ్చిన టీమ్ఇండియాను ఆసీస్ ఓడించింది. స్వదేశంలో జరిగినప్పటికీ భారత్ పరాజయం పాలైంది. కప్పు కోల్పోయింది. ఇప్పుడు కూడా వారి ఆటగాళ్ల ఫామ్ను అంచనా వేస్తూ మెరుగైన ప్రదర్శన చేస్తేనే ఆసీస్ను ఓడించేందుకు అవకాశం ఉంటుంది. పైన అనుకున్నట్లుగా ఐసీసీ టోర్నీలంటే పూర్తి శక్తిసామర్థ్యాలను వెచ్చించి మరీ ఆడటం ఆసీస్ ప్రత్యేకత. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత జరుగుతోన్న ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకోవాలంటే టీమ్ఇండియా ముందు ఆసీస్ అనే అడ్డంకిని అధిగమించాలి.

# కొత్త కెప్టెన్‌ను ప్రకటించిన కోల్‌కతా



ఇండియన్ ప్రీమియర్ లీగ్ టఐపీఎల్ఊ లో ప్రముఖ ఫ్రాంచేజి కలకత్తా నైట్ రైడర్స్ కొత్త కెప్టెన్ నియామకం ఖరారైంది. మరో 18 రోజులలో ఐపీఎల్ 18వ ఎడిషన్ టోర్నీ ప్రారంభం కాబోతోంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ముగిసిన రెండు వారాలలోనే క్రికెట్ అభిమానులను సందడి చేసేందుకు ఐపీఎల్ సిద్ధం అవుతుంది. అయితే ఈ సీజన్ కి కొత్త జెర్సీతో సిద్ధమవుతున్న డిపెండింగ్ ఛాంపియన్ కలకత్తా నైట్ రైడర్స్ తాజాగా తన సారథిని ప్రకటించింది.

సీనియర్ క్రికెటర్ అజింక్య రహానే కి జట్టు బాధ్యతలను అప్పగించింది. మెగా వేలంలో రహనేని 1.75 కోట్ల ఆరంభ ధరతో కలకత్తా కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఇక మెగా వేలంలో 23.75 కోట్ల కళ్ళు చెదిరే మొత్తంతో ఆల్ రౌండర్ వెంకటేష్ అయ్యర్ ని కలకత్తా దక్కించుకోవడంతో.. కెప్టెన్సీ బాధ్యతలను అతడికే అప్పగిస్తారని వార్తలు వచ్చాయి. కానీ తాజాగా రహానే ని కెప్టెన్ గా నియమించి.. వైస్ కెప్టెన్ గా వెంకటేష్ అయ్యర్ కి బాధ్యతలను అప్పగించింది కలకత్తా మేనేజ్మెంట్. ఈ మేరకు ఫ్రాంచైజీ సోమవారం తమ అధికారిక ఎక్స్ టట్విటర్ఊ ఖాతాలో ప్రకటించింది. 2024 ఐపిఎల్ టైటిల్ ని అందించిన శ్రేయస్ అయ్యర్ ని మేనేజ్మెంట్ ఈసారి రిటైన్ చేసుకోలేదు. అనూహ్యంగా వెటరన్ ఆటగాడు అజింక్య రెహనేని తీసుకుంది. తొలిరోజే ఐపిఎల్ మెగా వేలంలోకి వచ్చిన రహానే ను దక్కించుకునేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు. కానీ రెండవ రోజు వేదంలో ఆఖరి రౌండ్ లో 1.75 కోట్లకు కలకత్తా కైవసం చేసుకుంది. ఇక ఈ జట్టులో సునీల్ నరైన్, ఆండ్రీ రస్సెల్ వంటి ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు ఉన్నారు.

వీరిద్దరూ కెప్టెన్సీ రేసులో ఉన్నప్పటికీ.. కలకత్తా మాత్రం రహానే వైపు మొగ్గు చూపింది. వెంకటేష్ అయ్యర్ కి కెప్టెన్సీ పగ్గాలు అప్పగిస్తారని అంతా భావించారు. కానీ అతడికి అనుభవం లేనందున రహానే కి అప్పగించారు. ఇక కలకత్తా తమ కొత్త సారథిని ప్రకటించడంతో.. ఢిల్లీ క్యాపిటల్స్ మినహా అన్ని జట్లకు కెప్టెన్ ఎవరనేది తేలిపోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రం కేఎల్ ఒహుల్ లేదా అక్షర్ పటేల్ లో ఒకరిని కెప్టెన్ గా నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఇక కలకత్తా కొత్త కెప్టెన్ ని మాత్రమే కాకుండా నేడు కొత్త జెర్సీ ని కూడా ఆవిష్కరించింది. ఈ జెర్సీపై మూడు స్టార్లకు చోటు కల్పించింది. కలకత్తా ఇప్పటివరకు మూడు టైటిల్లను సొంతం చేసుకోవడంతో మూడు స్టార్లకు చోటు కల్పించింది. %ఖఖ= ఞూ% 2025 జట్టు: రింకు సింగ్, వరుణ్ చకరవర్తి, సునీల్ నరైన్, ఆండ్రీ రస్సెల్, హర్షిత్ రాణా, రమణదీప్ సింగ్, వెంకటేష్ అయ్యర్ (రూ. 23.75 కోట్లు), క్వింటన్ డి కాక్ (రూ. 3.60 కోట్లు), రహ్మానుల్లా గుర్బాజ్ (రూ. 200 కోట్లు), రహ్మానుల్లా గుర్బాజ్ (రూ. 5 కోట్లు. కోటి), అంగ్క్రిష్ రఘువంశీ (రూ. 3 కోట్లు), వైభవ్ అరోరా (రూ. 1.80 కోట్లు), మయాంక్ మార్కండే (రూ. 30 లక్షలు), రోవ్మన్ పావెల్ (రూ. 1.50 కోట్లు), మనీష్ పాండే (రూ. 75 లక్షలు), స్పెన్సర్ జాన్సన్ (రూ. 2.80 కోట్లు), ఎ. 30 లక్షల రూపాయలు. రహానె (రూ. 1.50 లక్షలు), అనుకుల్ రాయ్ (రూ. 40 లక్షలు), మొయిన్ అలీ (రూ. 2 కోట్లు), ఉమ్రాన్ మాలిక్ (రూ. 75 లక్షలు).

సూర్య
suryachitramagazine@gmail.com
హైదరాబాద్
మంగళవారం
4 మార్చి 2025



# సూర్య సినిమా

## 'కింగ్‌స్టన్' ఒక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది



సంగీత దర్శకుడు జీవి ప్రకాష్ కుమార్ హీరోగా నటించిన తాజా సినిమా 'కింగ్‌స్టన్'. జి స్టూడియోస్ సంస్థతో కలిసి ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్ పతాకం మీద ఆయన ప్రొడ్యూస్ చేశారు. నిర్మాతగా జీవిప్రకాష్ కుమార్ తొలి చిత్ర మిది. గంగా ఎంటర్టైన్మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఈ శుక్రవారం మార్చి 7వ తేదీన విడుదల కానుంది. ఈ సందర్భంగా జీవి ప్రకాష్ కుమార్ హైద రాబాద్ వచ్చారు. తెలుగు మీడియాతో ఆయన ముచ్చటించారు. ఆయన ఇంటర్వ్యూ విశేషాలు...

హాయ్ జీవి ప్రకాష్ వెల్కమ్ టు హైదరాబాద్

థాంక్యూ అండి. 'కింగ్‌స్టన్' ప్రమోషన్స్ కోసం హైదరాబాద్ రావడం నాకు సంతోషంగా ఉంది.

విడుదలకు ఇంకొన్ని రోజులే ఉంది... నెర్వస్ ఫీల్ అవుతున్నారా?

సాధారణంగా ప్రతి సినిమా విడుదలకు ముందు ఉంటుంది. 'ఓహ్... ఇంకా విడుదలకు నాలుగు రోజులే ఉంది. విడుదలకు మూడు రోజులే ఉంది' అనిపిస్తూ ఉంటుంది.

'కింగ్‌స్టన్'లో మీరు హీరోగా నటించడంతో పాటు ప్రొడ్యూస్ చేశారు. ముందు నుంచి ప్రొడ్యూస్ చేయాలనుకున్నారా? కథ నచ్చి ప్రొడ్యూస్ చేశారా?

ప్రొడక్షన్ చేయాలని కొన్ని రోజులుగా అనుకుంటున్నాను. 'కింగ్‌స్టన్' కథ విన్న తర్వాత నచ్చింది. జి స్టూడియోస్ సంస్థతో కలిసి చేశా. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ మీద ఇప్పటి వరకు ఇటువంటి సినిమా రాలేదు. 'కింగ్‌స్టన్'ను ఫ్రాంచైజీలా చేయాలని అనుకుంటున్నాం. మా దగ్గర నాలుగు పార్టుల వరకు కథ రెడీగా ఉంది.

'కింగ్‌స్టన్' కథ ఏమిటి? ఇది ఏ జోనర్ సినిమా అని చెప్తారు?

సముద్ర తీరం పక్కన ఒక ఊరు ఉంటుంది. ఆ ఊరిలో జాలరి పాత్ర చేశాను. సాధారణంగా జాలర్లు అందరూ సముద్రంలో వేటాడడానికి వెళతారు. అయితే ఆ ఊరి ప్రజలు ఎవరూ సముద్రంలోకి వెళ్లరు. ఆ ఊరికి ఒక శాపం ఉంటుంది. అది ఏమిటి? అనేది సినిమాలో చూడాలి. శాపాన్ని ఎదిరించాలని హీరో సముద్రంలోకి వెళ్తాడు. అక్కడ ఏం జరిగిందనేది సినిమా. ఇండియాలో ఫస్ట్ సీ అడ్వెంచర్స్ థ్రిల్లర్ సినిమా ఇది. సముద్రంలోకి వెళ్ళిన తర్వాత హీరోలకు జాంబీలో ఎదురవుతారు. అలాగే ఆత్మలు కూడా ఉంటాయి. ప్రేక్షకులకు ఇది ఒక డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

## 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్'ను హిట్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్



దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ మీద ప్రదీప్ రంగనాథన్ హీరోగా అశ్వత్ మారిముత్తు తెరకెక్కించిన చిత్రం 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్'. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, కయాదు లోహర్ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాన్ని కల్పాతి ఎస్. అఘోరం, కల్పాతి ఎస్. గణేష్, కల్పాతి ఎస్. సురేష్ నిర్మించారు. ఫిబ్రవరి 21న వచ్చిన ఈ చిత్రం వంద కోట్ల క్లబ్బులో జాయిన్ అయింది. సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో యూనిట్ అంతా కలిసి సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. నిర్వహించిన ఈ సక్సెస్ మీట్‌లో.. ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ .. 'ఓ ఫ్రెండ్‌కు మంచి సినిమా ఇవ్వాలని అశ్వత్ ఈ కథను మొదలు పెట్టారు. ప్రయత్నిస్తే కచ్చితంగా జరుగుతుంది అనే పాయింట్‌తో ఈ సినిమాను స్టార్ట్ చేశాం. మంచి సినిమాను చేయాలనే ఉద్దేశంతోనే మా నిర్మాత అర్చనా మేడం ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్‌ను థియేటర్లో చూసి అశ్వత్ ఎమోషనల్ అయ్యారు. తెలుగు ఆడియెన్స్ చూపించిన ప్రేమకు మేం ముగ్ధులం అయ్యాం. లియోన్ జేమ్స్ మంచి సంగీతాన్ని ఇచ్చారు. మాకు ఇంత పెద్ద హిట్ ఇచ్చిన తెలుగు ఆడియెన్స్‌కు థాంక్స్. అనుపమ పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అడాప్టెడ్ సన్ అంటూ నా మీద మీమ్స్ వేస్తున్నారు. నన్ను మీలో ఒకడిగా చేర్చుకున్నందుకు థాంక్స్. తెలుగు ఆడియెన్స్‌కి ఎప్పుడూ రుణపడి ఉంటాను' అని అన్నారు.

## ఒకరోజు ముందుగానే నవ్వులు పంచనున్న 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం



బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్' కోసం సినీ ప్రియు లంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఇక ఇటీవల విడుదలైన టీజర్ విశేషంగా ఆకట్టుకొని, ఆ అంచనా లను రెట్టింపు చేసింది. 'మ్యాడ్ స్క్వేర్' బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించ డం ఖాయమనే అభిప్రాయం అంద రిలో నెలకొంది. 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మార్చి 29 శనివారం నాడు విడుదల కావాల్సి ఉండగా, డిస్ట్రిబ్యూటర్ల కోరిక మేరకు ఒక రోజు ముందుగా మార్చి 28 శుక్రవారం నాడు విడుదల చేయాలని నిర్మాతలు నిర్ణయిం చారు. తాజా నిర్ణయంతో 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మొదటి వారాంతంలో భారీ వసూళ్ళను రాబ డుతుందని అనడంలో సందేహం లేదు. 'మ్యాడ్ స్క్వేర్' సినిమాని ఒకరోజు ముందుగా విడుదల చేస్తుండటంపై నిర్మాత సూర్యదేవర నాగవంశీ స్పందిస్తూ, "మా పంపిణీదారుల అభ్యర్థన మరియు మద్దతుతో 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం ఒక రోజు ముందుగా మార్చి 28వ తేదీన వస్తుంది. చివరి నిమిషంలో విడుదల తేదీ మార్చాలనే ఉద్దేశం ఎప్పుడూ లేదు. మార్చి 29న అమావాస్య కావడంతో, మా పంపిణీదారులు విడుదలను ముందుకు తీసుకెళ్లడం ఉత్తమమని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం పట్ల మేము కూడా సంతోషంగా ఉన్నాము. 'మ్యాడ్ స్క్వేర్'తో పాటు మార్చి 28న విడుదల కానున్న 'రాబిన్‌హుడ్' చితం కూడా ఘన విజయం సాధించాలని మనస్ఫూరిగా కోరుకుంటున్నాను.

## మిథున్ చక్రవర్తి "లవ్ స్టోరీ బిగిన్స్"

తెలుగు మూలాలు కలిగిన 21 ఏళ్ల తమిళ చిచ్చర పిడుగు మిథున్ చక్రవర్తి హీరో కమ్ డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ గా తమిళ - తెలుగు భాషల్లో "లవ్ స్టోరీ బిగిన్స్" చిత్రం మొదలైంది. వర్మ ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై... ప్రేమలోని కొత్త కోణాన్ని సరికొత్తగా ఆవిష్కరిస్తూ తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మిథున్ సరసన వర్ష - శ్వేత నటిస్తున్నారు. ఈ చిత్రం కోసం హీరో-హీరోయిన్లపై చిత్రీకరించిన "వస్తావా" అనే గీతాన్ని హైద్రాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆవిష్కరించారు. అమర్ గీత్ సంగీత సారధ్యంలో శివమణి రాసిన ఈ పాటను.. భవదాయిని నాగరాజ్, విద్యుత్ శ్రీనివాస్, థామస్ చిరమేల్ అలెగ్జాండర్ ఆలపించారు. ఇదే పాటను దుబాయి నుంచి కూడా విడుదల చేయడం విశేషం. పాట విడుదల అనంతరం యువ సంచలనం మిథున్ చక్రవర్తి మాట్లాడుతూ..." చిన్నప్పటినుంచి సినిమాలే లోకంగా పెరి గాను. సినిమాలే నా జీవితం అని ఫిక్సయిపో యాను. నా జీవితంలో జరిగిన యదార్ధ సం ఘటనల ఆధారంగా... బోలెడు వినోదానికి రవ్వంత సందేశం జోడించి రూపొందిస్తున్న "లవ్ స్టోరీ బిగిన్స్" ప్రేమ చిత్రాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తుంది" అన్నారు. "లవ్ స్టోరీ బిగిన్స్" చిత్రంలో నటించే అవకాశం లభించడం పట్ల హీరోయిన్లు వర్ష, శ్వేత హర్షం వ్యక్తం చేశారు.





## పవర్ ఫుల్ ఎపిక్ జర్నీ 'ది ప్యారడైజ్'

నేచురల్ స్టార్ నాని తన కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి చేసిన రా అండ్ రస్టిక్ బ్లాక్ బ్లాక్ బస్టర్ 'దసరా' ప్రేక్షకులని అభిమానులని సర్ ప్రైజ్ చేసింది. నాని మరోసారి దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో కొలాబరేట్ అయ్యారు. వారి న్యూ మూవీ 'ది ప్యారడైజ్' లో నాని మరో బోల్డ్, లార్జర్-దాన్-లైఫ్ పాత్రలో అలరించబోతున్నారు. మేకర్స్ 'రా స్టేట్‌మెంట్' అనే గ్లింప్‌ను రిలీజ్ చేశారు. ఇది ఫస్ట్ ఫ్రేమ్ నుండే "రా" అనే పదాన్ని ఎందుకు ఉపయోగించారో అర్థం వచ్చేలా ప్రజెంట్ చేసింది. భాష, కథనం, నేపథ్యం అన్నీ అన్ రిఫైండ్‌గా వున్నాయి. ఒక పవర్ వాయిస్ ఓవర్ కథ ముఖ్యాంశాన్ని అందిస్తుంది. "చరిత్రలో అందరూ చిలకలు పావురాలు గురించి రాసిర్రు గానీ గదే జాతిలో పుట్టిన కాకుల గురించి రాయలేదు. ఇది కడుపు మండిన కాకుల కథ. జమానా జమానా కెళ్ళి నడిచే శవాల కథ. అమ్మరొమ్ముల్లో పాలు లేక రక్తం బోసి పెంచిన ఓ జాతి కథ. ఒక దగడ్ వొచ్చి మొత్తం జాతిలో జోష్ తెచ్చిండు. థూ.. అనిపించుకున్న కాకులు తల్వార్‌లు పట్టినాయ్. ఇది ఆ కాలులని ఒక్కటి చేసిన తిరుగుబాటు దారుడి కథ ఇది.. ఆ యువకుడు నాయకుడిగా మారిన కథ' ఈ పవర్ వాయిస్ ఓవర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. బిగినింగ్ షాట్లు మృతదేహాలతో నిండిన మురికివాడలను, ఎగురుతున్న కాకులను చూపుతాయి. ఆ తర్వాత, ఒక భారీ పేలుడు హీరో నాని ఎంట్రీని సూచిస్తుంది, అతను ఊహించని గెటప్‌లో బయటకు వస్తాడు. బూట్లకు కట్టుకున్న గడియారం, నీటిలో నుండి తీసిన తుపాకీతో రగ్గడ్ లుక్‌తో, దృఢ సంకల్పంతో నడుస్తూ, తన ప్రజలను గర్వంతో నడిపిస్తాడు. అతని లాంగ్వేజ్ ఫిజిక్, రెండు జడలతో హైలైట్ చేయబడింది. పాత్ర ఇంటన్సిటీని వెంటనే తెలియజేస్తుంది. హీరో అనే పదంతో అతని బెల్ట్, ప్రజల నాయకుడిగా అతని పాత్రను సూచిస్తుంది.

## "కింగ్ డమ్" సెట్ లో గౌతమ్ తిన్ననూరి బర్త్ డే సెలబ్రేషన్స్



డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి బర్త్ డే సెలబ్రేషన్స్ ను "కింగ్ డమ్" సినిమా సెట్ లో జరిపారు. హీరో విజయ్ దేవరకొండ, సినిమా టీమ్ మెంబర్స్ ఈ సెలబ్రేషన్స్ లో పార్టిసిపేట్ చేశారు. హీరో విజయ్ దేవరకొండ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ చేశారు. "కింగ్ డమ్" సినిమా షూటింగ్ లో ప్రతి రోజూ ఎంజాయ్ చేశామని, ఒక గొప్ప కథను ప్రేక్షకులకు చెప్పబోతున్నామని విజయ్ దేవరకొండ తన ట్వీట్ లో పేర్కొన్నారు. "కింగ్ డమ్" చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగవంశీ, సాయి సౌజన్య భారీ పాన్ ఇండియా చిత్రంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చివరి షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా మే 30న ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

## సోనుది ఫిల్మ్ ఫ్యాక్టరీ ప్రొడక్షన్ నెం.1 ప్రారంభం




ఆశిష్ గాంధీ, మానస రాధాకృష్ణన్ జంటగా నటిస్తున్న చిత్రం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్ క్లాప్ కొట్టగా తొలి షాట్‌ను దేవుని పటాలపై చిత్రీకరణ జరిగింది. దర్శకులు వీరశంకర్, నవీన్ ఎర్నేని, తనికెళ్ల భరణి చిత్ర దర్శక ద్వయం కిట్టి కిరణ్, లక్ష్మీ చైతన్య లకు స్క్రిప్ట్‌ను అందించారు. ప్రొడ్యూసర్ ప్రసన్న కుమార్ టి, వంశీ కెమెరా స్విచ్చాన్ చేశారు. సినిమా ఓపెనింగ్ తర్వాత విలేకరుల సమావేశంలో నిర్మాత ఆర్ యు రెడ్డి మాట్లాడుతూ- మా బ్యానర్ నుండి వస్తున్న ఈ చిత్రాన్ని నూతన దర్శకులతో మంచి కథతో సినిమా షూటింగ్ ను మార్చి 6 నుండి తొలి షెడ్యూల్ ను ఊటి లో ప్రారంభిస్తున్నాం. తొలి షెడ్యూల్ తర్వాత రెండో షెడ్యూల్ ను హైదరాబాద్ లో ప్లాన్ చేశాం. మా సోనుధి నుండి ఏడాదికి కొన్ని సినిమాలు విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. సమాజం మాకు అండగా ఉండి ఎంతో ఇచ్చింది. మా వంతుగా మేము కూడా సమాజానికి మేలు చేసే మంచి సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాం. మా నటీన టులు, టెక్నీషియన్స్ కి అభినందనలు అన్నారు. హీరోయిన్ మానస మాట్లాడుతూ ఈ సినిమా నాకు ఎంతో స్పెషల్. డైరెక్టర్స్ చాలా టాలెంట్ ఉన్నవారు అన్నారు. దర్శకులు కిట్టి కిరణ్, లక్ష్మీ చైతన్యలు మాట్లాడుతూ- మా టాలెంట్ ను నిరూపించుకునే అవకాశం కల్పించిన నిర్మాత ఆర్ యు రెడ్డికి కృతజ్ఞతలు. సినిమాను గొప్పగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.

## 'మోగ్లీ 2025' కోసం ఫారెస్ట్ లో రెండు భారీ ఫైట్లు

తన తొలి చిత్రం 'కలర్ ఫోటో'తో జాతీయ అవార్డు గెలుచుకున్న యంగెస్ట్ డైరెక్టర్ సందీప్ రాజ్, తన అప్ కమింగ్ ప్రాజెక్ట్ మోగ్లీ 2025 తో మరో ఎమోషనల్ పవర్ ఫుల్ నెరేటివ్ ని తెరపైకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు. తన తొలి చిత్రం బబుల్‌గమ్‌లో ఇంటెన్స్ యాక్షన్ కు ప్రశంసలు అందుకున్న రోషన్ కనకాల తన వెర్సటాలిటీ ప్రజెంట్ చేసే పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న మోగ్లీ 2025 అద్భుతమైన ఫారెస్ట్ నేపథ్యంలో జరిగే ప్రేమకథ. సాక్షి సాగర్ మడోల్కర్ కథానాయికగా పరిచయం అవుతోంది. మోగ్లీ 2025 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ 20 రోజుల క్రూషియల్ షెడ్యూల్‌ని పూర్తి చేశారు. ఈ షెడ్యూల్ లో రంపచోడవరం, మారేడుమిల్లి ఫారెస్ట్ లో రెండు మ్యాసివ్ యాక్షన్ బ్లాక్‌లను షూట్ చేశారు. సినిమాలో ఈ యాక్షన్ సీక్వెన్స్ లు హైలెట్ గా వుండబోతున్నాయి..



## 'ఛావా' తెలుగులో కూడా ఘన విజయం సాధిస్తుంది

ఛత్రపతి శంభాజీ మహారాజ్ అజేయమైన స్ఫూర్తిని, ధైర్యాన్ని సెలబ్రేట్ చేసుకునే చారిత్రక ఇతిహాసం ఛావా తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. దినేష్ విజన్ మాడ్డాక్ ఫిల్మ్స్ నిర్మించి, లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన చావాలో విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించారు. హిందీ వెర్షన్ భారీ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన తర్వాత ఈ పవర్ ఫుల్ కథను తెలుగులోకి డబ్ చేసి మార్చి 7న థియేటర్లలో విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. ఛావా తెలుగు వెర్షన్‌ను గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ విభాగం గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. సినిమా తెలుగు ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ మరణం తరువాత, మరాఠా సామ్రా జ్యం మొఘల్ ఆధిపత్య ముప్పును ఎదుర్కొం టుంది, కానీ అతని వారసత్వం అతని కుమారుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ ద్వారా కొనసాగు తుంది. శంభాజీ పాత్రలో విక్కీ కౌశల్ అద్భుతంగా నటించారు. "సింహం పోవచ్చు, కానీ దాని పిల్ల ఇప్పటికీ అడవిలో వేటాడుతూనే ఉంది" అనే పవర్ ఫుల్‌లైన్‌తో కౌశల్ శంభాజీ ధైర్యాన్ని ప్రతి బింబిస్తాడు, గెరిల్లా యుద్ధానికి నాయకత్వం వహిస్తాడు. శత్రువులను తరిమికొడతాడు. అక్షయ్ ఖన్నాను మొఘల్ చక్రవర్తి ఔరంగజేబుగా పరిచయం చేయగా, రష్మిక మందన్న శంభాజీ భార్య యేసుబాయిగా కనిపిస్తుంది. విక్కీ కౌశల్ ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రకు జీవం పోశాడు. తన పెర్ఫార్మెన్స్ అదిరిపోయింది. అక్షయ్ ఖన్నా, రష్మిక మందన్న వారి వారి పాత్రలలో ఆకట్టుకున్నారు.



## రెబల్ స్టార్ లాంచ్ చేసిన 'పెళ్లి కాని ప్రసాద్' టీజర్

సప్తగిరి అప్ కమింగ్ అవుట్-అండ్-అవుట్ ఎంటర్టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. ఈ చిత్రానికి అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహిస్తున్నారు. విజన్ గ్రూప్‌కు చెందిన కె.వై. బాబు, థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 21న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. చాగంటి సినిమాటిక్ వరల్డ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ విడుదల చేస్తుంది. ఈ రోజు రెబల్ స్టార్ ప్రభాస్ ఈ సినిమా టీజర్‌ని లాంచ్ చేశారు. "ప్రసాద్ అనే నేను.. కట్నం శాసనాల గ్రంథంలో ఉన్న రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌కు గౌరవం ఇస్తూ తరతరాలుగా కట్నం విషయంలో మా తాతముత్తాతలు ఫాలో అవుతున్న షరతులకు కట్టుబడి ఉంటానని మా తాతముత్తాతల మీద ప్రమాణం చేస్తున్నా" అంటూ సప్తగిరి చెప్పే డైలాగ్స్ తో ప్రారంభమైన టీజర్ ఆద్యంతం నవ్వులు పూయించేలా సాగింది. శాసనాల గ్రంథం ప్రకారం అతను పెళ్లి చేసుకోవడానికి కనీసం 2 కోట్ల రూపాయలు కట్నం తీసుకోవాలి - అంతకన్నా తక్కువ అయితే కుదరదు. మరో సవాల్ ఏమిటంటే, కట్నం నగదు రూపంలో చెల్లించాలి.



## రమేష్ వర్మ స్వీయ నిర్మాణంలో 'కొక్కొరోకో'

దర్శక, నిర్మాతగా రమేష్ వర్మకి టాలీవుడ్‌లో మంచి గుర్తింపు ఉంది. ఇండస్ట్రీలో కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేసేందుకు ఆర్.వి.ఫిల్మ్ హౌస్‌ను ప్రారంభించారు. ఈ బ్యానర్ మీద మొదటి ప్రాజెక్ట్‌ని రమేష్ వర్మ ప్రకటించారు. శ్రీనివాస్ వసంతల అనే ఓ నూతన దర్శకుడిని ఇండస్ట్రీకి పరిచయం చేయబోతోన్నారు. రమేష్ వర్మ నిర్మాణంలో శ్రీనివాస్ వసంతల దర్శకత్వంలో 'కొక్కొరోకో' అనే ప్రాజెక్ట్ రాబోతోంది.కి ఒక ప్రత్యేకమైన సిని మాటిక్ అనుభూతిని అందించాలని భావిస్తున్నారు, దృశ్య ప్రకాశాన్ని ఎమో షనల్ డెప్త్‌తో మిళితం చేశారు. ప్రముఖ రచయిత జి. సత్యమూర్తి కుమా రుడు, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ సోదరుడు అయిన సాగర్ ఈ చిత్రానికి రైటర్‌గా పని చేస్తున్నారు. ఆర్ఎక్స్ 100 రాక్షసుడు చిత్రానికి సాగర్ రైటర్‌గా పని చేసిన సంగతి తెలిసిందే. తండ్రి వారసత్వాన్ని సాగర్ ఇలా ముందుకు తీసుకెళుతున్నట్టుగా కనిపిస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రా ఫర్‌గా ఆకాష్ ఆర్ జోషి, మ్యూజిక్ డైరెక్టర్‌గా సంకీర్తన్ పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని రేఖ వర్మ, కూరపాటి శిరీష నిర్మిస్తుండగా.. నీల్లాద్రి ప్రొడక్షన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తోంది. ప్రవీణ్ పూడి ఎడిటింగ్‌ను నిర్వహిస్తున్నారు.



## కామెడీ థ్రిల్లర్ 'జిగేల్' ట్రైలర్

త్రిగుణ్, మేఘా చౌదరి జంటగా మల్లి యేలూరి దర్శకత్వం వహిస్తున్న కామెడీ థ్రిల్లర్ 'జిగేల్'. ఈ చిత్రాన్ని Dr Y. జగన్ మోహన్, నాగార్జున అల్లం టాప్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. ఇటివలే విడుదలైన ఈ మూవీ టీజర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటికే సాంగ్స్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమా మ్యూజికల్ హిట్ అయ్యింది. తాజాగా మేకర్స్ ట్రైలర్ రిలీజ్ చేశారు. త్రిగుణ్ ని లాకర్ ఎక్స్ పర్ట్‌గా పరిచయం చేస్తో మొదలైన ట్రైలర్ కామెడీ సస్పెన్స్ థ్రిల్‌తో మెస్మరైజ్ చేసింది. త్రిగుణ్, మేఘా చౌదరి ప్రేమకథ లవ్లీగా వుంది. షియజి షిండే, పోసాని కృష్ణమురళి, రఘు బాబు, పృథ్వీ రాజ్, మధు నందన్, ముక్కు అవినాశ్ పాత్రలు కామెడీతో గిలిగింతలు పెట్టారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044